౧౫. ఆసాంతము యీగ్రింధము । వ్రాసయతుల్ శబ్దగణము । భావముయుక్తుల్ । జూచి సరిపడనిచోటను । యీసభలో పెద్ద లెల్లా । యిదిదిద్దవలెనూ । దిద్దియిదేనా మదికద్దవలెనూ । మీసాటి వారికి వ్యాసాటలేదుంటే । నాసాటివారి బ్రిత్కేసాటిగాకుండు । నిది దిద్దవలెనూ । దిద్దియిదేనా మదికద్దవలెనూ ॥

—(కుకవినింద)—

౧౬. తప్పొప్పులు రెంట్నెరుగని । తప్పుతెనందుండిదీన్ని । తప్పనికూసే । తప్పుడు నరునకు జెప్పెద । చప్పుడుచాలించుమనుచు సభవారు వినగా । సరెసరెనాని । సభవారిట్లనగా । చెప్పిన వినకుంటె తప్పవానిదెసుమ్మి । తప్పొగలిదినవెనుక । గొప్పవారెట్లవును । సభవారువినగా । సరెసరెనాని । సభవారిట్లనగా ॥

—(సజ్జన దుర్జన నిర్ణయము.)—

౧౭. ఇలుజొచ్చి గ్రామసింహము । కలవొంతులు గూల్చు నింటి। గరితలొరుగుదొం । తులుచక్క జేతురట్లనె । యిలసుక విజనోక్తితప్పు లెంచూదుర్జనుడూ । తప్పొప్పు గావించుసజ్జనుడూ ।

తులలేని బుద్ధిమంతులు సర్వజ్ఞులుమీరు । తెలుసూనా తలపునే తెలిపేదేమిక తప్పు । లెంచుదుర్జనుడూ । తప్పొప్పుగా । వించూ సజ్జనుడూ ॥

౧౮. తనగొప్పనెంచరేమో । జనులని తలపోసిసాదు । జనకృత కవితల్ । వినడితరులు వినగోరిన । వినకనరాదనుచు మనుసు విరుచూ దుర్జనుడూ । వినివినిపించువేడ్కా సజ్జనుడూ । కనవచ్చె ముంజేతి కంకణాలకువేరే । ఘననిల్వుటద్దాము గావాలెనామనుసు। విరుచూదుర్జనుడూ ॥ వినివినిపించు వేడ్కా సజ్జనుడూ ॥

—(గ్రంథనిర్మిత విధానము)—

౧౯. ఆగామికథయెట్లన । బాగుగ వివరింతు చెవుల । పండువుగాగా । ఆగమ నిగమోపనిష త్సాగర మథితార్థమవల । సాంగోపాంగముగా । దయతో వినుడి । సాంగోపాంగముగా । ప్రాగర్థచరమార్థ యోగాములకు సం । యోగాము గావించి నేగుర్తెరిగినదంత । సాంగోపాంగముగా । దయతో వినుడీ సాంగోపాంగముగా ॥

—(గ్రంథ రచనోద్దేశము)—

౨౦. మోదమున బ్రొద్దు పోకకు । వాదిప్రతివాదులగుచు । వరగురుశిష్యుల్ । వాదించిరనుచు నోకసం । వాదము గల్పిస్తికలగా । వదలాక వినుడీ । మొదటినుంచి తుదవెళ్ళాగనుడీ । వేదాంతార్థతీత వేత్తాలు మీరిందు । యేదేది నవరించు డిదేనావిజ్ఞాపన । వదలాక వినుడీ । మొదటినుంచి తుదవెళ్ళా గనుడి ॥

—(గ్రంథ విస్తర విశేషము.)—

౨౧. కొంచములో సరిపుచ్చక । పెంచినవీ గ్రంథమనుచు । పెద్దలలుగకక । మించిన వేడ్కాతో వినుడీ । పెంచిన యర్థంబు నే దెల్పెదలోకులెల్లా । అర్థము దెలశి । మదినుల్లాసిల్లా । పెంచీతి పెంచీతి గొంచాము వెడలూపు । పుంచుండెనదిలోతం చెంచీనామది నిడె । ల్పెదలోకులెల్లా । అర్థము దెలసి మదినుల్లాసిల్లా ॥

—(పూర్ణ గురుదర్శన సంసిద్ధికారణము.)—

౨౨. సాధన సంపత్తియుగల । సాధకుడొక శరుడు ఘోర సంసారమునంద । బాధపడలేక తనపు । ణ్యోదయమునగురునిగాంచి। యురుతరభక్తిఁ । శరణని మ్రొక్కి । మరిమారి యుక్తిఁ । బోధా జేయుము పుణ్యా పురుషా మాబోంట్లాకు । సాదించదగుముఖ్య సాధ నానిపల్కె । నురుతర భక్తిఁ । శరణని మ్రొక్కి మరిమారి యుక్తిఁ ॥

—(ఉపదేశ సారము)—

౨౩. శరణాగతుడగు శిష్యుని । కరుణామృత దృష్టిచాత । గనిమోదము। ముప్పిరిగొన మృదువాక్యములను। పరమదయాళుండు గురుడు భక్తా వినుమనెనూ । సంశయమిక భాదింపదనెనూ ॥ పరి పూర్ణమొకటి లేనెరుకానె దొకటి । పరిపూర్ణమెరుకాల నెరిగీ యెరుకనుమాను । భక్తా వినుమనెనూ। సంశయమికబాధింపదనెనూ॥

౨౪. యేసాధన నీకెందుకు । వీసానికి బనికిరాదు వినుమా యయ్యా । నే సాధులచేవిన్నది । యేసాధన లేనిబోధ నెరిగింతు పోకూ । సాధనలందు మరిగీ తేరాకూ । యేసాధనలజోలి యేనొల్ల ననినీవు । బాసాజేసితివేని పరిపూర్ణబోధనే । నెరిగింతు పోకూ । సాధనలందు మరిగీ తేరాకూ ॥

—(శిష్య ప్రశ్నావళి.)—

౨౫. గురువర పరిపూర్ణంబన । నెరుకన నివిరెండు యెట్టి । వెరుకోద్భవమెం । దెరుకజను చోటుయెయ్యది । యెరుకను నేనెట్లు విడిచే దెరిగించుమనెనూ । అట్లనేగురు డెరిగింతుననెనూ । చరణా ధూళిని రెండు కరమూలగొనితన । శిరమూన ధరియించి శరణాని యాశిష్యు । డెరిగించుమనెనూ । అట్లనెగురు డెరిగింతుననెనూ ॥

—(గురుమూర్తి అభయప్రదానము.)—

౨౬. మొదలచలము నెరిగించెద । విధితముగా లేనియెరుక । వివరింతుపయిఁ । తుదకెరుకను విడిపించెద । మదిలో నామాట

నమ్మి । మరివింటివేనీ । చంచలబుద్ధి మానుంటివేనీ । పదుగూరు నినుజూచి భళీశాబాసీత్రోవ । కెదురూలేదనెటట్టు । యిదిగో నే జేసేద । మరివింటివేనీ । చంచలబుద్ధి మానుంటివేనీ ॥

—(శిష్య విజ్ఞప్తిః)—

౨౭. మీరంతవారు గనుకనె । చేరితి మీపాదసేవ । సిద్ధించుటకై । యేరింతవారుజగమున । లేరని నామదికిధోచే । లెస్సాగ వినుడీ । ఆజ్ఞకుమీర । లేదుకనుగొనుడీ । యేరీతి వినుమంటేనారీతి వినియేద । మీరానతివ్వండి తోరామాయీబోధ । లెస్సాగవినుడీ । ఆజ్ఞకుమీర । లేదూకనుగొనుడీ ।

౨౮. ముద్దులనైననుదోల్తురు । బద్ధుల బద్ధత్వమడవి పాల్జేతురుమీ । వద్దికివచ్చినగని । పరిశుద్ధపు బోధోక్తమైన । సూక్తూలు గుప్పీ । అందుకు తగిన । యుక్తూలు జెప్పీ । పెద్దాలచే మీ ప్రసిద్ధిని వినివస్తి । దిద్దూడి నేవట్టి బుద్ధీ హీనుడనన్ను । సూక్తూలు గుప్పీ । అందుకు తగిన యుక్తూలు జప్పీ ॥

—(బోధ దృఢీకరణ విధానము.)—

౨౯. సూటిగను బోధనామది । నాటెనదిక చాలుచాలు । ననినీకైనీ । నోటనీవు బల్కుదాకను । సాటువలనుజెప్పచుందు । సరేనా నామాటా । రాగోరూచు మరినేనీమాటా । నూటికొక్కటె సేలు మాటాని తెలియూము । మాటిమాటికివట్టిపాటా లేమిటికింక । సరేనా నామాటా । రాగోరూచు మరినేనీమాటా ॥ *

—(ప్రశ్నోత్తరములు.)—

30. తానేనవకను నిండిన దానికిపేరేమి । బయలు । తానే ననుచుండ నేననియడద నేనెవ్వరు । లేనెరుకవు । వుంటి । వుంటే లేనే లేననుమీ । అంటెని । అంటె లేనేలేవుసుమీ । లేనేలేనని నేను లేకాపోయినవెనుక తానుండుగద । వుంటె దాన్నెట్లెరిగెదవీవు । లేనేలేననుమీ । అంటెని । అంటె లేనేలేవుసుమీ ॥ *

కందార్థసంఖ్య

యెరుకనుకలలోపలనే 5

ర

రవితమసమున్న దెరుగునె 65
రతికొరకుగాదె సతిపతి 199
రమ్మని విలువనిదె పద్య
మ్ములు 207
రాకడపోకడలేకను 97
రానిది పోనిది బయలని 228

ల

లేనెరుకబయలులోపలతానై 107
లేనెరుకను యెరుకనియున 85
లేనెరుకను బయలందున 101
లేనికల గలిగినప్పుడు 66
లేనెరుకబయలులోపల 84
లేనియహమున్నబయలును 136
లేదనకమున్నదమగో 39
లేదన్నను కనుపడకద 149
లేనికలదోచినప్పుడు 162
లేదులేదనుచుయెందరు 215

వ

వన్నియులైవొకచోటను 117
వసగండ్లు దకములోపల 98
వటియించిన చన్నులుగల 208
వినవలెనని కనవలెనని 2
వినిమీరిపి దిద్దుండని 10
విత్తేచెట్టై పుట్టును 128

కందార్థసంఖ్య

వినుమూర్ణా నాభితా 79
వినుమితరులు యెరుకను 80
వినుము నేననుచు యెరిగె 114
విననేర్చి చెప్పనేర్చిన 197
వొకదేహధారి తనువున 96
వొంటుకు దాపల బింద్వాం 276

శ

శరామదీకుతుల ౮
శరణాగతుడగుశిష్యుని 23
శతపత్రాప్తుని పొడగని 161
శరశాస్త్రస్వరహిమకర 291
శ్రమించు నచలబోధను 6
శ్రీమత్సీతారామస్వామి 7

స

సత్యమగు బట్టబయలున 150
సతికొంగటతత్పతి 171
సకలజనుల సమ్మతిగా 189
సతిపొరుగూరికి పోయినపతి 256
సంతోషాసంతోషము 87
సంకల్పము లేనిదె 93
సంకల్పాది గుణముల 72
సాధన సంపత్తియుగల 22
సామార్థ్యమేమిజూపదు 35
సూటిగను బోధనామది 29
స్థిరమగు పరిపూర్ణము 219

హ

హరికరనఖముఖ విదళిత 177

బల్కా । దీబట్టబైలూ । దీనికిమ్రొక్కె రితర జేజేలూ । నామ
రూపక్రియ నటనలన్నియుమీరి । యేమని యనరాక యేకమై
యున్నాది । యీబట్టబైలూ । దీనికిమ్రొక్కె రితర జేజేలూ ॥

౩౬. ఇంతంతని యనరానిది । వింతలుశాయనిదియెన్ని విధ
ములగనిరక । చింత లెరుంగనిదీ । జయలెంతని వినిపింతునేనీ ।
కేమిర పృథుకా । తెల్పుటమినుట మికపెద్ద కదకా । సంతతాముక
రీతి సకలాదేశములాయం । దంతాట నిండున్న దదుగో పరిపూర్ణా
ము । యేమిర పృదుకా । తెల్పుట మినుట మికపెద్దకదకా ॥

౩౭. కనరానిదాన్నిశూన్యం బనియనదగుగానిబయలు । నన
దగదుసుమీ । కనవచ్చుచున్నదిందులో । కనుగొనుటకు యెరుక
లేదు । కనుగొనరాదా । యెరుకనెశూన్య మనియనరాదా । కన
వచ్చెనాలేద కనుగొంటిలేదాని । యనరాద భయమేమి । యను
మానించకు మిదుగో । కనుగొనరాదా । యెరుకనుశూన్య మని
యనరాదా ॥ * * * * *

౩౮. దేవుణ్ణి నిన్నుయెరుగవు । నీవిప్పటి కెట్టివారో । నే
దెల్పెదనీ । కేవెరిబోధలెందుకు । కావున దేవుణ్ణియిదుగో । కను
గొనవోయీ । నామరూప కర్మాలేవోయీ । నీవా దేవునిలోన
నినులెస్స వెదకిన । న్నావలి ముచ్చట నదుగోయితెల్పెద । కను
గొనవోయీ । నామరూప కర్మాలేవోయీ ॥ * *

౩౯. లేదనకు మున్నదదుగో । నేదెలిసితి ననకుదీన్ని నీవెరి
గేవా । కాదది నీచేదెలియను । యేదిర తన్మాత్రసమితి యీబట్ట
బైటా । దీనికిసాటిదేది యెచ్చోట । వాదేలతేనెరుకతోదీన్ని కని
పెట్టి । పోదొట్టుమెరుక నింకేది బట్టదుచాలు । యీబట్టబైటా ।
దీనికి సాటిదేది యెచ్చోట ॥ * * * *

౪౦. కనవచ్చి యిట్టిదట్టిది । యనియనరాకుండు బయలు ।
నదెకనుగొనుమీ । కనరాకపోతెశూన్యం ॥ బనుమిట్టిదియట్టిదనుచు
పలుకవచ్చిననూ । యెరుకదాంట్లోపలికి జొచ్చినను । వినుమాబయ

లును నీవే మనిన నొప్పెదగ । నొప్పను నీమాటనునే జెప్పినరీతి గనవస్తె । పలుకవచ్చిననూ యెరుకదాంట్లో పలికి జొచ్చిననూ ॥

౪౧. కనవచ్చు బయలులేదని । యనవచ్చునె యిట్టిదట్టి దన వచ్చునె—ఛీ । యనరాదు యెరుకకెన్నడు । కనుకనె యీబయలు యెల్లా । కాలముంచుండీ । దీనందెరుకే కాలాములేందీ । వినుమీ లేనెరుకాను వివరించ శూన్యమా । అనుమాన మేమెరుక గనువిశ్వ మట్టిదే । కాలాముంచుండీ దీనందెరుకే కాలాములేందీ ॥ *

౪౨. గురుమూర్తి జూపకున్నను । పరిపూర్ణంబెట్లు తనకు ప్రత్యక్షమగుర । గురుమూర్తి జూపెనేనియు । పరిపూర్ణము తనకు లెస్స ప్రత్యక్షమారా । చూస్తునెయెరుక పారిపోవునురా । యెరుకా బోయినవెనుక యెవరాప్రత్యక్షాన్ని । యెరుగిట్టిదట్టిదంచెరిగె వార టుమీద । ప్రత్యక్షమారా । చూస్తునె యెరుక పారిపోవునురా ॥

౪౩. పరమపద మనిన బయలన । గురుగుహ్యామనంతమనిన । గోప్యంబనినర । పరిపూర్ణ మచల మనినను । తీతమనగా బట్ట బయలు తెలియుమాయప్పా ॥ యీతెలిసిన తెలివిమానప్పా । యెరుకా నెరుగనిదన్నా నెరుకామీరినదన్నా । యెరుకామరుపులు లేని పరవస్తువన బయలె । తెలియు మాయప్పా । యీతెలిశీన తెలివిమానప్పా ॥ * * * * *

౪౪. బట్టబయలనుచు దీనికి । మొట్టమొదల్ పేరులేదు । ముదమునయెరుకే । పుట్టిపేర్బెట్టిదీనిని । పట్టుక లవ్వాడలేక । పారి పోవునురా । కనరాదిందు దూరనేరదురా । పుట్టిచచ్చుచుమళ్ళి బుట్టిగిట్టుచుబుట్టు । నిట్టితిప్పలనొందు యెరుక బయలునుజూస్తె । పారిపోవునురా । కనరాదిందు దూరనేరదురా ॥ *

—(యెరుక నిర్ణయము.)—

౪౫. పిండ బ్రహ్మాండంబులురెం । డునుయా రెండింటిలోని రెండహములుయీ । ఖండములు నాల్గుగూడి । అఖండంబగు యెరుకరూపు । గనరామాతండ్రీ । యిదిదెల్పిన ఘనుడె తలిదండ్రీ।

ఖండఖండములులూగా గనుపించె యెరుకానె । దండిదనెటి యుద్దండూల కలనైన । గనరామాతండ్రీ । యిదిదెల్పిన ఘనుడెతలిదండ్రీ॥

౨౬. యెరుకే దేహేంద్రియములు । యెరుకే వర్ణాశ్రమములు ॥ యెరుకేశ్రుతులర్ల । యెరుకే నీవును నేనును । యెరుకేసతి సోదరాదు । లెరుగూముచత్వా । నేదీర్చెద నిదుగో నీయిచ్ఛా । హరిహర బ్రహ్మాదిసుర నరగిరి సరి । తరుమృగముఖ చరాచరములుయెరుకాని । యెరుగుముచత్వా । నేదీర్చెదనిదుగోనీయిచ్ఛా॥

౨౭. యెరుకే విద్యావిద్యలు। యెరుకేప్రణవంబునాద। యెరుకే కళయర్ల । యెరుకేబిందువు చిత్చత్తెరుకే ఆనందమివినీ । యెరుగు సద్బుద్ధీ । నీ నామాట లెరుకేనిబద్దీ । యెరుకె నిర్గుణసగుణా। లెరుకే యెరుకకయంత । యరుకో నేనిదియంత యెరుకాజేసితి । నీవిట్లెరుగు సద్బుద్ధి । నీ నామాట లెరుకె నిబద్దీ ॥ * *

౨౮. యెరుకే ఇహపర సౌఖ్యము । లెరుకే జ్ఞానజ్ఞేయ। యెరుకేమోక్షం । యెరుకే భక్తి విరక్తులు । యెరుకే సంకల్పనుసనీ। యెరుగుసత్కీర్తీ ॥ యెక్కడికౌర యెరుకాసంపూర్తీ । యెరుకే జీవుండీశు డెరుకేత దేకత । యెరుకేసర్వము నేగుర్తెరిగి చెప్పితి। యీకీలెరుగూసత్కీర్తీ। యెక్కడికౌర యెరుకాసంపూర్తీ ॥ *

౨౯. చింతల తోటన యెరుకే। వింతల పుట్టిల్లనంగ వెలశిన దెరుకే। తంతుల పేటన యెరుకే। పంతములను చూడమూల బలమన్న నెరుకే। జగజ్జనన స్థలమన్న నెరుకే। భ్రాంతూలకెల్లాను పట్టణ మనజెల్లి। కాంతాదిరూపూలు గల్పించుటకు। మూల బలమన్న నెరుకే। జగజ్జన స్థలమన్న నెరుకే॥ * *

౩౦. అన్నియుతానై । తనకవి పన్నుగ వేరనుచు నోట బలుకుచు । మరితా నన్నిటియెరిగే యెరుకై । యున్నాననియెరుకే యరుక । నూహింపుచుండూ । తనలోతాను మోహింపుచుండూ । యన్నో విచిత్రాలీ యెరుక చాతలు వింటె । వున్నాది లేదు । లేకున్నాది గలదాని । వూహింపుచుండూ । తనలోతానె మోహింపుచుండూ ॥ * * * * *

౫౧. తలిదండ్రులు జీవేశులు । యిలవ్యోమము లేనుమేను। లెరుక-మరుపులుర్ । కలమిల్కలు శుక్లాశ్రంబులు । నీరాన్నములు ప్రకృతి పురుషుడాల్మగడూ ॥ గానై యెరుక కెరుకేకానబడూ। తెలశీ బయలున్నాది దెలశి యీ తెలివినీ । తెలివి చాతనెబట్టి తీశివెయ్యి ము ॥ ప్రకృతి పురుషూడాల్మగడూ । గానై యెరుక కెరుకేకానబడూ॥

౫౨. ఆటాడి ఆడకుండును ! ఆటాడిన మేనుబొమ్మ యా టాడకనే । ఆటాడు యెరుక యనియెడి । యాటాడించేటివాడు అతడేరా కర్తా । అంతటికీయీ అచలమకర్తా । చేటుపాటుల రెంటి చేవొచ్చుఫలము । ముమ్మాటికనుభవించి । జననమరణములొంద । నతడేరకర్తా । అంతటికియీ అచలమకర్తా ॥

౫౩. దేహమును జూచుకన్నులు । దేహమునకు వేరులేని తీరున । యెరుకే కోహం కస్త్వం । తవదాసోహం సోహంబటంచు। చూచుచుండుసుమీ । తనకుతానె తోచుచుండుసుమీ । దేహి దేహములానె తెరగున ప్రసరించి । దేహముగాని విదేహిగ। తనను తా జూచుచుండుసుమీ । తనకుతానె తోచూచుండుసుమీ ॥

౫౪. పరిపూర్ణమొకటిదక్క । నితరమైన ప్రపంచమెల్ల । దగదెలియుము । నీ వెరుకేనని మదిలోపల । యెరుకే పరిపూర్ణ మెరిగే దెరుకానెరిగేదీ । యింకొకటిలేదీ రెంటిన్నెరిగేదీ । యెరుకా పుట్టువుమూల మెరుగానిదీయెరుకే। యెరుకేతాబుట్టినదెరుగబోయితె। లేదంచెరుకా నెరిగేదీ । ఇంకొకటిలేదీ రెంటిన్నెరిగేదీ ॥

౫౫. పాపములు పుణ్యములు । భువి ప్రాపించును । యెరుక చేత భ్రమశినవారికి । ప్రాపించ వెరుక నెడశిన తాపసులను। చిత్త మందు తగదెల్పుకొనుమీ । ఆగామీ బోధనులెస్స వినుమీ । పాపాలలోశుద్ధ స్పటిక సన్నిభమైన । ఆపోజ్యోతిని ప్రత్యగాత్మనీ । మదిలోన తగదెల్పుకొనుమీ । ఆగామీ బోధనులెస్స వినుమీ॥

౫౬. యెరుకన్నను మరుపన్నను । యెరుకకు యెరుకన్న దేహి యనమాయయనక్ । గురుతన సాక్ష్యన జ్ఞప్త్యన । స్ఫురణయనక్ ద్రష్టయనిన । చూడుమొక్కటిగా । యిదిలేకుంటె చూడమొక్క

టిగా । మరి చలాచలమూల మర్మమెరిగెటిదన్న । యెరిగితాలేనాని యెగిరిపొయ్యెటిదన్న ॥ చూడుమొక్కటిగా । యిదిలేకుంటె చూడ మొక్కటిగా ॥ * * * * *

౫౭. అనుమానము మదినుంచక । వినుమింకను యెరుక పేర్లు వివరించెద । బుద్ధ్యనచిత్తంబన । మానసమనినహంకారమనిన । నంతఃకరణనినక । సంకల్ప మంచని నాయిచ్ఛనినక । తననితరులనే తానని గుర్తెరిగెటిదన్న । తననేకానితరూల ॥ తనను దెలిశెటిదన్న నంతకరణనినక । సంకల్పమంచని నాఇచ్ఛనినక ॥

౫౮. తనువెరుకలు రెండొక్కటి । యని యనరాదనుచు కొందరందురుభువిలో । తను వెరుకలలో । నొక్కటి । గనరా కుంటేను । రెండు గనరావోయన్నా । రెండొక్కాటె వినరామా యన్నా । అనుమాన మికయాల । అందారిమాటాలు । వినబోక । నేబోధించినరీతి నెప్పుడు । గనరా వోయన్నా । రెండొక్కాటె వినరామాయన్నా ॥ * * *

౫౯. కనకమనభూషణంబులు । యినుమన శస్త్రాదికంబు । యిత్తడియనినక । గనుగొనపాత్రలు గనుపడు । తనువన నవయవములన్ని తగదొంతియనినా । కుండలు । భూతతతి జగత్తనినా । వినుమిట్ల యెరుకన్న వివరించతత్వాలు । మనుసందు గట్టిగ మరువాకు మీమాట । తగదొంతియనినా । కుండలుభూతతతిజగత్తనినా ॥

౬౦ పొరలరటి దుంపయనినను । తరువులు వనమనిన । రవలు ధారుణి యనినక । గిరియనిన రాళ్లు । బట్టలు ధరముళ్ళియ యనిన । తత్వతతి యెరుకంచని నా । లేనిదెయెరుక స్థితిలెస్సకనినా । యరుకా జేసిన విశ్వ మెరుకవంటిదె బయలు । యెరుకాగుర్తెరిగి । తానేగితెసరి । తత్వతతి యెరుకంచనినా । లేనిదెయెరుక స్థితిలెస్స కనినా ॥ * * * * *

—(బయలెరుకల యత్యంత విభిన్నతత్వము)—

౬౧. దానము ధర్మము సగుణ । ధ్యానముప్రతిమార్చనంబు తజ్జపతీర్థస్నానము । లివిముక్తిదమని । మానవు లొనరించ బయలు

మాటాడదేమీ । యెరుకేలేదు మాటాడదేమి । ఔను కాదనకానీ వనక నేననకొక్క । మేనైన తాగాక మితిమీరియున్నాది। మాటాడదేమీ । యెరుకేలేదు మాటాడదేమీ ॥ * *

౬౨. ఆకాశాదిక భూతా । నీకాత్మక మగుచు యెరుక । యీజగమయ్యేగా । రాకడ పోకడ దీనికి । ప్రాకటముగ దేనిలోనో బట్టబయలదిరా । కాదనియంటె వట్టిపల్కెదిరా। లోకత్రయముతన లోపాల దిరుగాగ । జోకతోడుతదాని జోలెరుగ నిదియేదో । బట్టబయలదిరా । కాదనియంటె వట్టినల్కెదిరా ॥

౬౩. తలంపోప తండములుగా । దండిఝుషాదికములన్ని తన లోపల । నుద్దండత నుండిన పోయిన । నుండుసముద్రంబుయెరుగాకుండూ నెప్పటికీ । పరిపూర్ణ మిట్లుండు నెప్పటికి । యెండమావులరీతి నుండేటి బ్రహ్మాండ । ముండీన పోయిన రెండుగ నెరుగాని । దుండూనెప్పటికీ । పరిపూర్ణమిట్లుండు నెప్పటికీ ॥ *

౬౪. యెరుకతో వచ్చిన విశ్వము । యెరుకతో జనుగాని నిల్వదే । బయలైతే । యెరుకతోరాదెరుకతోబో । దెరుకతనం దేమి లేదు ॥ ఇదినిశ్చయమురా । వుండుంటె యీ యెరుకతానారా । యెరుకాయెరిగినవస్తు వెరుకాని తెలియుము । యెరుకా యెరుగదు బయలు నిట్టిదట్టిదియన । నిదినిశ్చయమురా । వుండుండుంటె యీ యెరుకతానారా ॥ * * * *

౬౫. రవితమసమున్న దెరుగునె । ప్రవిమలదావాగ్నిచదలు బట్టునెరుగునా । దివమును రాతిరి రాత్రిని దివమెరుగునె । లేమి లక్ష్మిదేవి యెరుగునా । అన్నమును భూదేవి యెరుగూనా । భవనాశస్థితులు రాపాడేటి యెరుకాకాను । భవనాశస్థితిలేని బయలల్లెరుగదు । లక్ష్మిదేవి యెరుగూనా। అన్నమునుభూదేవియెరుగూనా॥

౬౬. లేనికల గలిగినప్పుడు । దానికి దశదిశలయందు తగ మొదటకొనక । తానంటకున్న మేల్కను । లేనికలేచూచె నేన్ని లేకాపోవుగదా । కలతో మేల్క లేకపోదుగదా । లేనెరుక బయలు

లీలీలాగ నీకెపుడు । గానవచ్చితెబోధ । గావాలెననవపుడు । లేక పోవుగదా । కలతో మేల్కొ లేకపోదుగదా ॥ *

౬౮. చచ్చుట పుట్టుట మేలుకవచ్చుట । గాఢాసుషుప్తి వచ్చుట । లీనాల్గచ్చముగ సహజ మెరుకకు । పోచ్చము । యీ యెరుకనిల్వ । బోదుమాయప్పా । అచలము కిట్లు లేదుగదప్పా । మచ్చికతో రెంటీ మర్మాము నీకిప్పు । డెచ్చాగ దెల్పితీ నెరుగు । మెరుకనిల్వ బోదూమాయప్పా । అచలముకిట్లు లేదుగదప్పా ॥

౬౯. తలయెత్తి జూడజాలునె । అలచీకటి యెదుటనిల్చి । యజ్ఞాతృకళ్ళ । కలవచ్చి మేల్కొయందున గలచేష్టలు । మ్రోల నిల్చి కనుగొనగలదా । అట్లనెయెరుక కనుగొనగలదా । యిలలో సద్గురుబోధ నెరిగీన నరుని । చేష్టలుగంటె నుళ్ళకిక్కి । సద్గురు బోదాట । కనుగొనగలదా । అట్లనెయెరుక కనుగొనగలదా ॥

౬౯. యెరుగదు సుషుప్తిని జాగ్రతనిరవందసుషుప్తి । రెంటి నెరుగను మేల్కొ । ట్లరయగ బయలెరుకల రెంటెన్నెరులదు బయ । లెరుక రెంట్ని నెరుగూచునుండూ । గురుముఖమూన నెరిగియీరెండు । తిరమూగ యెరుకాను తీసివేసితెచాలు । పరులూ నేననియేటి పలు కులేకుండు । నిట్లెరుగుచునుండూ । గురుముఖమూన నెరిగి యీ రెండూ ॥

* * * * * *

౭౦. యెరుకజడ మజడమీజగ । మరయగ పరపూర్ణమేమి । యనరానిది । యీయెరుక జగముల స్థిరములు । పరిపూర్ణము శాశ్వి తపుది పాటించికనరా । కావారెండీ పాటీవి వినరా । గురుముఖ మున వీక్ష్ని నరుడు గుర్తెరుగునో । తిరిగిపుట్టడువాడీ ధరపై మును పటివలె । పాటించికనరా । కావారెండీ పాటీవివినరా ॥

౭౧. మరుపుకు తన్మాత్రిలుగల। మెరుకకు తన్మాత్రలున్నయీ రెండొకటే । పరిపూర్ణమునకు లేవవి । పరిపూర్ణము యెరుకగాదు । మరుపుగాదోయి । వెతకినదీని సరిది లేదోయి । పరిపూర్ణ మెరుకాల

పరిశోధించీ గ్రంథము । రచించినీకిస్తి । మరువాకచదు వెరుకమరుపు గాదోయి । వెతకినదీని సరిదిలేవోయీ ॥ *

౨౨. సంకల్పాదిక గుణముల సంకుల । మీాయెకుకయందు సమకూడుండుఁ । సంకల్పాదిక గుణముల సంకుల । మచలమున జూడ జాడలేదన్నా । యీారెంటికి యీాడుగాదన్నా ॥ కొంకాక యీారెంట్ని గూర్చి గ్రంథముజేస్తి । సంకోచింపక జదువు । శంక బుట్టదు । శంక జాడలేదన్నా । యీారెంటికి యీాడుగాదన్నా॥ *

—(బయలాకాశముల ఆరోపితతాదాత్మ్యము)—

౨౩. యెరుకైన భూతపంచక మెరుకకు । చరణములుకటియు హృదయము గళముఁ । శిరమును నయ్యెను క్రమమున । ధరణి మొదల్ జేసియిట్లు తనయూగుర్తెరుగు । గగనము బయలంచన రాదీమరుగూ।యెరుగకాకాశమెపరిపూర్ణమనుచు । కొందరుపల్కిరిది విని గురిదప్పియుండేవు । తనయూగుర్తెరుగు । గగనము బయలంచన రాదీమరుగు ॥ * * * * *

౨౪. యెరుక బయలందులేమిని । యెరుకనుశూన్యంబటంచు యెఱుగించబడెఁ । యెరుగుమిదె ఆకసం । బిల్లెరిగితె యెరుకాక సములు । యేకామాగదరా । ఆకసము బయ లేకమెట్లవురా । పరి పూర్ణమిదుగా కన్పడుశూన్యమనరాదు । యెరిగుండు మెదిరిస్తె । యికనాచైజూచేవు। యేకామాగదరా। ఆకసముబయలేకమెట్లవురా॥

౨౫. కనుపడెడి బయలులోపల । కనుగొనలేదయ్యె యరుక గావునశూన్యం బనవలశె। దీన్నె ఆకశ మనవలశెను । దీనవిశ్వ మాయనోయప్పా । యింతకువేరే మాయయేదప్పా । కనుకానె యీావిశ్వమును లేనిదనిలెస్స । వినజెప్పనాయెను ॥ కనబోకుండని పోని । మాయనోయప్పా । యింతకువేరె మాయయేదప్పా ॥

౨౬. ఆవరణము నాకసము । నిరావరణము నచలమనుచు । అనిరిమహాత్ముల్ । ఆవరణము మితిగలిగిన । దావరణము లేంది అమిత మని తెల్సుకోరా । యీారెంట్ని వేరని కనుక్కోరా । ఆవర

ణమువనే నిరావరణమునుజూచి । యావరణ మెడలీన । ఆవల మాట । లేదని కనుక్కోరా । యీరెంట్ని వేరని కనుక్కోరా ॥

౭౭. బయలాకసమని కొందరు । భయపెట్టెద రందువలవ । భయపడకుసుమీ । బయలందు శబ్దమున్నను । బయలాకస మనుచు నమ్మ బడని నీచాతా । శబ్దములేదీ భ్రమయందు చాతా । బయలాకాశముగాదు పరిపూర్ణమనినమ్మి । నయముగ యెరుకానునమ్మాక విడిచిపో । బడనినీచాతా । శబ్దములేదీ భ్రమయందుచాతా ॥

—(సృష్టివిధానము)—

౭౮. మేలుక సుషుప్తిలోపల । యేలీలంతనకుదాను యేతెంచునో । గుర్తాలీల బయలులోపల । వాలాయము తనకుదానే వచ్చునోయన్నా । వొచ్చి హెచ్చి చచ్చునోయన్నా । యీలోపలనె బట్ట బయలున్న దెరిగితే । యీలోకమున నిల్వజాల । దెరుగకుంటె వొచ్చునోయన్నా । వచ్చిహెచ్చి చచ్చునోయన్నా ॥

౭౯. వినుమూర్ణనాభి । తాబుట్టినమీదట సృజనచేయు । దినముహరించుక । ఘనమగు పటశతకోట్లను । తనలోపలి దార మునను । తానల్లె జనును । అట్లనెయెరుక తాబుట్టికనునూ ॥ పని బూని బ్రహ్మాండ బాండానంతములాను । క్షణములోపలదృంచి । కనరాక వేవేగ । తానల్లె చనునూ। అట్లనెయెరుక తాబుట్టికనునూ॥

౮౦. వినుమితరులు । యెరుకనుసాక్ష్యనిపల్కిరి । నేనుసాక్షినహామనినీతో । వినజెప్పితి । నింతియె వేరనకూడదు । రెంటి నొక్కటని తెల్సుకోరా । మాటలభేద మనికనుక్కోరా । అనరాని వినరాని కనరాని బయలందు । తనకై తానరుదెంచి । తనకై తాజను । నీసాక్ష్యని తెల్సుకోరా । మాటలభేద మనికనుక్కోరా ॥

౮౧. చులుకన యుక్తిగ నొక్కటి । తెలిపెద విను । సందియంబు దీరును దీనక । పలుకున గలిగిన యర్థము । పలుకును విడనాడినిల్వ । బడు చోటింకేది । రెండుగనొక్క పలుకె అయినాది । తెలియుమీలాగున తెలివి దేహములయ్యె । తెలివే తనువునుబాసి।

తెలివి స్థిరముగనిల్వ । బడుచోటింకేది । రెండుగవాక్కు పలుకె అయినాది ॥ * * * * *

౮౨. యెరుకైన భూతముల । నీవెరుగుము ఆకసముగాడ్పు । యింగలమును । నీళ్ళిరవంన నేలయని । నేనెరిగిన పద్ధతిని నీకు । నెరిగించినానూ । ముజ్జగములయ్యేను వీట్లతోను । పరిపూర్ణమందు కన్పడుచు । తమకుదామె । మరికానరావిట్టి । మార్గాము కలవీటి । నెరిగించినాను । ముజ్జగములయ్యేను వీట్లతోను ॥ * *

౮౩. యెరుకోత్పత్తిని తెలియుగ । సరసిజ గర్భాదులైన చాలరనెటిచో । నరుడెంతవాడు ॥ చాడది యెరుగుదునన । వట్టి మాట లివి । వింతగాకా । తప్పదువాని కికరాకపోక । అరమరలేక సద్గురుమూర్తి చరణ । పంకరుహద్వ యార్చాన । నెరుగాని నరు మాట । లివివింతగాకా । తప్పదువాని కికరాకపోకా ॥ *

౮౪. లేనెరుక । బయలు లోపల । తానెట్లు జనించెననిన తగవిను । వంధ్యాసూనునిగతి । వియుదబ్జ విధానంబున । యుక్తు రాజాదా నీవిధమునకా । రజ్జువు సర్పమైనా విధమునకా । స్థాణుపురు షుని చందానమృగజల । శశవిషాణము స్వప్నానందముగ రాజాదా నీవిధమునకా । రజ్జువుసర్పమైనా విధమునకా ॥ * *

౮౫. లేనెరుకను యెరుకనియున । లేనెరుకెట్లాయుననిన లెస్సగ వినుమా । లేని మృగజలము । వంధ్యా సూనులుగలిగుండి వెదకి చూడాలేనట్లు । యీ లేనెరుక యాడాలేదిట్లు । స్థాణుపురు షూడు శశవిషాణము । గగన సూనాము । నరునీ స్వప్నానందమివి వెదకి । చూడాలేనట్లూ । యీలేనెరుక యాడలేదిట్లూ ॥

౮౬. యెరుకోద్భవ మెట్లన్నను । సరళంబగు నారికేళ సలి లము భంగికా । యెరుకెట్ల పోవునన్నను । కరిమ్రింగిన వెలగపండూ కరణిగ నెరుగూ । తిరిగిరాని కరణింకో యెరుగు । పరిపూర్ణమున్నాది యెరుకాతానెరిగితె । యెరుకేమ్రుగ్గును । భస్మాసురుడు మ్రగ్గిననాటి । కరణిగ నెరుగూ । తిరిగిరాని కరణింకో యెరుగూ ॥ *

౮౭. సంతోషాసంతోషము । లంతలోగనవచ్చి పిదప । నరుగునెచటికో । వింతైయున్నది చూచితే । యింతియెనుమియెరుక పుట్టు । విక తెల్పుకోరా । సంశయమేలా యిదినమ్మికోరా । యంతాని దెల్పాదు । యీదేవమార్గమందంతాట । బహువొన్నె లగుపడి యగుపడ । విక దెల్పుకోరా । సంశయమేలా యిదినమ్మికోరా ॥

౮౮. తొలుకారు మెరుపుకై వడి । పోలుపుగ నీళ్ళందు దోచు । బుగ్గల రీతిం । అలసూర్యకిరణమందున । గలనీళ్ళంబలెనె । యెరుక గనుపించునయ్యా । అంతలోయచట గనుపించదయ్యా । కలకాలమొకరీతి గలిగుండడీయెరుక । తిలకింప పవలురాతిరి దిరుగు విధమూన । గనిపించునయ్యా । అంతలోయచట గనిపించదయ్యా ॥

౮౯. కట్టెందు నిప్పులేకను । కట్టెయ నొకసమయమందు గనుపడి । బహుగా । మిట్టిపడి । తుదకు గనుపడ । దట్టిదెనుమి యెరుకపుట్టు । మమల విచారా । తనకుతాన యడుదెంచెనోరా । పుట్టుగిట్టుటలానె నట్టేట నిలచుండి । బట్టబయలుపోడ గట్టీన గనుపాడ । దమలావిచారా । తనకుతాన యడుదెంచెనోరా ॥

౯౦. తనమూలము తలిదండ్రులు । తననలెనె వారువారి తలిదండ్రులకుగ । తననలెనెగాని । యన్యము గనజననస్థానమొకటి గలరానతరమా । బ్రహ్మాదులకది తెలియ తరమా । వినుము యీ బ్రహ్మాండ జననాము । నీనాయందుననైన దిదియుగాదని । వేరే యింకోటి గలదాన తరమా ! బ్రహ్మాదుల కదిదెలియ తరమా ॥

౯౧. ఆకాశము శూన్యంబని లోకులు మొరబెట్టి । దాని లోపవనాదుల్ । ప్రాకటముగ బుట్టినవని । చీకాకుగ జెప్పినారు । ఛీవినరాదూ । వంధ్యాసంతీ క్షితిలోన లేదూ । కావుంటె వినుచోద్య మాకుం దేటికికోమ్ము । లీకాలమున నే మేమొకంటి మనుమాట । ఛీ వినరాదూ । వంధ్యాసంతీ క్షితిలోన లేదూ ॥ * *

౯౨. అన్నపు సూక్ష్మాంశమును । సెన్నగ నీరంబు ప్రాణ । మెరుగుము । యీరెండెన్నడు కలియవో । నాడేసున్నను

మీ యెరుకమాట । సుగుణసంపన్నా । కలసుటె యెరుక సుమియిం
తకన్నా । వున్నా దెరుకమూల మన్నది వినలేదు । యెన్నాడు యీ
భ్రాంతి నిన్నంటనివ్వాకు । సుగుణసంపన్నా । కలసుటె యెరుక
సుమియింతకన్నా ॥ * * * * *

౯౩. సంకల్పము లేనిదె । నిస్సంకల్పములోనదోచు । చను
దోచుచనుౘ । సంకల్పముతప్పన । నిస్సంకల్పము నెరిగనేని । చను
తాలేననుచూ । నిస్సంకల్పమును నిల్చేదనుచూ । సంకల్పించుట
కింక సంకల్పమేది । నిస్సంకల్ప మందిట్లు సంకల్ప మెరిగితె । చను
తాలేననుచూ । నిస్సంకల్ప మును నిలచేదనుచూ ॥ *

౯౪. మాయగదా । తేనియహం బాయగదా । తన్ను
దానె యచలము యేర్పాటాయెగదా । మాయనలేందాయగదా ।
మాయచిత్రామాయగదోయి । సంశయమంత పాయగదోయీ ।
మాయాసమూలాము । మాయజూస్తుండంగ । మాయామైపాయీ
ను । మాయాకె యిదిచిత్ర । మాయాగదోయీ । సంశయమంత
పాయగదోయి ॥ * * * * *

౯౫. బిందువు తనువున బుట్టును । బిందువు తనువింద్రియ
ముల బృందం । బసువుల్ అందముగగలుగునివి । దేనందున బుట్టె
నవో తెలిసు । నజునికితరమా । మూలము లేనివని తెలుసుకోనుమా
అందూకె బయలున్నా దరశి । మూలము లేని బింద్వాదికంబూల ।
పేరుదల్వాకు । తెలియ నజునికి తరమా । మూలము లేని వని తెల్సు
కొనుమా ॥ * * * * * *

—(యెరుకను విడిచే విధానము)—

౯౬. వొక దేహధారి తనువున । సకలావస్థలు జనించి ।
చనిన విధమునౘ । అకలంకమైన బయలులో । ప్రకటంబై లేని
యెరుక । బయలుండజూచి । తనముచ్చాట పరికించి లేచీ । వొక
కొంతసేపైన వుండేటందుకులేక । సకలాము తనవెంట జను దేరజను ।
బట్టబయలుండజూచి ॥ తనముచ్చాట పరికించి లేచి ॥

౯౭. రాకడ పోకడ లేకను । యేకస్థితినుండునట్టి యీబయ లందుర । రాకడ పోకడగలిగి । యనేకముగా దోచులేని యెరుక సుశీలా । ప్రతిమలోలేని పెరుమాళ్ళలీలా । లేక తోచినయెరుక లేనేలేదనుచు । నీకీకీలు గురునీచె యెరుకై తెజా । లుళ్ళక్కెరుకా సుశీలా । ప్రతిమలలేని పెరుమాళ్ళలీలా ॥ * *

౯౮. వనిగల్లు దకము లోపల । తనకై తావచ్చి । తనకు తానేగు విధంబున పరిపూర్ణము లోపల । తనకై తా నచ్చియెరుక । తనకై తాజనునూ । అచలంబున్నదని తానెరిగిననూ । తనలేమి నిజ మాని తనకేతోచును । తోచి తనకల్మి మృషగా । భావనజేసి నిలువాక । తనకై తాజనును । అచలంబున్నదని తా నెరిగిననూ ॥

౯౯. పరిపూర్ణములోదోచుచు । యెరుకేచను । తనకు దానె యేర్పడ వినుమీ । తోరటలు తొమ్మిదిగలదై । తరితీపుల నొందుచుండి । తనువానదగుచూ । అచలంబున్నదని తాలేననుచూ మరుగిల్లెరుకకు దెలియు । యెరుకే నిల్వాదుగాని । పరిపూర్ణముండు । దాన్నెరిగే దెట్లికగుర్తు । తనువాన దగుచూ ॥ అచలంబున్నదని తాలేననుచూ ॥ * * * * *

౧౦౦. అహమనదుగదా అచలము ॥ అహమున్నదో లేదో చూడ । దదినిజమెకదా । అహమును బుట్టించదుగద । అహముద యించేటివరకే । అదివున్నదిగదా । అహమెవిశ్వమై నిల్చిందిగదా అహమె యీముచ్చట్ల । నన్నింటెరుగునుగద ॥ అహమెతాలేనాని యరిగితె సరిగద । అదివున్నదిగదా । అహామెవిశ్వమైనిల్చిందిగదా ॥

౧౦౧. లేనెరుకను బయలందున । లేనేలేదనక । యితరు లేలపలికిరో । లేనిది కలదని । పిదపను । లేనేలేదనుచు । సిగ్గూ లేకయీలీలా । ఛీవినకీ చీకాకు నీకేలా । మేనంద శుద్ధాముతానల్దు కొనిమళ్ళి । పూని కడిగినరీతి నాను సిగ్గొకయింత । లేకయీలీలా । ఛీ వినకీ చీకాకునీకేలా ॥ * * * *

౧౦౨. పిల్లలు తాట్యాకులతో । పిట్టలగావించిపెండ్లి పేరం

టంబుల్ । కొల్లలుగ జేయవారల । తల్లులుగని సత్యమనుచు ।
తలచేరా మదినీ । నినుసీవిట్లూ దలుచరామదినీ । కల్లా సంసారం
బు । గనిమానవులుసంతసిల్లాగ । గురుమంత్రసిద్ధూలు నిజమాని ।
తలచేరామదినీ । నిను నీవిట్లు దలుచరామదినీ ॥ *

౧౦౩. మేనెరుకల రెండింటిలో । దానిని యిదిడీనినదియు।
తగసృజియించుర ॥ మేనెరుకలివియుమూలము । లేనిదెస్సృజనమ్యో
ననుచు । లేనెలేవంటే । అంటె తప్పు లేనే లేదంటే । మేనెరుక
లిప్పుడు దేనందున్నవొచూచి । లేనిమేనెరుకల లేనివనుచూ
నమ్మ । లేనెలేవంటే । అంటెతప్పు లేనేలేదంటే ॥ *

౧౦౪. యెరుకపని జేయదనకుము । యెరుగుట మరచు
టలురెండు । యెవ్వరిపనులో । యెరిగింపుము నాత్రమోలను ।
వెరువను । తప్పితివదెబ్బ వేసేనుచూడూ । అట్లనకుండ జేసేను
నేడూ । వెరపించుటే దెబ్బ వేసెన నాతండ్రి । యెరిగించి పైమ
ర్మ । మెరుకానునేచేసివేసేనుచూడు । అట్లనకుండ జేసేనునేడూ ॥

౧౦౫. యెరుకొక్కటుండె నేనియు । యెరుకే యీవిశ్వ
రూప । మేర్పడదాల్చుర । యెరుకొక్కటి లేకుండిన । యెరు
కైన ప్రపంచమున్న । దెవరెరిగెరికనూ । లేదనన్నైన నెవరుండే
రికనూ । పరిపూర్ణమైనట్టి బయలుండ గనిపెట్టి । గురుని వాక్యము
బట్టి । గురుతుబోగొట్టితే । యెవరెరిగెరికనూ । లేదనన్నైన నెవ
రుండేరికనూ ॥ * * * * *

౧౦౬. తెలుపు మృదుత్వము మధురము । గలవస్తువ చక్కె
రనుచు గనుగొన్నట్లూ । తెలివి శరీర జగంబులు । గలవస్తువు బిం
దువనుచు । గనుగొనరాదా । నేదెల్పితె వినినమ్మరాదా । తెలి
వీచె బయలుండ దెలశి । యీ తెలివిని । తెలివిచేతనెబట్టితేశివెయ్యర
పోని । కనుగొనరాదా । నేదెల్పితె వినినమ్మరాదా ॥ *

౧౦౭. లేనెరుక బయలులోపల। తానైతన కేరుపడిన । తన
మూలమునే । తానెరుగ దలచినప్పుడు । తానేలేకుండు । దృష్టాంత

మువినుమిచటా । కలదోచాదె తనకై తానెచట । తానైతోచిన కల । తనమేల్కగనబోతె । తానెతనకూలేదు । తగయున్నదీ దృష్టాంతము వినుమిచటా । కలదోచాదె తనకై తానెచటా ॥

౧౦౮. యెరుకను కలలో పురుషుని । కెరుకె యీవిశ్వమగుచు । యేర్పడు కలగా । యెరుక బయలుగని । తా లేందెరిగిన । నెరుకకదిమేల్క । యిదినమ్మొలెస్సా । యెరుకతోపొందు వదులాదె పిస్సా । యెరుకానె కలనీకు యెప్పూడు దోచీతె । యెరుకాలేందను మేల్క । నెరుగుమప్పుడెచాలు । యిదినమ్మొలెస్సా । యెరుకతో పొందు వదులాదె పిస్సా ॥ * * * *

౧౦౯. చిత్తరుపు రంగుగోడల ॥ నెత్తెరగున దెలసినావా । నీవిప్పుడు । నీ చిత్తమున జెగము నెరుకను । వృత్తబయల్ నట్లదెలియు । మూహతోడుతనూ । తెలిశి విడువు మూహ జగములనూ । అత్తెరగునజేస్తె ఆవాలి మాటాను । యిత్తెరగని తెలియ । నెవరుండెరటుమీద । మూహతోడుతనూ । తెలిశి విడువు । మూహ జగములనూ ॥ * * * * * *

౧౧౦. పరిపూర్ణములోలేనిదె । యరుకొక్కటి దోచితనను యరిగిన మృపగా । యరుకే విడుచున దెట్లన । కరములు తమ పనులుతామె । గడుపునట్లుగనూ । యిదిగాకుంటె కలదింకోటివిను మరికానిదామాట మంచీది మాటాని । పరిపరివిధమూల పలుకెపలుకులపని । గడుపూనట్లుగను । యిదిగాకుంటె కలదింకోటివిను ॥

౧౧౧. అంటదు కలమేల్కను । మేల్కంటదుకల నెన్నటికిని ॥ కడునిశ్చయ । మీరెంటికిక్రియగుర్తు బయలుల । రెంటిని రెండంటకుండు । రెండెరింటిలోను । కలయరుకాలీ రెండూమిథ్యేనూ । దంటాగ మేల్క బయలుంటా మెప్పటికెరిగి । రెంటూమపై రెంట । రెంటికలయెరుకాల । రెండెరింటిలోను ॥ కలయెరుకాలీ రెండూ మిథ్యేను ॥ * * * * * *

౧౧౨. కలమేల్క లెరుక బయలుల । కిలసామ్యము జేసి

చూడు మీ భ్రమదొలగుం । పలమేమి పెక్కు చదువులవలనను ।
జపయాగయోగ వ్రతముల వలనన్ । శమదమ మఖశతమూల వల
నన్ । తల క్రిందుగా బడ్డ తనువూనె గానన్న । కలమేల్కగని తానె
క్కడనిల్వ నట్లవు । నెవ్రతములవలనన్ । శమదమమఖ శతమూల
వలనన్ ॥ * * * * * *

౧౧౩. బలధనవిద్యా ధైర్యంబులు। చక్కదనంబు । సత్వ
బుధ్యాద్యతులం । కలలోయివి లేని మనుష్యుల । జగమును । తన
నుతాను । జూచి మానవుడూ । మేల్కనేనేని చూడాలేడొకడు ।
కలమేల్కలెరుక బయలుల కట్లజతగూర్చి । కలయరుకలను । దేశి
కులచె వీడితెజాలు । చూచి మానవుడు । మేల్కనేనేని చూడ
లేడొకడా ॥ * * * * *

౧౧౪. వినుము నేననుచు యెరిగె । తనువందున లేక ।
బయలు తానిండినదా । కనుగొను మదికనుగొని । యీతనువును
విడనాడుమింతె తడువేలనోయీ । యీపనికింక గడువేలనోయీ।
అనుమానముంటె నీ వరయీము । శివరాములను దీక్షితులు జేసె।
నచల గ్రంధమునంత । తడువేలనోయీ । యీపనికింక గడువేల
నోయీ ॥ * * * * * *

౧౧౫. తిమిరారియందు లేనిదె । తిమిరము తనుదానెవచ్చి ।
దేజోనిధియా । తిమిరారి యునికి గనుగొని । తిమిరము తాని
లువనట్లు । తెలుసుకోరాదా । బయలెరుకాల తెలిసి యీమీదా
భ్రమరూపమైనట్టి । బ్రహ్మాండ మెరుకాల । భ్రమదీసి వేసితే ।
భ్రాంతిబుట్టదు మళ్ళి తెలుసుకోరాదా । బయలెరుకాల దెలసి
యీమీదా ॥ * * * * *

౧౧౬. మరుపన తొలిమేనులుమూ । డెరుకన నాలవశరీర ।
మీరొండొకటే । పరిపూర్ణ మవలి । దీవలి యెరుకను గురువాక్కు
చేత । నెగరజిమ్మిననూ । పోవును । లేని దెరిగె దేగిననూ । యెరి
గేదె లేకుండు । యేమొ ఆవలిజాడ । నెరిగెవారెవరింక। యింతె
చాలెరుకాను । యెగరజిమ్మిననూ । పోవునులేని దెరిగదేగిననూ ॥

—(మత నిరసన)—

౧౧౭. వన్నియ త్రైగోకచోటను । పన్నుగగలసినది। హృదయ పద్మంబనుచుర్ । యెన్నుదురు జనులు । యెరుకందున్నాదని। శృతులు బల్కు చున్నావిసుమ్మా । తెలుసుకొ మోక్షమన్నావి సుమ్మా । వొన్నెలన్నియుమీరి వున్నవస్తువజాడ । నెన్నడెరుంగాక । యెన్నోరీతులబల్కు । చున్నావిసుమ్మా । తెలుసుకొ మోక్ష మన్నావిసుమ్మా ॥ * * * *

౧౧౮. మతముల వారలు । తమ సమ్మతమైనటువంటి । శాస్త్ర మర్యాదలచే । మితమేరు పరచుకొని । బహుగతులనుకలహింతు । రట్టి గతినీకేమిటికి । చపలతజెందె స్థితినీకేమిటికి । ప్రతి లేని యీబట్ట బయలుండజూచి । సంతతము లేనెరుక । లేదని నమ్మ । మికవారి గతినీకేమిటికి । చపలతజెందె స్థితి నీకేమిటికి॥

౧౧౯. ద్వైతాద్వైత విశిష్టులు । సైతురు । వినిసైస తెపుడు । సైసకపిదపర్ । సైతురు క్రమమునవేరన । నాతత మతి జీవశివుల నవివినబోకూ । నేబోధించినది విడబోకూ । పూతమౌ బయలూను పొడజూచి గురునీవె । ద్వైతాద్వైతవిశిష్ట ద్వైతాములనుమాను । మవివినబోకూ । నేబోధించినదెవిడబోకూ ॥

౧౨౦. కొందరు దశవిధనాదములందున । నభపంచకంబు నందున । చక్రాలందున । లక్ష్యధ్యానంబందున । హంసందుబుద్ధి నాటింతురోయీ । యోగములందు నటియింతురోయీ । అంది సిద్ధులచాత నానందింతురుకొంద । రంచారి మనుసీ బోధందె నీవుండూము । నాటింతురోయీ । యోగములందు నటియింతురోయీ ॥

౧౨౧. కొందరుముద్రలుగనవలె నందురు । మరికొందరధిక మందురుద్రష్టర్ । కొందరు భజనె లెస్సనియందురు । యివియన్ని యెరుకేనని తెలుసుకొనుమీ । నీకివియేల పని లేదు వినుమీ । ముందాగ పరిపూర్ణ మున్నాదిగని । గుర్తు నెందుంచకుండ। దాన్నె

గరగొట్టితే జాలు । నని తెల్సుకొనుమీ । నీకివియేల పని లేదు వినుమీ ॥ * * * * * *

౧౨౨. పంచాదశ తురముల । ప్రపంచము తానుద్భవించె । ప్రణవాతురమం । దంచుశ్రుతు లెన్నె । దాన్నెరుకంచని నీ వెరిగి । యెరుగు మచలాము దీనన్ । నిల్పుకుమెరుక నచలాము లోనన్ । చంచాల మతిచాత । చతురాతురెక్యానం చెంచెద వెందుకు । యిదినమ్మ కెరుగుమీ । యచలాము దీనం । నిల్పుకుమెరుక నచలాములోనన్ ॥ * * * * *

౧౨౩. కొందరుభూతములైదిటియందున । చిత్తంబునుంతు రధికములనుచున్ ॥ కొందరు యేమియు లేదనియందురు । గుర్తెరుగుమిన్ని యుపశబ్దములెరా । యివినిలువాని వని తెలియువలెరా । యెందరెన్నన్నా నీకెంసూకు బయలూను । ముందూగ గనిగుర్తెనెందుండ నివకవ్వి । యుపశబ్దములెరా । యివి నిలువానివని తెలియువలెరా ॥ * * * * * *

౧౨౪. కొందరు కర్మమునే బాగందురు । మరికొందరెక్కువందురు తనువున్ । కొందరు ప్రాణములధికము లందురునీకిట్టి । వట్టి యాశాలేమిటికీ ॥ వారితో పొందు జేసె వేమిటికీ; యెందారిమాటాల నెన్నినయిబోధ ॥ కిందీ వెకాని । పైకెక్కవి గావిట్టి । యాశా తేమిటికీ । వారితో పొందు జేశే వేమిటికి ॥ * *

౧౨౫. కన్నుల ప్రక్కల వ్రేళ్ళిడి । తిన్నగ భ్రూమధ్యమందు దృష్టినిలిపి । యందున్నది వెన్నెలలో బయలన్నా । కనుమందు రెరుకె అది నిలువాదోయీ। తనువుతో బొయ్యేదని దెలియుమోయీ యన్ని తనువులువచ్చి । యరిగీన ఝుణకాక । వున్నా బయలదిజూచి వుళ్ళక్కెరుక నుమాను । మదినిలువాదోయీ । తనువుతో బొయ్యేదని తెలియుమోయీ ॥ * * * *

౧౨౬. జనులాత్మానుభవంబైనను । ముక్త్యనిబల్కి । రిట్లు నమ్మకు । మెరుకె । కనరాదెచ్చట గురుకృప । ననుభవ మెవ్వారికి

పైన ఆమాటనిజమో । అనుభవముళ్ళ క్కీమాట నిజమో । విన జెప్పుమీ రెండూ వివరించిపైమాట ।। వినినే ముందరిబోధవినిపింతు వేవేగ । ఆమాట నిజమో । అనుభవముళ్ళక్కీమాట నిజమో ॥

౧౨౭. తననుతాగనిన । మోక్షుంబని పల్కిరిగాని జనులు అదినమ్మకుమీ । తననుతా బట్టబైటను । గనబోయితే । తనకు దానె । కానరాదోయీ । విశ్వము తనకు కానరాదోయీ ॥ తన నుంచైనది గనుక । తాను విశ్వమురెండు । గనుపించుటుళ్ళక్కీ । గావునతనకుదా గానరాదోయీ । విశ్వముతనకు గానరాదోయీ ॥

—(యెరుక పరిణామము బయలు గుర్తెరుగునా)—

౧౨౮. విత్తేచెట్టైపుట్టును ॥ విత్తే విత్తనమురీతి వెలయును ధరపై । విత్తుకు చెట్టుకువేరే ॥ విత్తనమొకటున్నదనిన । విన గూడదోయీ ॥ తనకుదాబుట్టునువినవోయీ । విత్తూచెట్టులరెంటి విధమూ భూమెరుగా॥ నట్లుత్త్వాబయలెరుగాదు। సత్తూచిత్తూలరెంట్నె వినగూడధోయీ । తనకుదాబుట్టును వినవోయీ ॥ *

౧౨౯. చెట్టే మూలము విత్తుకు । చెట్టుకుమూలంబువిత్తు। క్షితిపై రెండుం ॥ పుట్టిన చచ్చిన రెంటెని । గట్టిగతా నెరుగకుండు। గదరాయీనేలా । నీవీరీతి గనుగొనవేలా । పుట్టూచు గిట్టూచు పొలుపొందు తనువెరుక । లిట్టివిచిత్రాము। లెన్నడెరుగదుబయలు గదరాయీనేలా । నీవీరీతి గనుగొనవేలా ॥ * *

—(పరిపూర్ణబోధ)—

౧౩౦. భాగవతుల నారాయణ యోగికి । జానకియనేటి । యువిద్యామణికిన్ । బాగుగపుత్రుడనై । భూభాగమునన్ కృష్ణ ననుచు । ప్రభవించినాను । అనంతికి ప్రభువునైనానూ । నాగురువు కృపచేత । నయమైన యీబోధనేగంటె । కన్నంత నీకుదెల్పుటకిట్లు ప్రభవించినాను । అనంతికి ప్రభువూనైనానూ ॥ *

౧౩౧. యెరుక తనకు చావిడిపో । దెరుకను విడిపించలేరు

యెవ్వరుధాత్రిన్ । గురుడొకడుదప్ప । గురునకు పరిచర్య యొనర్చి బోధ పద్ధాతివినిన్ । తిరిగిరాని పద్ధాతిగనిన్ । పరిపూర్ణమెరుక యేర్పరుచ నెరుక లేక । హరిని స్వప్నముగన్న । కరిమ్రగ్గినట్లవు । యీపద్ధతి వినిన్ । తిరిగిరాని పద్ధాతిగనిన్ ॥ * *

౧౩౨. నేనెవ్వడననుజీవుడు । నేనేనేనను శివుడు । యీ రెండనన్ । తానుండునచల । మివిటెని । నేనెరిగరిగనను । పైది నేనెట్లనినీ । నేననకున్న తానెట్లనినీ । నేనన్నదాంట్లోడె నీ నా ప్రసంగాము । తానన్నదాంట్లోనె తలపోయవలెనిట్లు । నేనెట్లనినీ। నేననకున్న తానెట్లనినీ ॥ * * * *

౧౩౩. తొర్రలు తొమ్మిదిగల । మేన్మ్రాకి । యొకరెంటి లోన । మర్రలునాల్గుం । డెర్రది తెల్లది నల్లది । కర్రెదిదానగ్ర మందు । గలదొక్క తూటు । అదియెరుకానె । పులుగుండుచోటు । కుర్రాగురుబోదానె । గొడ్డాలిచేబూని । మర్రిపులుగులరెంట్ని । మలచికొట్టరపోని । కలదొక్క తూటు । అదియెరుకానె। పులుగుండె చోటు ॥ * * * * * *

౧౩౪. తనువుతొ వొచ్చిన యెరుకె । తనువునుతనువనుచు తననుతానని యెరుగన్ । తనువును బాసిన మీదట । తననా దేహమునురెంట్ని । తానెరుగదపుడూ । అదిగనుక తా లేనేలేదె పుడూ । అనుమానరహిత । మిందచలమున్నదికంటె । తనమాట తలపోయ తనకె సిగ్గై । తనను తానెరుగదపుడూ । అదిగనుక తా । లేనెలేదెపుడూ ॥ * * * * *

౧౩౫. ఉప్పెనచే జెడుతెరు । వొకప్పుడు వి త్తనముబుచ్చు । నా రెంటికియీ తిప్పలుదప్పవు ధరయే తిప్పలుతా నెరుగదిట్లూ । తెలుసుగదోయీ । తనువెరుకా బయలులనక్లైరుగోయీ। గొప్పైన గురుబోధ చొప్పునెరిగి । యీతిప్పాలు గలవాట్ని । తప్పాదీశితె చాలు ॥ తెలుసుగదోయీ । తనువెరుకా బయలులనక్లైరుగోయీ॥

౧౩౬. లేనియహమున్న బయలును। లేనిప్రపంచమునుతనను

లెస్సగ తనలోతాను విమర్శించిన । యాలేనివి లేకుండు । నవల లేదు యేమాటా । యిట్లననైన లేదుయేమాటా । లేనియహ మీాబైట । లేనేలేదిరిజూచి । లేనిది కలదాని లేనిమాటాడేవు । లేదు యేమాటా ॥ యిట్లవనైన లేదుయేమాటా ॥ *

౧౩౭. పరిపూర్ణ మెరుకలెట్టివో । గురుముఖమున । రెంట్ని లెస్స గురు తేరిగెరుకకై । సరిపుచ్చుకొన్న మృషయని ॥ పరిశుద్ధపు బోధయిాది । పాటించికనరా । శివరామూలపద్ధతియిదెరా। నరులు కొందరుఽల్కి రెరుకానుగ్రమింగి । యిాపరిపూర్ణ మయ్యేమం చెరు గాక చెడుటాకై పాటించికనరా ॥ శివరాములా పద్ధతి యిదెరా ॥

౧౩౮. జనులసిరి దేవుడెవరికి కనరాడని । నామరూపకర్మ జననముల్ । గననతనికిలేవని । యాజనవాక్యము । బయలుకెపుడు। సహజమా వినరా । అనుమానాము చాలించికనరా । కనినామ రూపాదికములున్న యెరుకాను । వినబోక కనబోక । విడచిపెట్టర పోని । సహజమా వినరా । అనుమానాము చాలించికనరా ॥

౧౩౯. అంతట గలదీయెరుకని । యెంతో వాదింపుచుందు రేరుగనివారల్ । అంతట నింతట గనుపడు । నంతటిదె కానియె రుక । అంతాట గలదా । అదినిజమైతే యగుపడవలదా । అంతట గలదొక్క అచలామెకా । నెరుక నంతాట గలదాని । యనరాదు వినరాదు । అంతట గలదా । అదినిజమైతే । యగుపడవలదా ॥

౧౪౦. తనువో బహిరింద్రియములో । మనసో ప్రాణములో విషయమమతో । నేనంచని నీవని యననిదియని । యనుమానిం చెదవ డేల । అదిత్రోవగాదూ । నీవెన్నాడు యిదివినలేదూ। విను మీా పరిపూర్ణాము గనిలేని యామీాది । తనువాదికమును । లేందని గురునిచే దెలియు । మదితో ్రివగాదు । నీవెన్నాడుయిదివినలేదూ॥

౧౪౧. నినునను ప్రపంచమును జగమనియెరిగేయెరుకచాత । నచలమును గనుంగొని ॥ నినునను జగమును । జగమనియెరిగ యెరుకమాను । మమలావివేకా । చాలూ నీవిక్రమమెరిగినావా।

వితూ్తానే । ద్రష్టాని కనుమీా । యెరుకయిదె స్వప్టాము వినుమీా ॥

౧౪౭. యేపరిపూర్ణము మేనికి । లోపల వెలినిండియుండు ॥ లోపము లేక౯ । ఆపరిపూర్ణమె జగతికి । లోపల వెలినుండుదాని॥ లోనెవున్నవిరా । పై రెండెవ్వి లేనివెన్నకురా । యీాపూర్ణ౯బోధ చె । పైప్రపంచశరీర । రూపాము లెడబాపు । మీాపట్లనె । దాని లోనె వున్నవిరా । పై రెండెవ్వి లేనివెన్నకురా ॥

౧౪౮. యెరుకనగా యెరిగేటిది । మరుపనగా యెరుకతనను మరుచుట । మీారెంట్నెరుగనిదే బయలివి । నీవెరిగెరుకను । మరుపునిప్పు డెరుకాచె విడరా । వీడీతెపైమాటెరిగేదెవ్వడురా। యెరుకె పరిపూర్ణ౯మం । చెదిరించివదిరేపు । పరిపూర్ణ౯మైతే । చూపర బయలందునదాన్ని । యెరుకాచె విడరా । వీడితే పైమాటెరిగె దెవ్వడురా ॥ * * * * *

౧౪౯. లేదన్నను కనుపడుగద । నేదెలిసితి ననినబైట । నేనిల్వగదా । నేదీని వెనకగద । నాకేదోమూలంబు యిదిగా । దిక లేదెచోట్టా ॥ కనుకనె వుళ్ళక్కినే నన్మాటా ॥ యేదిలేదిదిదప్ప నేదెలియనిదియని । తా దెలుసుకొని యెరుకె తనను వీడితేజాలు । యిక లేదెచోట్ట । కనుకనె వుళ్ళక్కినే నన్మాటా ॥ *

౧౫౦. సత్యమగు బట్టయలు । నసత్యంబగు యెరుకనెరిగి । సద్గురు కృపచే । సత్యముగాదని యెరుకను - । సత్యముగా నమ్మి వుంటె । చాలుచాలన్నా । వానితోటి సాటెవ్వరెన్నా । నిత్య నిత్యములానె నిర్ణాయ మెరుగాక । నిత్యూడై యుండేటి నిజబోధ గలిగితే । చాలుచాలన్నా । వానితోటి సాటెవ్వరెన్నా ॥

౧౫౧. పరిపూర్ణ౯ములోదోచిన । యెరుకేకలలేని యెరుక నెరిగిమ్రుపని । యీామరుగెరుకకెరుకదెల్పిన । యెరుగుటయే మేల్కసుమీా్మ । యిదియీామారకుమీా । సద్గురువాజ్ఞ కెదిర మీారకుమీా। యెరుకాయీారీతిగ । యెగిరిపోయిన వెనుక । పరిపూర్ణ౯మొకటుండు । పలుకారాదెట్లందు । నిదియీామారకుమీా । సద్గురువాజ్ఞ కెదిరి మీారకుమీా ॥ * * *

విత్తూనే । ద్రష్టాని కనుమీా । యెరుకయిదె స్వప్టాము వినుమీా ॥

౧౨౭. యేపరిపూర్ణము మేనికి । లోపల వెలినిండియుండు ॥ లోపములేకౕ । ఆపరిపూర్ణమె జగతికి । లోపల వెలినుండుదాని॥ లోనెవున్నవిరా । పైరెండెవ్వి లేనివెన్నకురా । యీాపూర్ణబోధ చె । పైప్రపంచశరీర । రూపాము లెడబాపు । మీాపట్లనె । దాని లోనె వున్నవిరా। పైరెండెవ్వి లేనివెన్నకురా ॥

౧౨౮. యెరుకనగా యెరిగేటిది । మరుపనగా యెరుకతనను మరుచుట । మీారెంట్నెరుగనిదే బయలివి । నీవెరిగెరుకను । మరు పునిప్పు డెరుకాచె విడరా । వీడితెపైమాటెరిగెదెవ్వడురా। యెరుకె పరిపూర్ణమం । చెదిరించివదిరేపు । పరిపూర్ణమైతె । చూపర బయలందునదాన్ని । యెరుకాచె విడరా । వీడితె పైమాటెరిగె దెవ్వడురా ॥ * * * * *

౧౨౯. లేదన్నను కనుపడుగద । నేదెలిసితి ననినబైట । నేనిల్వగదా । నేదీని వెనకగద । నాకేదోమూాలంబు యిదిగా। దిక లేదెచ్చోటా ॥ కనుకనె వుళ్ళక్కినే నన్మాటా ॥ యేదిలేదిదిదప్ప నేదెలియనిదియని । తా దెలుసుకొని యెరుకె తనను వీడితేజాలు। యికలేదెచ్చోట । కనుకనె వుళ్ళక్కినే నన్మాటా ॥ *

౧౩౦. సత్యమగు బట్టయలు । నసత్యంబగు యెరుకనెరిగి । సద్గురు కృపచే । సత్యముగాదని యెరుకను-। సత్యముగా నమ్మి వుంటె । చాలుచాలన్నా । వానితోటి సాటెవ్వరెన్నా । నిత్య నిత్యములానె నిర్ణాయ మెరుగాక । నిత్యాద్వైె యుండేటి నిజబోధ గలిగితె । చాలుచాలన్నా। వానితోటి సాటెవ్వరెన్నా ॥

౧౩౧. పరిపూర్ణములోదోచిన । యెరుకేకలలేని యెరుక నెరిగిమృషని । యీామరుగెరుకకెరుకదెల్పిన । యెరుగుటయే మేల్కా సుమ్మీా । యిదియీామారకుమీా । సద్గురువాజ్ఞ కెదిరి మీారకుమీా। యెరుకాయీారీతిగ । యెగిరిపోయిన వెనుక । పరిపూర్ణమొకటుం డు । పలుకారాదెట్లందు । నిదియీామారకుమీా । సద్గురువాజ్ఞ కెదిరి మీారకుమీా ॥ * * *

౧౫౨. తిప్పలగు రాకపోకల । నెప్పుడు తానెరుగనట్టి । యీబయలందుఁ । తప్పక తనకై తానే । తప్పున గనవచ్చియెరుక తాగానరాదూ । బయలున్నాది తనకెరుక లేదూ । యెప్పుడుబయలున్న దెరిగితాలేనట్టి । చొప్పు సద్గురుబోధ । చొప్పున దెలిసితె । తాగానరాదూ । బయలున్నాది తనకెరుక లేదూ ॥ *

౧౫౩. అన్నము శుక్లంబగు । రసమున్నతిగా రక్తమగును ॥ నొకచోరెండుఁ । పన్నుగ గలసిన మేనవి । యెన్నబడుఁ యెరుక గల్గి । యిదెమాయసుమ్మీ । మూలములేని దిదెనీవు నమ్మీ । యున్నావు పరిపూర్ణ మున్నాదిగని । లేనిదెన్నడు లేదానియెరిగితె చాలు । గుర్తిదెమాయసుమ్మీ । మూలములేనిదిదెనీవునమ్మీ ॥

౧౫౪. పెనుమాయను జూడుముయిదె । జనకుని జఠరంబు వలన । జననీ గర్భంబునజొచ్చి । మూరురూపున జనియించును । నవయువములు । జనితామై భువినీ । వినుకనుతిను మూర్ఖను వచ్చునుచనీ । దినదినమభివృద్ధా దీనిచే బయలును । గనియా మాయలమల్లి కథ । మాయించుముపోని । జనితామై భువినీ । విను కను తిను మూర్ఖను వచ్చునుచనీ ॥ * * *

౧౫౫. పెట్టెయు లోపలి గారెడి । చెట్టుపయిఁ గానవచ్చి । చెట్టున జూడఁ । గట్టుపయి దోచునిది । కనకట్టుసుమీాదీనివలెనే గమపించునెరుకా । అంతలో యెచట । గనుపించదెరుకా । దిట్ట మా బోధాచే పట్టే । యెరుకనుతిరిగి । పుట్టాకుండగదాని । పుట్టే ముంచుములేందే । గనుపించునెరుకా । అంతలో యెచట । గనుపించదెరుకా ॥ * * * * * *

౧౫౬. నేనని బ్రిహ్మలోపల । లేనిదె సంభవమునొంది । లీలతనకుదా । మేనుజగముతై వెలసెను । నేనదిమృగ జలమురీతి । నిజముగాదనుచూ । లోకులనేటి । గజిబిజి వినుచూ । మానాస మున వారి మాటకామోదించి । దానికీబోధకు దగునంచువినజేస్తి నిజముగాదనుచూ । లోకులనేటీ । గజిబిజి వినుచూ ॥ *

౧౫౭. గుడమే మధురము మధురమె । గుడమాగుడ మధురము గొనకొని తొలుతక । బొడమినదే దనసరిగా । బొడమిందొకటేగ । రెండూ పోయినట్టె కదరా । తనువెరుకాలి । బైనట్టె కదరా । పొడజూచి బయలు నిప్పుడె మేనెరుకలజోలి । విడరాలేనివెరెండు । పెడచొప్పెట్టకవిను । పోయినట్టెగదరా । తనువెరుక లిబ్బైనట్టెగదరా ॥ * * * * *

౧౫౮. ఇదివున్నది యిదివున్నది । యిదివున్నది యనుచు బయలు నెరిగి యెరుకచే । యిదిలేనిది యిదిలేనిది । యిదిలేనిది యనుచునెరుక । నెరిగితె సరిరా । ఆపైనుండె దెట్లందువినరా । వుదయాస్తమానాము లుడుగాక యిదిసీనె । మ్మదిలోననమ్మి నా మాట నిశ్చయమిట్లు । యెరిగితె సరిరా ॥ ఆపైనుండె దెట్లందు వినరా ॥ * * * * * *

౧౫౯. యెరుకే చదువుల జేసును । యెరుకేవిను చదువు నెరుక నెరుకే తిరమం । చెరిగించును శంకించును । యెరుకేకొనకేమిలేక । యేగునోయన్నా । బయలేచదువు। యెరుగాదోయన్నా యెరుకే యెన్నటికైన పరిపూర్ణమున్నదం । చెరిగితాలేనాని యెరిగి తెనిలువాక । యేగునోయన్నా । బయలేచదువు । యెరుగావో యన్నా ॥ * * * * * *

౧౬౦. చూపులలోగల వస్తువు । చూపులగను వస్తువులును చూపులు గూడక । తేపకు యెరుకని తెలియుము చూపులు । లేనట్టిబయలు । చూచెదింకేమీ । యెరుకేలేదు॥ తోచెదింకేమీ దీపామువలె కనుపాపలొ గనువస్తువె । పరమాత్మాని చూపితె యెరుకాయు । చూచెదింకేమీ । యెరుకేలేదు । తోచెదింకేమీ ॥

౧౬౧. శతపత్రాప్తుని పొడగని । యతిరయమున తిమిర మణగి । యగుపడచెట్లు । ట్లతులిత గురుకృపగలిగిన । మతిమంతుల జూచియెరుక । మరినిల్వబోదూ । సంశయమునీ । మదినిల్వరాదూ । శృతులందు స్మృతులందు । యితిహాసములయందు ।

సతతామ్ము శ్రమపడి వెతకినయిా । యెరుక । మరినిల్వబోదూ । సంశయమునీ । మదినిల్పరాదూ ॥ * * *

౧౬౨. లేనికల దోచినప్పుడు । లేని విచిత్రంబులన్ని లేకనె తోచుగ । లేనికల మేలుకొన్నను । లేనివిచిత్రములుతాను లేకా పోవుగదా । అనుమానామ్ము । లేదిందు వినరా । లేనెరుక యీరీతి గానె బయలునుజూస్తె । తానుతనచిత్రములు । పూనెందు నిల చుండ । లేకాపోవుగదా । అనుమానామ్ము । లేదిందు వినరా ॥

౧౬౩ మరణ సుషుప్తుల జెందిన । పురుషుడు మేల్కనిన వాడు భువితదితరుడో । పురుషుడు కలగనువాడని । యెరిగుండుము మొదటియత డెరుగాడీరెంట్నీ । రెండో పురుషు డెరుగూ నీరెంట్నీ । యురువూరొక్క టెనుమ్మి తిరిగిపుడుదురుపీరె। గురునీచె మేల్కొంటె తిరిగి పుట్టనెపుట్ట । డెరుగాడీరెంట్నీ । రెండో పురుషు । డెరుగు నీరెంట్నీ ॥ * * * * * *

౧౬౪. యెరుకే యెరుకకు కొడుకులు । యెరుకే తలిదం డ్రియెరుక । కెరుకే యితరుల్ । యెరుకే యెరుకకు మూలము । యెరుకకు మూలంబు బయలం । చెట్లందునోయీ । యెరుకేయెరుక కేమి లేదోయీ । యెరుకలేనివృత్త పరిపూర్ణమునుజూచి । యెరుకె తాలేనాని । యెగిరిపోయితేపై । మా టెట్లందునోయీ । యెరుకే యెరుక । కేమీ లేదోయీ ॥ * * * *

౧౬౫. నినునీవు నన్ను నేనును । ననునీవునే నిన్ను యెరిగి నదెకల । యిదితా తననెరుగని దానినిగని । తనకలిమి మృషను చు దెలిసి । తానేగనేనీ । అదిమేల్కవలి । దాన్నెవ్వడెరిగినీ । నీనునీవునే నిన్నుబోధ । వినుపించూ వినుమాని । యనుటా కిద్ద రికపుడు । మునుపున్న యెరుకేది । తానేగనేసి । అదిమేల్కవలి । దాన్నెవ్వడెరిగినీ ॥ * * * * *

౧౬౬. నానావిదావయవములు । నానావిధ నామరూప నట నలు మాయల్ । నానావిధాల వూహాలు । నేనను యెరుకందె

యున్ని । నిబిడామైయుండూ । బయలుగ ననుతా। నిలువ లేకుండూ నేను మేనిరెండు నేనె నేలేకుంటె । మేనులేదిదిలేక నేలిలిచె దెట్లన్ని । నిబిడామైయుండూ । బయలును గనతా । నిలువాలే కుండూ ॥ * * * *

౧౬౭. పరిపూర్ణ మనెటి పల్కె । యెరుకను బల్పాతుర ముల కెచ్చటగనిర్క । తిరమై యున్నది కనుగొని । యెరుకను బల్పాతురముల । నికగట్టిపెట్టూ । యెవరికి దెలియ । దిదిమూల గుట్టూ । గురుమూర్తి కరుణాచె యెరిగి తెల్పితినేనీ । పరిపూర్ణ బోదాను । పరులు జెప్పినబోధ। నికగట్టిపెట్టూ । యెవరికిదెలియ దిదిమూలగుట్టూ ॥ * * * * *

౧౬౮. చూపించ జూపరానిది । చూపించితి దాన్నివుండ। జూచినవుగదా । చూపించ జూచెనిదిదీ । న్నేప్రొద్దిక దల్చబోకు । మిదెగురుబోధా । నిన్నంటాదు నితరమేబాధా । నాపాప నాకూన నాచిన్ని నాయన్నా । నాపెన్నిధానామా నారత్నములకొండ ॥ యిదెగురుబోధా । నిన్నంటాదు నితరమేబాధా ॥ *

౧౬౯. నామము రూపమునటన । స్తోమము బయలందు లేదు చూడుమునీవా । నామము రూపము నటన । స్తోమము యెరు కందుగలదు చూడూమినిజమూ । బయలెరుకాలా । చూచిచూడ కుమూ । వేమారు నేనెంత వినజెప్పినాగాని । యీమార్గమెతప్ప । యికలేదు రెండోది । చూడుమీ నిజమూ । బయలెరుకాల । చూచిచూడకుమూ ॥ * * * * *

౧౭౦. గురుడు గురుబోధ శిష్యుని । కెరిగించెటి నేర్పు శిష్యు డెరిగెటివేళ్ళక । యిరువురు వైశ్వానర క । ర్పూరములవలె వెలిగి యవల । పోడజూపరోయీ అట్లనేని । పిక్కడ దెలియుమోయీ । పరిపూర్ణమెరుకాల నెరిగి । యామీదాట । యెరుకాను విడ చూచె । గురుబోధంచెరుగూము । పోడజూపరోయీ । అట్లనె నీవిక్కడ దెలియుమోయీ ॥ * * * *

౧౭౧. సతికౌంగిట తత్పతి త । త్పతి కౌంగిట సతియుజేరి ।

పవళించికల్ల । మృతిజెంది మేలుకనిను । స్థితుస్తై యొక రోకరికట్టి చేష్టా దెల్పుదురా । శిగ్గడలి యా । చేష్టానిల్పుదురా । ప్రతిలేని గురుబోధ స్థితి జెందు్యట్లనె సం । తతతిరిగి లేనెరుక ॥ గతియిట్టిదని దాని । చేష్ట దెల్పుదురా । శిగ్గడలి యా । చేష్టనిల్పుధురా ॥

౧౭౨. పరిపూర్ణమెరుకలవియని । గురువరుడెరిగించి యెరుక కూటమి మాన్పక । గురువుకు గురు । వెవరనుటకు మరిశిష్యునికింక నోటా । మాటావెళ్ళినా । పోయినయెరుక మళ్ళిమళ్ళినా । గురు శిష్యులనియేటి గురుతెన్నడెరుగాక । నిరతాము వకరీతి నిలచున్న బయలందు ॥ మాటావెళ్ళినా । పోయిన యెరుక మళ్ళిమళ్ళినా ॥

౧౭౩. అందముగా సద్గ్రంథము । చందము వినిపింతుదాన్ని । చదివిన వినినక । ముందుగ బయలెరుకైయే । సందునలే నెరుక లేక। జనవలెసుమ్మీ్మ । అదెయిది । విని చదువునమ్మీ్మ । యెందుకు నీ కింక । యితరశాస్త్రముల జో । లందుగుర్తుండి పోదదిగాన । యీ యెరుక జనవలెసుమ్మి । అదెయిది విని చదుమీ నమ్మీ్మ ॥ *

౧౭౪. అలభద్రాచల మనినబ । యలుగా గుర్తెరుగవలయు। యెరుకను విఘ్నం । దులదోచి గురుని కృపచే । నిలువక విఘ్నాగిరి పోతే । నిశ్చయమదెరా । కృష్ణదాసు । నిశ్చయమదెరా । యిల మీద యెవరైన యీకందార్థములు । లోపలి గూడార్థముదెలియ భ్రమను జెందరువారు । నిశ్చయమదెరా । కృష్ణదాసు నిశ్చయ మిదెరా ॥ * * * * * *

౧౭౫. బరులు నేననక నిండిన దెరిగింపుమదేమొ । బయ లు । యేనారులనుచుక యెరుగునీవెవరు। యీలె నెరుకను। వున్నావు। వుంటె యిదిలేనంచనుకో । నేనో । నినునీ మదినీ లేననుకో । యెరిగి యీలె నెరుక యిట్లాలేకుండితె పరిపూర్ణమొ । దాన్నె పగిది గుర్తెరిగేము । యిదిలేనంచనుకో । నేనోనినునీ । మదిని లేననుకో ॥ * * * * * *

—(హితోపదేశము)—

౧౭౬. మానవుడు చేయబూనిన । దానినిలో తెరిగి ॥ చేయ

దగునని మదిలో । నేనెరిగి నీకు జెప్పితి । పూనుమురుచి బుట్టదేని పోనినీమనుసూ । రుచిబుట్టీతె । పూను నీమనుసూ । నేనేమీ యనబోతె నీకేమి దోచూనో । లేనినిష్ఠూరము లేకుండుటేలెస్స । పోనినీమనుసూ । రుచిబుట్టీతె । పూనునీమనుసూ ॥ *

౧౭౭. హరికర నఖముఖ విదళిత। కరిమస్తక గళితమైన । ఘన మౌక్తికముల్ ॥ దొరికిన నెరుకలు గురిజలె । ధరియింతురు రెంటి విలువా । తమరెరుగక నెకా ॥ అట్లనెబోధ । క్రమమెరుగ కనెకా । పరిపూర్ణ బోధాను నెరిగింపుచుండిన । యెరుకాకె । కొందరు మరి గెరిమార్గాము । తమరెరుగక నెకా । అట్లనెబోధక్రమమెరుగక నెకా॥

౧౭౮. ప్రొద్దున నిద్దుర మేల్కని । వద్దికి యేతెంచిగురుని । వక్రజనితమా । సుద్దులుమ్రొక్కి వినుమయే । ప్రొద్దిదిబహు ముద్దుసుమ్మి । పుట్టీనందులకూ । గురుచరణాము । పట్టీనందులకూ । నిద్రామా భక్తీచే । నీవిట్లూ । జేసీతె । దిద్దితీరిచిబోధ తెరువూ జూపునునీవు । పుట్టీనందులకూ । గురుచరణాము । పట్టీనందులకూ ॥

౧౭౯. నామాట లెస్సవినుమా । సామాన్యంబనుచు జూడ జనదీబోధ । ప్రేమాతిశయమునరగని । వేమారిది గురుని నోట । వినవలెనుమ్మీ । నిత్యము చదువు । కొనవాలెనమ్మీ । నామరూపక్రియ నటనలు గలిగీన । దేమివస్తువాదాన్ని । యెటు నిల్వనివ్వాదు । వినవాలెనుమ్మీ। నిత్యముచదువుకొనవాలెనమ్మీ ॥

౧౮౦. అన్నము దిన్ననుఆకలి । తిన్నగనీరంబుద్రావ తృష్ణ యురోగం । బెన్నగ నౌషధసేవను । జన్నకియంయెరుకనిల్వ జాల దోయన్నా । యీబోధనీ । చెవులాతొ విన్నా । కన్నూలతో జూచి కడముట్ట జదివీన । నిన్నెన్నటికి యెదుట నిలచుండి కను గొన । జాలవో యన్నా । యీబోధనీ చెవులతోవిన్నా ॥ *

౧౮౧. జనన మరణప్రవాహము । నణచునుయీబోధపట్టు డని సాధువులిచ్చిన । నొల్లకుండివారలు । జనినపుడాబోధమీద । జనియించిప్రేమా । వెదకెదరట్టి । జనచేష్టలేమా । యనితోచి నీకు

నేవినజెప్ప వలసె । నీవునుయీబోధను వల్లననకు దొరుకదుమళ్ళి ।
జనియించి ప్రేమా । వెదకెదరట్టి । జనచేష్టలేమా ॥ *

౧౮౨. చక్కెర మెక్కక లోకులు । చక్కెర మాధుర్య మెరుగ । జాలరటువలె౯ । మక్కువతో విని చదువక । చక్కగ గ్రంధార్థ మెరుగ । జాలేర జనులూ। కావుననీవు। చాలించిపనులూ చోక్కామీ గ్రంధాము చూడూమి కొనవేళ్ళ । యిక్కాడితో జన్మా మెత్తావు సరి । తెలియజాలేర జనులూ । కావుననీవు ॥ చాలించిపనులూ ॥ * * * * *

౧౮౩. గూఢార్థ మెరిగి సతతా । రూఢుండై నతడు గ్రం। ధరుచిగొనడుభువి౯ । గాఢతరజ్ఞానంబున । మూఢుండైయున్నవాడు మొదటికె వినడూ ॥ సుజనుల పొడ ముదమొప్పగనడూ । వాడు వీడనరాని వాడె గ్రంధమువినె॥ వాడు నిశ్చయమిట్టి । వార్తలెరుగని వాడు । మొదటికె వినడూ । సుజనులపొడ । ముదమొప్పగనడూ ॥

౧౮౪. తాబేటి తలపుచేతను । తాబేల్పిల్లల క్షుదార్తి । తలగుట తెలియుట । తాబేటి గర్భమందున ॥ తాబేలై పుట్టకున్న తరమా యితరులకూ । సద్గురుబోధ । ట్లరయనితరులకూ । యేబాధ లెరుగాని యీబోధ గలవారి ॥ చేబోధ బడయాక చేకోన దలచీతె తరమా యితరులకూ । సద్గురుబోధ ట్లరయ నితరులకూ ॥ *

౧౮౫. ఈతాపేకును మనుజులు ॥ నూతిదరిం జేరినిల్చి నోటగొలిగిన౯ । యీతేల వచ్చువారికి । చేతులతో నీళ్ళమీద। చేరి యీదకనూ । మునునేర్చిన । వారీదించకనూ । యీతీరుగనె దేశికేంద్రుడు దెల్పాక । చాతుర్యమునబోధ సాధించనయ్యాన । చేరియీదకనూ। మునునేర్చిన। వారిదించకనూ ॥

౧౮౬. ప్రవిమల చిత్తుడు శిష్యుడు । సవినయముగ దేశిక పకు శరణాగతుడై । త్రివిద ప్రపాదములగొని భవనాశస్థితులులేని పద్ధాతి విని౯ । తిరిగిరాని పద్ధాతి గని౯ । భువిలో వానిసాటి బోల్ప నెవ్వారులేరు । అవిరాళ భక్తిసి వారీతి నుండేపి పద్ధాతి విని

నర | తిరిగిరాని పద్ధాతి గనినర ॥ * * *

౧౮౭. ఉపనయముగానిదె తా | నుపనయనము మీాది చదువు | నూహాను గొనినర | విపరీత మగును దానను | చపలుడు బ్రాహ్మణుడుగాడు | చర్చించిచూడా | శూద్రుడువాని యర్చించరేడా | ఉపమూచే బోధట్ల ఊహించి నిక్కోటి కపటాచిత్తుడు సాదు గణముతో సమమానె | చర్చించి చూడా | శూద్రుడువాన్ని యర్చించరేడా ॥ * * * *

౧౮౮. మంత్రముచే సంతెట్లగు | తంత్రము లేకున్నకాదు | తంత్రము చేతర | మంత్రములేకను వడుగిల | మంత్రము తంత్రంబు రెండు | మరిగూడుకోనీ | కార్యములన్ని జరిగించుపూనీ | మంత్రతంత్రములాలో మర్మాము గురుడెరుగ | మంత్రతంత్రములాలో మరుగెరుగు గురునీచే | మరిగూడుకోనీ | కార్యములన్ని జరిగించుపూనీ ॥ * * * * * *

౧౮౯. సకల జనుల సమ్మతిగా | నొకరైనను నడువలేరు నుర్వీస్థలిపై | మకరాంక జనని జనకా | ద్యకలంకుళలోను నేనీవననేమి గణనా | బోధందితర | జనులేమి గణనా | వికలామానసుడవై వెతనొంద బోకు నీవకుటిల భక్తుడవని | తెల్పితీ బోధ | ననేమి గణనా | బోదందితర జనులేమిగణనా ॥ * *

౧౯౦. బలదన విద్యలు దుష్టుల | కిలగలిగిన నొరుల నొంతురీర్ష్యమునర | బలదన విద్యలు శిష్టుల కిలగలిగిన నొరులబ్రోతు | రెంతో మోదమునా | నీవిరెంట నెరిగి మోదమునా | కలలోననైన దుష్టుల చెంతజేరాకు మెలమి శిష్టులచెంత కలనైన వదలాకు యెంతో మోదమునా | నీవిరెంటి నెరిగి మోదమునా ॥ *

౧౯౧. అందమగు స్వాతివర్షపు | బిందువు లెందెందు బడునొ పృధివినిత | ద్వందువులు పాదివశమున | జెందునుతగు నామరూప చేష్టాదికమునూ | అట్లనె నీవు | జెందె విన్నియునూ | మందితో జతగూడి మాట్లాడినంతలో | అందూకె సహవాస మర

యూము తగుదాన్ని చేష్టాదికమునూ । అట్లనేనీవు । జెండె విన్ని యునూ ॥ * * * * * *

౧౯౨. జారులకు లోకులందరు । జారులవలె తోచబడుట సహజ గుణంబౌ । చోరులకు సకల జనములు । చోరకులని మదికి । దోచు చునికి సహజమురా । అట్లనె । దుష్టాత్మునికి సహజమురా । పారాము లేని సం । సారాబ్ధి దాటించు వారిని తమవంటి వారిగ గనుటట్టి । వునికి సహజమురా । అట్లనె దుష్టాత్మునికి సహజ మురా ॥ * * * * * *

౧౯౩. గురుడు నరుడనుచు దలచిన । గురు మంత్రిము మర చియున్న గురుపుత్రుల నా । దరణ యొనర్చక యుండిన । గురువును విడనాడి రెండో । గురుని జేరిననూ । సద్గురుబోధ । నెరిగి దూరి ననూ । యెరుక మహాత్యము యెరిగిన యిటువంటి । నరునాకు దప్పాదు నరకాము నిజమింకో । గురుని జేరిననూ । సద్గురు బోధ । నెరిగి దూరిననూ ॥ * * * * *

౧౯౪. మలయాద్రి చెంత చెంచుల । కిల చందన । భూరు హాములె యింధనమట మి । క్కిలి గలుగబట్టి యట్లనె । చులుకన సుమి యింటగలుగు । సూరిభూషణుడూ । బహు మాన్యుడూ ॥ దూరస్తుడెపుడూ । తెలియాని వారికి తెలిసేది కఠినాము తెలిపిచె దెలసీతె తెలియా జేసును బోధ । సూరిభూషణుడూ । బహు మా న్యుడు । దూరస్తు డెపుడూ ॥ * * * *

౧౯౫. చూచిమది దెలసి శిష్యుని । యాశయమును తగిన బోధ నతనికి దెలియగ । జేసి ముదమంద జేసెటి । దేశికుడే ముఖ్యు డనుచూ । తెలుసుకో వోయీ । కనియత గాన్ని । కలుసుకో వోయీ । చేసి నీదయతో నీయాశ సంపూర్తిట్లు । వ్రాసై తె వేసుకొ చూచేవు తార్యాణ । తెలుసుకో వోయీ । కనియత గాన్ని । కలుసుకో వోయీ ॥ * * * *

౧౯౬. తనభార్య రూపు రేఖలు । తనపుత్రుల సద్గుణములు తన సంపదయుగ । తనపెరటి మందుచెట్టులు । తనగ్రామపు సాదు

జనులు । తనకు మెప్పోనా । యీ యిలలో యెం । తటి వారికై
నా । వినలేదె నీవాహల్యను జూచిమోహించె । ఘనవాహనుండు
చక్కని భార్యగలిగుండి । తనకుమెప్పోనా । యీ యిలలో యెం ।
తటి వారికైనా ॥ * * * * *

౧౯౭. విననేర్చి చెప్పనేర్చిన । మనుజులకే దీనిలోని మర్మ
ముదెలసురా । వినజెప్ప నేరకుండిన । మనుజులు యీబోధలోని ।
మర్మామెరిగేరా । దీనందుండే । ధర్మామెరిగేరా । జనులె కొబ్బ
రికాయ తిననేర్పు గలవారు । తిననేర్చునా కోతి । తనకా కాయ
బ్బీన । మర్మామెరిగేరా । దీనందుండె । దర్మ మెరిగేరా ॥ *

౧౯౮. నేనెంత లెస్స జదివిన । దీనిని దెలియంగ గలరె
దేశిక వర్యుల । పూనిసేవించ కుండిన । మానవులది యెట్లనన్నా
మరి వినవోయీ । నామాటందు । మనుసుంచ వోయీ । వాన
కాలములోని వర్షాము వొకబిందు । వైన మిట్టను నిల్వ । దది నిశ్చ
యమెకద । మరివినవోయీ । నామాటందు మనుసుంచవోయీ॥ *

౧౯౯. రతికొరకు గాదె సతిపతి । కతిహితముతి సేవజేయు
నటువలె బోధ । స్థితినీకు కుదురుటకు । సమ్మతితో గురుసేవ జేయు
మా । నీతివంతా । అభిమానాము । పోని నీదంతా । అతనీకి
దయవస్తె ఆరనిమిషమున బోధ । స్థితినీకు కుదిరించు సిగ్గు । విడచి
కొల్వుమా । నీతివంతా । అభిమానాము పోని నీదంతా ॥ *

౨౦౦. పెత్తనమున యేనుంగిల । చెత్తను దినవలసె చీమ
చిన్నతనమునే । హత్తుకొని తినును చక్కెర । యిత్తరి యీరెం
ట్లోనీకు । యిష్టమేదైతె । చేకొనుమదె । స్వష్టామిదైతే । పెత్తన
మున చేటు పెంపొందు చుండగాను । చిత్తాములో దెలియ । చిన్న
తనమెమేలు । యిష్టమేదైతే । చేకొనుమదె । స్వష్టమిదైతే ॥ *

౨౦౧. ఇవి వినుమని నను సుజనులు । చెవియొగ్గెద రివియు
సృష్టుజేసి కృతికిబల్ । చవిబుట్టింతు రదెట్లన । శివుడు కళానిధిని
చక్క । జేసెనలేదా । నీనుదిశంకా । బాసేనలేదా । అవనీలో
శ్రీరామడవగుణి నాహల్య । నెవకేమియన । కుండ । నవరించి

సుగుణీగ । జేసేన లేదా । నీమది శంకా । బాసేనలేదా ॥ *

౨౦౨. పుట్టింట బిడ్డ బహుగా । దిట్టైయుండినను యెవరు । దిట్టరు భువిలో । పుట్టింటి వారుకోడలు । దిట్టైనను అత్తవారు । దిట్టేరు సుమ్మీ । చేతులకొద్ది । కొట్టేరు సుమ్మీ । అట్టుంబలెనె బహు దిట్టైన శిష్యుని । తిట్టాడు గురుమూర్తి । వట్టివారుజూస్తె తిట్టేరు సుమ్మీ । చేతుల కొద్ది । గొట్టేరు సుమ్మీ ॥ *

౨౦౩. అందముగ ఘనులు మెచ్చెద । రెందుకు మెచ్చెదరు దీన్ని యితర జనంబుల్ । చందురుడుదయమందిన । సింధువు చెలరేగినట్లు । చెలగూనె చలూరా । కోనేలూరా నూ । తులు భావులేలూరా । మందయానల పొందు మగవారె నుతిజేతు । రెందూకు నుతిజేతురిల షండపురుషూలు । చెలగూనెచలూరా । కోనేలూరా నూ । తులు భావులేలూరా ॥ * *

౨౦౪. కాకంబులు సంపూర్ణ । తటాకస్థ జలంబు లెట్లు తాగక తృషచే । గైకొనునో కుంభజలమ । ట్లీకలయుగమందు । దుష్టులింపుమీరగనూ । విల్వారుబోధ । కంపూబారిననూ । మీకు దీనికె లంకె మాకేలయిట్టి । చికాకు కొక్కోకమైతె గైకొందు మందూకు । యింపుమీరగనూ । నిల్వారుబోధ । కంపు బారిననూ ॥ * * * * * *

౨౦౫. కుచ్చితమతి యగు పురుషుని । చెచ్చెర వినుమనుచు జదువ శిష్టులవలె తా । ముచ్చట పాటుగ వినడివి । కుచ్చుల కుళ్లీ యికుక్క । కూనకెందుకురా । పిడుదుకు దుగ్ధ । పానమెందుకురా । హెచ్చైన ముత్యాలు పచ్చాల పతకాము । గృచ్చి పేరుగ జేసి తెచ్చి వేశితె కోతి । కూన కెందుకురా పిడుదుకు దుగ్ధపానమెం దుకురా ॥ * * * * * *

౨౦౬. అక్షయబోధస్థితిగల లక్షణవేత్తలకు మెప్పు లైన కృతులలో । కక్షకు తప్పులు కుమతి । పరీక్షింపుచునుండు నెన్నో ।

రీతూలవినుమీ । తద్భావమీ । రీతీదెకనుమీ । మక్షికమెప్పుడు మానిసుగంధాదు లీక్షించు వ్రణము ప్రీత్యకుమెకద । యెన్నో రీతుల వినుమీ । తద్భావమీరీతిగనుమీ ॥ * *

౨౦౭. రమ్మని పిలువనిదే । పద్యమ్ములు । జదువంగవచ్చి యతినిందించుర । సమ్మతిగాక కుమతివిని । యిమ్మహియదు యెట్ల నన్న । నిట్లానెవినుమీ । వానిబుధ్యాదట్లానె కనుమీ । బొమ్మ లాటలాడిచ్చు బొమ్మతానొకటిఛీ । పామ్మానియునినాహాస్యమ్మొ నర్చుదెపోక నిట్లానె వినుమీ । వానిబుధ్యా దట్లానెకనుమీ ॥

౨౦౮. వటియించిన చన్నులుగల । కుటిలాలకి నిందజేయు గుత్తపురవికెర । యెటువలె తనతప్పెరుగక । నటువలె గ్రంధమును మెచ్చు । జతిదుర్జనుండూ । లేనిదెతప్పు । వెతుకుచూనుండూ । యిటువంటిబోధనే నెరిగెదెట్లనుకోక । కటువాక్యములుబల్కి ఘనుల గాసిలజేయు । నతిదుర్జనుండూ । లేనిదెతప్పు వెతుకూచునుండూ ॥

—(గురుకృప)—

౨౦౯. అపరోక్షుమానె మనుజుల । కుపరోక్షుంబైనబయిలు గురుకృలేకర । అపరోక్షుమాను మనుజుల । కుపరోక్షుంబైన బయలు గురుకృపగలుగా । కీలిదెలేని । యెరుకాతా తోలుగా । విప రీతమాబుద్ధి విడిచి నీవెప్పూడు । ఉపచారములుచేయు చుండూము గురునీకి । గురుకృపగలుగా । కీలిదెలేని యెరుకతా తోలుగా ॥

౨౧౦. యెరుగననేటిది యెరుకె । యెరుగుదునని తనను పరుల నెరిగేదెరుకే । యెరుగ నెరుంగుదు ననుదా । న్నెరుగుచు నుండేటిదెరుకే । నిరుపామబుద్ధీ । నీవెరుగిదీ నిగమప్రసిద్ధీ । గురు మంత్రమనియేటి గృద్దాలి తోటియీ । యెరుకాకూకుడు వేరు । నెరిగి త్రవ్వితెచాలు । నిరుపామబుద్ధీ । నీవెరుగిది । నిగమప్రసిద్ధీ ॥ *

౨౧౧. ఎరుకేకోశముతైదెరు । గెరుకేభూతముల నెరుగు నెరుగును సర్వం । బెరుకే యెరుక నెరుంగును । యెరుకను గుర్తెరుగ వేరె । యెరుకవున్నాదా । వున్నదంటే । నరకామెకాదా । నిరతాము

గురుసేవ పరతంత్రులగుచు । తత్కరుణాకు పాత్రులైరి । యెరుకమాలినవారి కెరుకావున్నాదా । వున్నదంటె । నరకామెకాదా ॥

౨౧౨. గురుమంత్రముచే నిలువని । యెరుకను పరిపూర్ణమనుచు నెరిగినిరతముగా । యెరుకై యుండినవారల । తెరువికనీకేల వట్టి దీజోలిమానూ । యెరుకలేని । యాజోలిబూనూ । గురునిచే పరిపూర్ణ మరసియీ తెలసీన । యెరుక నెన్నటికినీ వెరుగాకు మిది వట్టి । దీజోలి మానూ । యెరుకలేని యాజోలిబూనూ ॥ *

౨౧౩. గురుతను కలలోనారీ । నరులూరికెవచ్చిపొంది నయముగ సుతులం వరకన్నియలను గాంచియు । గురువరుచే మేలుకొంటె । గురుతుండదన్నా । ఆపైమాట । నెరిగెదేదన్నా । యెరుకొక్కటుంటెనే యేర్పాటులుండూను । యెరుకొక్కటేగితె యేర్పాటు జేసేటి । గురుతుండదన్నా । ఆపైమాట నెరిగెదేదన్నా ॥

౨౧౪. నినునను నివుకలగాంతువు । నినునను కలలోన గాంతు । నేనొకవేళ్ళగా । నినునను నివు నేననునిను । గనుగొనగాగలమె । మేలు కనినామీాదటనూ । గురుబోధట్లా । వినినమీాదటనూ । మునుపూ గలిగినయెరుక మొదటికె నిలువాదు। నినునన్ను నేనన్ను నినునీవెరుగుటమెట్లు । కనినామీాదటనూ । గురుబోధట్ల వినినమీాదటనూ ॥ * * * * *

౨౧౫. లేదులేదనుచు యెందరు । వాదించిన లేకపోదు పరిపూర్ణముదా । పోదుపోదనుచు నిల్పిన । పోదని యనుకోకు। యెరుక పోనెపోచుందీ । గట్టిగలేచి । పోనెపోచుందీ । వాదభేదములేనివారి చెయెరుకాది । పాదూపెకిలించేటి పద్ధాతి నెరిగితే । పోనెపోచుందీ గట్టిగలేచి । పోనెపోచుందీ ॥ * * * *

౨౧౬. మేనెరుకల రెంట్లోనొక । దానిని యెడబాసిచేయ తరమాపనులగా । మెనికి యెరుకకు గావున । మేనన యెరుకెరుక యనిన । మేనాని యెరుగూ । యీారెంచ్చి । నివు నేనానియెరుగూ యెరిగి వీట్లతోబయలు నెరిగి మేనెరుకాల । తిరిగిచూడకుచూస్తె

గురుని పాదములాన । మేనాని యెరుగూ । యీరెంట్ని । నీవు నేనాని యెరుగూ ॥ * * * * *

౨౧౭. మరుపు సుషుప్తియు మూర్ఛయు । మరణంబుసమాదియనుచు మానవులెరుకన్ । దొరిగిన నారునిశరీరము । నెరిగెద రానరుడు । మేను నెరుగాదోయన్నా । తననైనతా । నెరుగడో యన్నా । యెరుకుండితేయేమి తిరిగిపుట్టుచునుండు । తిరిగి పుట్టడు వాడె । గురుబోధ గలిగితే । యెరుగడోయన్నా । తననైనతా నెరుగడోయన్నా ॥ * * * * *

౨౧౮. పరిపూర్ణమెరుకలివియని । యెరుగని బయలందులేని యెరుకతనకుదా । నరుదెంచిట గురుశిష్యుల । తెరగునమాట్లాడి రెంట్ని । దెలసితాజనునూ । ఆపైమాటా । పలికెదేదికనూ । అరమరలేకనే నెరించినట్టియీ । గురుబోధ పాత్రూల నెరుగాక తెలిపేవు । తెలిసితాజనునూ । ఆపైమాట । పలికెదేదికనూ ॥ *

౨౧౯. స్థిరమగు పరిపూర్ణమున । స్థిరమగు యీ యెరుక నెరుక దెలియు జగములన్ । యెరిగిన దెరుకేకద స । ద్గురుకృపచే యెరుకబోతే । గురుశిష్యులేరీ । నోరెత్తాక । మరివినరోరీ । గురుని పాదములాన గురుతు లేనటువంటి । పరిపూర్ణ మొకటుండు పలుకరాదట్లుంటె । గురుశిష్యులేరీ । నోరెత్తాక । మరివినరోరీ । *

—[గురునిర్ణయము)—

౨౨౦. బయలెరుకలు శిష్యునకున్ । దయతో గురు డెరుకజేసి తరువాతనుసం । దియమేమి లేకయెరుకన్ । నయమున విడిపించుగురుడూ । నయశాలిగాదా । నీమదికిది । నాపెనలేదా । భయభక్తి । గురుసార్వభౌమూనిసేవ । నిశ్చయమూగ జేసితే జయమందెదవు గురుడు । నయశాలిగాదా । నీమదికిది నాపెనలేదా ॥

౨౨౧. పదిరెండక్షరములుగల సదమల మంత్రార్థమెరిగి । సద్గురుకృపచే । పదియారక్షరములుగల । యదియెట్టిదో తెలిశెనేని । యతడె సద్గురుడూ । యివి రెండెరుగ । నతడేడిగురుడూ । మొదటి

దిపరిపూర్ణమును దెల్పు నెరుకాను । తదనంతరపుది బోధనుజేయు నివిదెలిసి । నతడే సద్గురుడూ । యివిరెండెరుగ । నతడేడి గురుడూ॥

౨౨౨. పరిపూర్ణ మిదుగోయిదుగో । యెరుకను చూపించి లేని । యెరుకనులేదం । చెరిగించిన గురుడేసరి । యెరుకను నిల్పేటి గురుడు । యెందుకోయన్నా । తద్బోధ నీకెందుకోయన్నా । శరణన్నవారి మస్తకమందుచైబెట్టి । తిరమూగ యెరుకానుతీసివెయ్యని వాఁడు । యెందుకోయన్నా । తద్బోధ నీకెందుకోయన్నా ॥ *

౨౨౩. యెరుకభ్రమగల్గు శిష్యుని । పరితాపము మాన్పినట్టి పండితుడెతడో । గురుడతడే కాని గురుపులె । గురుపులమని । పొట్టకొరకు । గొలిగెవారెల్లా । వారికీబోధ । తెలియూటకల్లా । పరిపూర్ణమునులేని యెరుకనేర్పడజెప్పి । యెరుకాను విడిపించ నెరుగాక । గురుపులై । గొలిగెవారెల్లా । వారికీబోధ । తెలియుట కల్లా ॥

—(శిశ్రూష విధానము.)—

౨౨౪. గురుశిశ్రూష నొనర్చుట । నెరిగించెద నెట్లననినయేర్పడ వినుమా । నరులిష్టదైవములకుఁ । పరిచర్య యొనర్చునట్లు । భక్తితోడుతనూ । గురుమూర్తిక । త్యక్తితోడుతనూ । నిరతామరమరలేక నీవు సల్పితివేని । గురుబోధమరుగు । సద్గురునీ । చెదెలిసేవు । భక్తితోడుతనూ ॥ గురుమూర్తిక । త్యక్తితోడుతనూ ॥

—(గురుమంత్రనిర్ణయము)—

౨౨౫. మరుపుసుషుప్తి మరణముల్ । పరిపూర్ణంబునకుసాటి పరచి యెరుకకుఁ । మరియాది మేలుకపుట్టువు । నిరుదెరగుల నెరిగి యెరుక । నెగరజిమ్మోయీ । ఆపైనుండె । దెరిగెదెట్లోయీ । గురుమంత్రమిదెనుమ్మి మరువాక యేపొద్దు । స్మరణజేసితివేని । తిరిగిపుట్టవునీవీ । నెగరజిమ్మోయీ । ఆపైనుండెదెరిగెడెట్లోయీ॥

౨౨౬. ఆమంత్రయుగము దెల్పెద । నేమముతో దలుపుముత్తదీబట్టబయల్ । యేమీలేదని పలికిన । యీమంత్రమె ద్వాదశాతు । రింకోటీ వినుమీ । యెప్పుడునోట యివి మరువకనుమీ

యీ మూలములేని గురుతెరిగె శరీరాము । యేమిలేదనియంటె ।
యిదెషోడశాపూరి। యింకోటి వినుమీ। యెప్పుడునోట యిదిమరువ
కనుమీ ॥ * * * * * *

—(గురుమంత్రార్థము)—

౨౨౭. తొలుమంత్ర పర్థమెక్కడ । కలదోయని వెదుక
నేల కలదంతటయా । వలిమంత్ర పర్థమెక్కడ । కలదోయని చూడ
నేల । కాదాచూచేదీ । వినేది యనేది తినేది । అలతొలుతదాన్ని
నీవవలోకనముజేసి । కలకాల మెరుకాలు గలదాన్ని విడువెరుక ।
గాదా చూచేదీ । వినేదీ యనేది తినేదీ ॥ * *

—(గురుమంత్రజపము.)—

౨౨౮. రానిది పోనిది బయలని ॥ లేనిది యీయెరుక య
నుచు లెస్సగ దృఢమా । దానుక నీవీమంత్రము । మానక జపి
యింపుచుండు । మానీతిశాలీ । లేనిదిలేదు । మరువాకీజోలీ। లేనిది
లేదాని పూని నిశ్చయమైతే । తానొక్కటుండును గాని యెట్లన
విను । మానీతిశాలీ । లేనిదిలేదు । మరువాకీజోలీ ॥

—(మంత్రరహిత నిర్ణయము.)—

౨౨౯. ఇదిదప్ప యేమిలేదని । మొదటిది మొరబెట్టుచుం
డు ముదమునవినుమా। యిదియేమిలేదు పొమ్మని। వదలక రెండొది
లెస్స । వదరూచుండునురా । బయలెరుకాల నిదినిశ్చయమురా ।
అదిగానని రెంటి నరసి నీవిప్పూడు । విదితాముగా రెంట్ని । విడరా
మంత్రములిట్లు । వదరూచుండునురా । బయలెరుకాల । యిదినిశ్చ
యమురా ॥ * * * * *

—(బోధ మననవిధానము.)—

౨౩౦. ఉన్నది పరిపూర్ణములేం । దెన్నటికీ యెరుకయనుచు
నిదిదృఢమౌదా । కెన్నుము నేబోధించిన । తిన్నని యీబోధ ।
శిష్య తిలకా మరువకుమీ । సుజనులమోల । పలుకావెరువకుమీ।

నిన్నుకుమతులు వచ్చి నీలో తడిగితెవారికెన్ని । విధములనీ । వెరి గింప కిదిశిష్య తిలకా మరువకుమీ । సుజనులమ్రోల । పలుకా వెరువకుమీ ॥ * * * * *

—(పలనిర్ణయము)—

౨౩౧. పరిపూర్ణ బోధ నెరిగిన । గురువరుచే బోధగొన్న । గొప్పఫలంబా । పరిపూర్ణ బోధనెరుగని । గురువరుచే బోధగొన్న । గొప్పఫలమానా । అదియట్లన్న కూడి రతిలోనా । పురుషూని చేసంతు ఫోలతి బడయును బడయ । తరమానవారికె । తమవంటి వారిచె । గొప్పఫలమానా । అదియెట్లన్న । కూడిరతిలోనా ॥ *

—(పూర్ణ గురువుయొక్క అవసరము)—

౨౩౨. పరిపూర్ణ బోధనెరుగని । గురుశిష్యులు బోధకొరకు కొరపనిబడుర । గురువర్యునొకని మరలను । పూరువరమున బుట్టి నట్టి యాశిఖండికినీ । భార్యైనట్టి । యబల డంద్రికినీ । వారుల నిద్దరిని దేవలెనీ । యల్లుడునేను । వరియింతుమని చెప్ప । వనిత నంపినయట్ల । యాశిఖండికినీ । భార్యైనట్టి । యబలాతంద్రికినీ ॥

—(గురుకృపా విశేషము.)—

౨౩౩. గురుమూర్తి కెదుర హంకృతి । దొరకొన్నను దొంగ త్రోన ద్రొక్కిన చెవులర । గురునింద వినిన జేసిన । నరునకు పరి పూర్ణబోధ । నలవీయె తెలియా । కూడదువాన్ని । తెలియాక కలియా ॥ గురుడు దెల్పని పుస్తకరీతిచేపూర్ణ । మరసీతి ఘనియెం తో మురసీన యీబోధ । నలవీయె తెలియా । కూడదువాన్ని తెలియాక కలియా ॥ * * * * *

౨౩౪. జనులందరు గురుబోధను । గని రాజనులందు నేను గలి యుకయున్నర । ననుమన్నింతురె వారని ॥ మనమున దలపోస్తె బోధ మర్మామబ్బినా । అబ్బినవారి । ధర్మామబ్బినా । జనన మర ణము లేని ఘనమైన త్రోవనే । గననైతి ననుబోధ గనకున్న యీ బోధ । మర్మామబ్బినా । అబ్బినవారి । ధర్మామబ్బినా ॥ *

౨౩౫. మంతనమున గురుబోధను । యెంతో వింతనుచు నమ్మితింతేకద । యేవింతలు గనరావనిభా । వంతము నొందేటి వాని । బ్రతుకెంతకంతే । చింతలులేని । గతిగానడింతే । అంత కంతపువాని కతిచాదస్తమెకాని । సంతకూటముతోటి సంభాషించువాని । బ్రతుకెంతకంతే । చింతలులేని గతిగానడింతే ॥ *

—(గురుకృపా విహీనుల అనధికారత్వము)—

౨౩౬. ఏపురుషుడు గురువర్యుని । శ్రీపాదము బట్టలేదో । నేలుగనాతం ! డిపుస్తకమునుజూచిన । యేపట్టున నిలువకేగు। నిది నిజమయ్యా । నరులార మీ । మదిదెలియరయ్యా । యీపరమ గోప్యము యెవరెరుగరోయయ్య । నాపలుకు మదిలోన నాటిన వారికే ॥ యిదినిజమయ్యా । నరులార । మీమదిదెలియరయ్యా ॥

—(గురువాజ్ఞాను వర్తన)—

౨౩౭. పరిపూర్ణము నెరుకనునే । నెరిగించితి నీవురెంటి నెరిగితివిగదా । యెరుకను గురుదక్షిణగా । మరివేగిర మివ్వనట్టి । మాటలేమిటికీ । యెరుకతోయింక । కూటమేమిటికి। పరులునేనని యేటి భావమభావమై । నిరతాము వొకరీతి నిలచుండు మికవట్టి మాటలేమిటికీ । యెరుకతోయింక కూటమేమిటికి ॥ * *

౨౩౮. నేమొదట నిన్నుగనుగొని । యేముక్కలు నీదు చెవులో నిమిడిస్తినో । నీవాముక్కల మూడింటిని । యేమాత్రము మరువకుండ । యీబోధనిస్తే । అంతకెయింత । గాబోధజేస్తే । ప్రేమతోజదువు మిదేమార చెప్పెదు । కామితార్థమునిచ్చు । పోమీ యింటికి । దీవించిబోధనిస్తే । అంతకెయింత । గాబోధజేస్తే ॥ *

౨౩౯ జతనముగ దాచి చదువుము । రతనంబుల హారమి దియు । రసికులగళమా యతనము దీనికినేబహు । యతనము గావించి తెచ్చి । యిస్తిరనేడూ । బోధకుబందో । బస్తారచూడూ । రత నాలెట్లవురాళ్ళు । రతనాలంచనియంబె । రతనాలే పద్యాలే రసికు లెరిగెద రివీసీ । కిస్తిరనేడూ । బోధకు బందోబస్తార చూడూ ॥

౨౮౦. నన్నాశ్రయించినావని । యన్నా యీబోధనీకు । ఆతుకుటకొరకై । యెన్నోయుక్తుల జెప్పితి । విన్నావాడిన్నినీవు । విడువకెప్పటికీ ॥ నాయాజ్ఞాను । గడువకెప్పటికీ । నన్నునీవు నిన్ను నేగన్నా వేళ్ళట్టిదో । నన్నునీవు విడలేవు । నిన్ను నే విడలేను । విడువకెప్పటికీ । నాయాజ్ఞాను గడువ కెప్పటికీ ॥ * *

౨౮౧. నీమానసమున సంశయ । మేమాత్రము నిల్పబోకు । మికనాతోడే । నామాట నిశ్చయమునే । నేమాత్రము దాచలేదు । నీతోడుసుమ్మీ । యింతకుమిక్కి । లికలేదులెమ్మీ । నామీద తలపుంచు ననుమరువకిక నేను । నీమీద దయవుంతు నిజమిందుకిదె వొట్టు । నీతోడు సుమ్మీ । యింతకుమిక్కి లికలేదులెమ్మీ ॥

౨౮౨. నీగురుబోధను నీచె । బాగుగ వినినిండజేయు భ్రష్టులమాటల్ । లోగొని విడిచేవిది । నీకెగురుడీలాటి బోధ । నెరిగించడోయీ । యెరుకలోదె యెరిగించునోయీ ॥ అగురుబోధల నన్ని నే దెలసుండి । నాగురుబోధ । నేనయముగ నీకిస్తి । యెరిగించడోయీ । యెరుకలోదె యెరుగించునోయీ ॥ * * *

౨౮౩. నిక్కముగ బీరపీచుల చిక్కుసుమీ విచ్చరాదు ఛీ యీ యెరుకకై । మక్కువ నేబోధించిన చక్కని బోధాగ్ని చేత । సాధించుపోరా ॥ విచ్చేచింత । చాలించుకోరా । చొక్కామాయీ బోధ । కెక్కడ యీడౌను । తక్కిన బోధల । దిక్కుచూడకదీని । సాధించుపోరా । విచ్చేచింత చాలించుకోరా ॥ * *

౨౮౪. పెద్దల నిందయొనర్చకు । పెద్దల సేవించురోరకు పిరిదివియకుమే । పెద్దలతో వాదించకు । పెద్దలు జెప్పేటిసుద్ది । పెడచెవుల వినకూ । పెద్దలు నడిచె । నడక నేమనకూ । పెద్దలకన్న నే పెద్దనంచనుకోకు । పెద్దల గనుగొన్న ప్రియముతో మ్రొక్కుము । పెడచెవుల వినకూ । పెద్దలు నడిచె । నడక నేమనకూ ॥ *

౨౮౫. తనకు శరణన్నవారల మనుసెట్టిదో । తరచిచూచి మరితెల్పదగుక్ । వినువారికి తగినట్టిది । యనిరిట్లు మహానుభావు ।

లతిచాతుర్యమునా । వినికని నీమను సతిచాతుర్యమునా । ఘనమైన యీబోధ । కరుణో స్తిదీన్ని । వచ్చినదాక । నిదురవచ్చినదాక । మరువాకు । మతిచాతుర్యమునా । వినికనినీ । మనసతి చాతుర్యమునా ॥ * * * * * *

౨౮౬. చెప్పదగు గురుడు బోధను । చెప్పినపని జేసెనేని । శిష్యాగ్రణికిఁ ॥ చెప్పదగదు చెప్పిన పని । తప్పని వాదించెనేని దయదల్చిబోధా । యిద్దరికుండ దగునిట్టి మేధ । చెప్పిముందుగబోధ చెప్పండి పనులన్న । చెప్పగూడదువాన్ని తిప్పాల బెట్టాక । దయదల్చి బోధ । యిద్దరికుండ దగునిట్టిమేధా ॥ * *

౨౮౭. నాలుగు శుశ్రూషణములు । లోలతగావించుకొనుచు లోకాతీతం । బాలోకించి గురునిచే । యీలోక ముజోలివిడువు । మింతేచాలన్నా । నీతోగూడ । యిదిమరువకన్నా । కీలు దెలియని చదువు చాలాజదివెందుకు । చాలించి నీవిట్టి ॥ కీలు దెలిసితివేని ॥ యింతేచాలన్నా । నీతోగూడ యిదిమరువకన్నా ॥ *

౨౮౮. గురుసూచనైన నరులను । మరిమరి వినుమనుచు జదువు మాపద్యములఁ ॥ గురుసూచన యెరుగనియా । నరులను వినుమనుచుజదువ । నగుబాటవు గదరా । అదియెట్లన్న యిదుగో నేదెల్పెదరా । పురుషాసంగతిలేని । పాలతి కొక్కోకశాస్త్ర । మరసిమెచ్చునెదాన్ని । యతిప్రౌఢసతివలె । నగుబాటవుగదరా । అదియెట్లన్న । యిదుగోనేదెల్పెదరా ॥ * * *

౨౮౯. యెవరుంటె యేమిభయమురా । నవరింతురు తప్పులుంటె సాధులువిన్నఁ । సవరించ నివ్వమిదివిని । యువనీతులు నిందజేస్తె । అయ్యేదేమోయీ । అందులోమనది పొయ్యేదేమోయీ । భవనాశస్థితిలేని పద్ధాలి యీబోధ । చౌరంగవినిపించు చాటేల మాటేల । అయ్యేదేమోయీ । అందులోమనది । పొయ్యేదేమోయీ ॥ * * * * *

౨౯౦. నాబుద్ధికి సరిపడ్డది । నీబుద్దేకానియున్ని నేర్పులగనినఁ । చీబద్దుల యీబుద్దులు । నాబుద్ధికి మెప్పురావు నాతండ్రి

వినరా । శాబాసు నిన్నే తండ్రిగనెరా ॥ యీబుద్ధి నికమాన కేబుద్ధి
బూనాకు । యేబుద్ధి బూనీన । నీబుద్ధి చెడిపోవు । నాతండ్రి వినరా।
శాబాసు నిన్నే తండ్రిగనరా ॥ * * * *

౨౫౧. కొట్టితి తిట్టితి శ్రమలన్ । బెట్టితి నీమనవి చెవునం
బెట్టకపెడచా । బెట్టితి మొట్టితి వెడలన్ । గొట్టితి నీమనసుదెలియు
కోపాము లేకా । సరెతెలిసెనీ వోపికపోకా । పట్టుమిచ్చెద యింక
నష్టేమి యనిదయ । బుట్టియిచ్చితిబోధ । గట్టివాడవురోరీ । కోపా
ములేకా । సరెతెలిసెసి । వోపికపోకా ॥ * *

౨౫౨. నీవెంత కొట్టితిట్టిన ॥ నేవిడిచెవాడగాను నీచరణం
బుల్ । చావైన పెండ్లియైనను । నేవిడువ నటంటి వట్టి నిజభక్తుడ
వెరా । నేగనుగొంటి । నీనిష్టనౌరా । కావున నీకిట్టి ఘనమైన
యీబోధ । వేవేగ దయజేస్తి । నీవిదివిడువాకు । నిజభక్తుడవెరా ।
నేగనుగొంటి నీనిష్టనౌరా ॥ * * * *

౨౫౩. నానోటి మాటవెంబడి । తానెప్పుడు సంచరించె తగ
నీచిత్తం । బేనదిగనిర్మి యీబోధ । నిదానమునీకిస్తి దీన్ని ।దాచుకో
సుమ్మీ । నిత్యము నీవు చూచుకొనమ్మీ । యేనరుడైననిన్నీబోధ
నడిగితే । వానిమనసరయాక వానీకి జూపేవు । దాచుకోసుమ్మీ ।
నిత్యమునీవు । చూచుకోనమ్మీ ॥ * * *

—(దృష్టదార్ష్టాంతములు.)—

౨౫౪. దృష్టాంత మెరుక కేదని । యోష్టము గదిలించగానె
యొరులు కలనుచున్ । దార్ష్టాంత మడుగబోధకు। స్వష్టముగాకప్పూ
రము । దీపము జూపవోయీ । యీయుక్తిలో । పము జేయకోయీ
తుష్టినొందెదరిట్లు దోచిచెప్పితివేని । శ్రేష్ఠామా యీబోధ చేకొన్న
వారు దీపముజూపవోయీ । యీ యుక్తిలోపము జేయకోయీ ॥

—(నిజశిష్య నిర్ణయము)—

౨౫౫, జలమునెడబాయనొల్లని । జలచరముల రీవిబూని ।
సచ్ఛిష్యుడు । ప్రాజ్ఞజలజంబను పీఠముపై । నిలిపితరముమాని । గురు

వూనేకొల్చుసుమ్మీ । తదూక్తుల । నేతల్చునమ్మీ । కలకాల
మీరీతి గడుపూచు నేప్రొద్దు । తలిదండ్రి దొరదాత దైవమనుచు
గురువు । నేకొల్చుసుమ్మీ । తదూక్తుల । నేతల్చునమ్మీ ॥ *

౨౫౬. సతిపొరుగూరికి బోయిన । పతిరాకడ కోరినట్లు భా
వములోనం । మతిమంతుడు సచ్ఛిష్యుడు । సతతముగురు రాకగోరు
సత్యాము వినరా । వానితోటి ॥ సాటెవ్వరనరా । హితునిరాక
డను స్నేహితుడు గోరినయట్లు । అతిదరిద్రుడు ద్రవ్య తతిరాగోరిన
యట్లు । సత్యాము వినరా । వానిదోటి । సాటెవ్వరనరా ॥

౨౫౭. అతివెలరతిచతురుతలా యతివలచే వారితంద్రుడు । లర
యరనుచు । తత్పతులరయరె రతినట్లనె । మతిమంతుడు గురుడు
బోధ । మానీనగానీ । తద్బోధతా । మానాడుపూనీ । అతిదరిద్రుని
చేవిద్యార్జించి నతగాడు । చతురుడై విత్తమార్జనజేయు పంతూలు ।
మానీనగానీ । తద్బోధతా । మానాడు పూనీ ॥ * *

౨౫౮. దేశికుని చరణతీర్థము । కాశీగంగయని । గురుని
గనుగొన్నను విశ్వేశుడని యతడుతన । కుపదేశంబొనరించినట్టిదే ।
తారకమనీ । మనుసందుతా । నీతీరునగనీ । యేశీమయందున్న
కాశిప్రయాగ ॥ రామేశుని పురమై ॥ ప్రకాశించు నాశీమ । దేతా
రకమనీ । మనసందుతా । నీతీరునగనీ ॥ * * *

౨౫౯. గురుచరణజలము । గోదావరియని । గురుమూర్తి
రామ భద్రుండని । తత్పురమును భద్రాచలమని । గురుమంత్రమె
తారకమని । గురిగలిగినట్టి । తిరిగిరాని । మరుగెరిగినట్టి । నరుడున్న
చోటె సుందర శేషగిరిభద్ర । గిరిరంగనాయక పురమానదగియుం
డు ॥ గురిగల్గినట్టి । తిరిగిరాని మరుగెరిగినట్టి ॥ * *

౨౬౦. ఇంగితము నెరిగినసద్గురు । పుంగవుచే నరుడుభుక్తి ।
ముక్తిక్రియలర్క । సంగాసంగము లెడలిన । శృంగారమె వానిచేష్ట
చూచెవారలకూ । వాడున్నట్లు । తోచెవారలకూ । మంగాళసూత్ర
మే భంగి శృంగారమొ ॥ శృంగారవతికి । యశృంగారవతికట్లు ।
చూచెవారలకూ । వాడున్నట్లు । తోచెవారలకూ ॥ *

౨౬౧. దూరమున నుండి విన్నను జేరును సజ్జనుడు । గురుని చెంతకు బోధం । గోరి దుర్జనుడు గోరడు దూరస్థుడుగాక గురుని తోగూడియుండీ । యెట్లని యన్న । దూరాననుండీ । కోరీతుమ్మెద తమ్మి । జేరీ తేనియగ్రోలు । నారీతి నెరుగావు । చేరికప్పలుతమ్మి । తోగూడియుండీ । యెట్లనియన్న । దూరాననుండీ ॥ *

౨౬౨. తనగురుబోధను తాజదివినవిను జనవితతిమదికివింత్రై యీబోధను నేర్వకున్న వ్యర్థము । జననంబని తోచిశరణు । శరణానెటట్టూ । వెంటనెవాండ్లూ । దరిజేరెటట్టూ । ఘనమైన యుక్తి జేసీనవాడె శిష్యుడు । అనుమాన మేమిందుగనరాదు । వినవోయి శరణానెటట్టూ । వెంటనెవాండ్లు । దరిజేరెటట్టూ ॥ *

—(గురుస్తవము)—

౨౬౩. గురువర మీనాసందున । యెరుకను తెరగలిగి । యుండె । యిన్నాళ్ళ గొలెఁ । కరుణారసేక్షణములఁ । తెరదీశితిరెరుక మూటా । తీరెనిక్కడికీ । చాలుబోధ దూరెదెక్కడికి । పరిపూర్ణ మునులేని యెరుకానుజూపించి యెరుకలేదనియంత్రి యెరుకె లేదా యాను । తీరెనిక్కడికీ । చాలుబోధ । దూరెదెక్కడికీ ॥ *

౨౬౪. ధారుణి కొంతజరించి । విచారించితిగాని యీవిచారమునే నెవ్వారలు జెప్పగవినలే । దారయమీనోటవిన్న దయ్యా గురుమూర్తీ । నా తరమా నుతిజెయ్యా । మీకీర్తి । సారాసనయన పురారి నీరజ బృందారాక ముఖులైన నేరారుమిము దెలియ నయ్యా గురుమూర్తీ । నాతరమానుతి । జెయ్యా మీకీర్తీ ॥ *

౨౬౫. ఘటమెదుట బెట్టిచూపిన । యటువలె బయలుండ జూపి । యతిమాయలచె । నటియింపుచున్న యెరుకను । తృటిలో విడిపిస్తిరిపుడు । దీరెమచ్చంకా । యికబుట్టాదు యేరీతిశంకా । యెటుదోచ కిలువెళ్ళి యిటుమిమ్ము జూచీన । ప్పటినుంచి దయ జేసిప్పటిదాక బోధిస్తె । తీరెమచ్చంకా । యిక బుట్టాదు యేరీతి శంకా ॥ * * * * * *

—(గురుశిష్యోభయనిర్ణయము)—

౨౬౬. హృదయగ్రంధి విడుటకై సదయత యీబోధదెల్ప జనదాగురుడై । వదలక చిత్తములో । గురుపదయుగళము దలుప వలదే । భక్తుడైనపుడూ । భ్రాంతిరహిత సక్తుడైనపుడూ । కుదు రాదు యివిరెండు గురుశిష్యులకులేక । కదిలీకె లేవట్టి ఘనబోధో క్తస్థితి । భక్తుడైనపుడూ । భ్రాంతిరహిత సక్తుడైనపుడూ ॥ *

౨౬౭. గురుడాస వదలకుండిన । మరిశ్యుష్యుడు । ద్రవ్య లోభ మగ్నుండైనన్ । మరియాదదక్కదిరువుర కెరగుంతుము వీర లతి విహీనులోయన్నా । గట్టిగ దురభిమానులోయన్నా। గురుడు శిష్యుని కన్నకొడుకూగ గనకున్న । గురునిపై శిష్యా । డాగురి నిల్పకుండీన । హీనులోయన్నా । గట్టిగదురభి।మానులోయన్నా ॥

౨౬౮. పతియైనను సతియైనను । నతిసాహస పరులుగాక యాంతర్యమునన్ । రతివేళ్ళ లజ్జపడ సంతతిగలుగదు చూడు మట్లు । తగదులజ్జించా ॥ గురుశిష్యులు । తగులజ్జనొంచా । మతిని సీపిట్లు సమ్మతిజేసియేయె । సంగతి నన్నడుగుముబోధ। స్థితినీకుదృఢ పరతు తగదు లజ్జించా । గురుశిష్యులు। తగులజ్జనొంచా ॥ *

౨౬౯. అడివి పుశిరికెయు జలనిధి । బొడమిన లవణంబ టంచు.బొగడినరీతిం । పుడమిని యీస్థలమందున । కడువేడుక నీవు నేను । గలుసూట వినరా । నీనాప్రేమ । కలసెకనుగొనరా । విడ లేవు నీవునన్ను విడలేను నేనిన్ను । పొడజూచి నీవు నేనెక్కడబోక నిలిచిట్లు। కలుసూట వినరా । నీనాప్రేమ । గలసె గనుగొనరా ॥

౨౭౦. కూడిగురుశిష్యులిద్దరు । వేడుకతో బయలువున్న విధ మెరిగెరుకన్ । పీడిరిది లేనిదని మాటాడుటకిక యేమిదోచ । దది యేమోకానీ । వింటిరెమీరలిది । యిందులోనీ । జాడ మీకెరు కాని వేడీతివినుమంచు । యీడీకి సరిము। చ్చటాడూటకిక దోచ। దదియేమోకాని । వింటిరెమీర । లిదియిందులోని ॥ *

—(కపట శిష్య నిర్ణయము.)—

౨౭౧. పరిపూర్ణబోధ దెల్పె పరియంతము సేవజేసి । బహు

నమ్మికగా । గురుమూర్తికి తరువాతను । మరికన్నుల గననివాని ।
మార్గాము ఛీఛీ । తలచరాదా । మాట ఛీఛీఛీ । గురువాజ్ఞ యివ
నీదే గురువై శిష్యులగూర్చి । గురుబోధదెల్పేటి గురువంచకుని యొ
క్క । మార్గాముచీఛీ । తలచరాదామాటఛీఛీఛీ ॥ * *

౨౭౨. తనశిష్యులు విన్ని తననతి । వినయంబున గొల్చు
కొరకు వినుతి యొనర్చు । తనగురువును గురుడింటికి ॥ జనుదెం
చిన జూచి । శుశ్రూష నొనర్చకుండూ । లేమినిదెల్పి । చను
మానుచుండూ । వినుము కుచ్చిత శిష్యాగ్రణివీడు వీడెట్లు ఘన
బోధోక్తస్థితి గనునో గురునకు । శుశ్రూష నొనర్చకుండూ । లేమిని
దెల్పి । చనుమానుచుండూ ॥ * * *

౨౭౩. కుటిలాత్ముడైన శిష్యుడు । యిటువలె తాబల్కు
చుండు । నింటికివస్తే । యెటుబోవుచుండి వస్తిరో । యిటకిక
దర్శనముమళ్ళి । యెప్పుడైయినో । యెవరికి దెలుసు । యెప్పు
డేమానో । యెటుదోచదేమైన యిత్తామంచనుకుంటె । తుటుకూన
వాకరాగి దుడ్డైనలేదిప్పు । యెప్పుడయ్యానో । యెవరికిదెలుసు ।
నెప్పుడేమానో ॥ * * *

౨౭౪. జపములు తపములు సలుపును । విపరీతస్మరణ
జేయు వేదాంతార్థం । బపరిమితంబుగ జెప్పును । కపటాత్ముడు
శిష్యకోటి గనిమెచ్చుకొరకూ । మెచ్చిద్రవ్య । మును యిచ్చు
కొరకూ । అపకీర్తి చేతాల కదరినట్లగుపాడి ॥ ఉపమూచె బ్రతు
కూచు నుండు లోకులుతనను । గనిమెచ్చుకొరకూ । మెచ్చి
ద్రవ్యాము యిచ్చుకొరకూ ॥ * * *

—(బోధానర్హులు)—

౨౭౫. జ్ఞానవైరాగ్య భక్తి । సమాన నదీస్నాన దేవమం
త్రపఠన । తద్ధ్యాన మఖతంత్రములుపర । మానిని రతిగోరునట్టి ।
మనుజాసంఘముకూ । బోధనుదెల్పు మనిన వారలకూ । తాను
బోధించుట తగదు బోధించితె । తానునేననుభ్రాంతి తలగదేలా
గట్టి । మనుజా సంఘముకూ । బోధనుదెల్పు మనినవారలకూ ॥

—(అశరీర పద్ధతి)—

౨౭౬. వొంటుకుచాపల బింద్వోం। ట్లంటించిన కొలదిలెక్క-యధికంబగునా । వొంటుకు వలపలబింద్వొక । టంటించ లెక్క-ఉళ్లక్యాగదనోయీ । వొంటుండి లెం । డాగదనోయీ । తంటా దీరునుజూడు దానివలెనెయెరుక । కంటెబయలును తానుగలిగుండి తపకుళ్ళక్యాగదనోయీ । వొంటుండీలేం । డాగదనోయీ ॥

౨౭౭. నీకలలో నిను నన్నును । లోకుల లోకములజూచి లోపలి భ్రమచే । నాకరుణాబడసి మేలుక చేకొని కలకల్లజేసి । చేరేదవెటకో । సర్వమునీతో చేరినీయుటకో । ప్రాకాటముగ బట్టబయలెరుకలీరీతి । నీకు దెలిసినమీద నిలువాక వేవేగ । చేరేదవెటకో । సర్వమునీతో చేరి నీయుటకో ॥ *

౨౭౮. కలనెడిబాసిన మనుజులు । కలలోపలి పనులు చేయు కలవారననా । కలవారుగారు వారల । వలెయెరుకను గురునిచేత । వదలెరుకలోనా । గలపనిచేయు । వలదెరుకలోనా। కలవారంచనినోట పలుకూట మరయాక ॥ పలికినవారికి తొలగాదు పాపాము । వదలెరుకలోనా । గలపనిచేయు । వలదెరుకలోనా ॥

౨౭౯. క్షితిలోన నరుడుపక్వా । న్నతతిని దిని కక్కి-మరల నాకునే యతిసంసృతి విడిచితిరిగి పూనునె । వితరణశాలిచ్చినట్టి । విత్తామడిగీనే । సత్యవాకీ । సత్యాముడిగీనే । ప్రతిలేని గురుబోధ స్థితిజెందియెరుకాని । గతిసంగ్రహించాడు । కృతకృత్యుడిచ్చిన । విత్తామడిగీనే సత్యవాది సత్యముడిగేనే ॥ * *

౨౮౦ జగమువలన సంకల్పము । జగమాసంకల్పమునను జనియించునువే । రగుపడదు జన్మమందిర ॥ మగుపడ దెడబాసి నిల్వ । వారెండెన్నటికీ । బయలును గనినీ । వీరెండెన్నటికీ । యికదల్చబోకూాము యివిబుట్టుటుళ్ళిక్కి- । మృగజలమగుపడ్డ మిద్యంచెరిగినమాడ్కి- । యారెండెన్నటికీ । బయలునుగని నీవి । రెంట్నెన్నటికీ ॥ * * * * *

౨౮౧. గురుడచల చలములను తన । కెరిగించిన శిష్యుడెరిగి యెరుకై యుండక । యెరుకను నిల్పకుమని నను । యెరుకను విడనాడి శిష్యు । డెట్లుండు నంటే । అట్లనెనే నింకెట్లుండు నంటే । పురుషుడు లేనట్టి పొలతి సౌందర్యాము । మరిమరి కలిగుండి । మరి లేనట్లని యంటి । యెట్లుండు నంటే । అట్లనెనే నింకెట్లుండు నంటే ॥ * * * * * *

౨౮౨. యెరుకను విడనాడి నయా । పురుషునిస్థితి యెట్టిదనిన పొందుగ వినుమీా । సరిపడు సరిపడదనకన్ । సరిగా వర్తింపుచుండు సమరస బుద్ధిక । కార్యములందు । సహజ ప్రి । వృద్ధిక । పరిపారి విధమూల పరుపూలు బెట్టాడు । మరి వైరాగ్యము చేత మానుకొనుండాడు । సమరస బుద్ధిన్ । కార్యములందు । సహజ ప్రవృద్ధిన్ ॥ * * * * * *

౨౮౩. అనహంకారుడని మిషుడు । గనుకనె విశ్వంబనేటి కలగానడ హం । బనువాడు సనిమిషుడుగా । వున విశ్వంబనేటి స్వ । ప్నోద్యోగాము బూని । చేయుచు యా । వుద్యోగాము మానీ । యనునూ సప్నోద్యోగమునకు నేకారణ । మనితానని మిషుడెన్నడనుకోడీ మాటా ను । ద్యోగాము బూనీ । చేయుచు యా వు । ద్యోగాము మానీ ॥ * * * *

౨౮౪. కలమేలుకొన్న పురుషుడు । కలలోపలి బాములెరుక గలిగుండగనే । తిలకింపలేవు గురుకృప । తెలివొందిన వానికింక । తిప్పాలున్నావే । తెల్పర కొద్ది గొప్పాలున్నావే । తలిదండ్రి దొరదాత కుల దైవ మాపులు । కలబాంధవులు దేశికు లని నమ్మితే యింక । తిప్పాలున్నావే । తెల్పర । కొద్దిగొప్పాలున్నావే ॥

౨౮౫. ఈరీతి స్థితిగలిగిన । నేరుపుశాలి యితర జనులనిందాస్తుతులన్ । తా రేగిచేయ డెన్నడు । వారలు మరి జేసిరేని వలదాని యనడూ । చెవియొగ్గి । కావలె నాని వినడూ ॥ వారు మీా

వారు మావారు వీరనుకొంచు । సారేకు వీధిలో పోరాడేవారిని ॥ వలదానియనడూ ॥ చెవియొగ్గి । కావలెనాని వినడూ ॥ *

౨౮౬. ధ్వనిమొదలగు తన్మాత్రలు । గనుకొనగాలేశమైన గాన్పించనిచో । టునుబట్టబయలుగాగని । ధ్వనిముఖతన్మాత్రలున్న దాన్నె యెరుగకనూ । గనియీరెంట్లో దేన్ని యెరుగకనూ ॥ వునికి గలిగినయట్టి । ఘనుని సన్నుతిజేయ । జనులాకు సఖ్యమంచనరాదు వినరాదు। దాన్నె యెరుగకను । గని యీరెంట్లో దేన్ని యెరుగకనూ॥

౨౮౭. హాటమున కుటిలాత్మనిజం । పుటకై భటకోటికాజ్ఞ భూపతి యిడినట్ । భటులటువలెజేసెటిలో । పటకుటిలుడు బడిన పాట్లు । పాటించికనునా । అట్లనె గురుని । నోటతావినెనా । యెటు వంటి బోదాను యెటువంటి నరుడైన । అటువెనుక తనచేష్ట లెటు వంటివోవాట్ని । పాటెంచి కనునా । అట్లనె గురుని నోటతావినెనా॥

౨౮౮. తనుమనధనములు గురునకు । వినయంబున ధార బోసి వేడ్క-గురునిచే । అనువైన బోధవడసిన । ఘనమతిమంతు నకుసాటి గలదాయిూభువినీ । లోకులు మొక్క- । వలదా చవుల వినీ । తన నితరులనె తాననక యేమాటను । వినక పరిపూర్ణత దనరువానికి సాటి గలదాయిూభువినీ । లోకులు మొక్క-। వలదా చెవులవినీ ॥ * * * * * *

౨౮౯. గురుగురుబోధలచేతను । పరిపూర్ణము నెరిగియెరుక బాసిన యతనిట్ । గురుతెరుగ నొరులసఖ్యమె । యెరిగిన నరులిట్టి బోధ । నెరిగేరోయన్నా । వారెరుగాని। మరుగుండదన్నా । చిరుత సాపనిరీతి మరిపైశాచముభాతి। తిరుగూచునుండు బెక్కు-రుమాడ్కి- గురుడెట్లు । యెరిగేరోయన్నా । వారెరుగాని । మరుగుండదన్నా ॥

—(ముఖ్యాధికారి యాగాధత)—

౨౯౦. దేశాటనంబు జేసితి । వ్రాసితి గ్రంధములుకొన్ని వరగురుశిష్యుల్ । జేసెటి చర్చవింటిని । జోసితి మోహాద్యపేక్ష । రాక్షీగ వినుమిూ । నీవిట్టియూ । రాధాతగనుమిూ। దేశికుదయబుట్ట

జేసి శిష్యోప । దేశాముగాని యుపదేశామిచ్చితి మెచ్చి ।
రూఢీగవినునిరా । శివిద్యయా । రూఢాతగనునిరా ॥ *

—(గ్రంథపూర్తి)—

౭౯౧. శరశాస్త్ర స్వరహిమకర (౧౭౬౫) పరిమితమైనట్టి శాలి వాహనశకమం । పరయుగ శోభకృధనువ । త్సరమార్గశిరంబు కృష్ణ । చవితినాటికినీ । పద్యాల్పదిదక్వ మున్నూటికినీ । మురయూచుజేస్తి నెవ్వరువిన్న చదివిన । పరిపూర్ణమెరుకై లేనెరుక లేకుండూనె । చవితినాటికినీ । పద్యాల్పదిదక్వ । మున్నూటికినీ ॥

— (గ్రంథసమాప్తి.)—

౭౯౨. ఎరుక నెరుంగని బయలులో । గురుడును శిష్యుండు వారి గోడవయునేమిరా । కెరిగించినవన్నియు । మీరెరిగిన వన్నియునుమీర । లేనునుళ్ళుకీ । వుళ్ళుకీతా । నెప్పూడుళ్ళుకీ । మరియింక మాటాడ మాటలే । దాయాను । "సరిపాయు సరిపోతె సరిపాయు సరిమీర । లేనుళ్ళుకీ । ఉళ్ళుకీతా । నెప్పూడుళ్ళుకీ"

కందార్థములు సంపూర్ణము.

ఇతి శ్రీమద్భాగవతకృష్ణ విరచిత శక్తిద్వయ నిరాసకంబైన
శుద్ధనిర్గుణతత్వ కందార్థ నామగ్రంథసమాప్తః
శ్రీమత్పరశురామ సీతారామస్వామి
స్వగురు పరమగురు పరమేష్టిగురు
సద్గురు నిజగురు పరిపూర్ణగురు
పరబ్రహ్మణేనమః
శ్రీగురు చరణార విందార్పణమస్తు.

ఓం

శ్రీగురుభ్యోనమః

ప్రబోధ చూడామణియను

క్షరాక్షరోపాధి ద్వయదోషరహిత పరమతత్త్వ కందములు

—(౧)—

—(సభావిజ్ఞాపన.)—

కం॥ ఈకల కందములనువిను । ఆకల నరులారమీకు । వాక్పిదమైనన్ । నేకలగనుక రచించితి । యీకల నొకతునుజెంద నగునివి వినినన్ । * * * * * ౧

కం॥ మాటలేనట్టి బలుపులు । మాటగలిగె ననుటవినుట । మాయగదయ్యా । మాటమాత్రమైతే మానెను । మాటనుమాట్లాడి మనము । మానుదమనలన్ ॥ * * * ౨

కం॥ ఏకందము కాకందము । మాకందఫలరసరుచిని మరిపించు రుచిన్ । నీకందము లెన్నుచునిను । డీకందములన్ని సత్కవీంద్రుల్లారా ॥

కం॥ నేఛందము జదవెరుగను । నాచందంబిదియు గురుని । నమ్మి రచిస్తిన్ । యీచందపు పద్యములను । చూచందరు నగక దిద్దరుడీ సుకవుల్ ॥ * * * * ౪

కం॥ కథగాదు జననమరణ । వ్యథమానుటకై రచిస్తి పరకవులారా । మథియించి చూచిదిద్దుడి । పథనుమాత్రంబుదప్పి । పారక యుండన్ ॥ * * * * * ౫

కం॥ తక్కువన పాండిత్యముచే । నిక్కపండితులు మెచ్చ । నేరరు వీటిన్ । యెక్కువ పాండిత్యముగల । చక్కని పండితులు మెచ్చి । సరెనన్నట్లన్ । * * * * ౬

కం॥ సూరిజనులె యీగ్రంథపు। సారము గనువారుగాని। సంసారమహా। ఘోరవారాసి జేరిన। వారలువిని దీన్నిజూచి। వచియింపుదురే ॥ * * * * * ౭

కం॥ గొప్పప్రతిష్ఠకు మిక్కిలి। తిప్పలబడు నృతతికెపుడు। దీరదు వినని। యొప్పుల కుప్పగు బోధను। తప్పక నామాటనమ్మ దగుతప్పనతః ॥ * * * * * ౮

కం॥ మెప్పైన బోధగలమా। యుప్పలు తప్పంబెదిద్దు। డదినాకిష్టం। బిప్పగిది కందములనే। జెప్పితి యీకవితజూచి। శిడిముడిపడకః ॥ * * * * * ౯

కం॥ ఒకసారియైనివినకః। నికవికనవ్వేటి కుకవివేతల్లారా। ప్రకటించక మీశౌర్యం బికదాచుట మీకుమాకు హితవైయొప్పః॥

కం॥ స్వచ్ఛాన్వయగుచ్ఛములని। పృచ్ఛయొనర్చెదరుకవులు పృథుయశులారా। యిచ్ఛజనించిన జదువుడి। యచ్ఛపద్యంబులివ్వి యాంసాంతముగాః ॥ * * * * ౧౧

కం॥ తక్కిన బోధలవలెనిది ॥ చిక్కులుగల బోధగాదు। చేపట్టదగుః। మక్కువతో మీమునుపటి। చిక్కుల బోధలను చూర్ణ జెక్కిముదమునః ॥ * * * ౧౨

కం॥ సకలకార్యప్రయత్న। జనకమగు వస్తువనుబట్టి నలచివైచుదీ। న్నొకసారి వినిన చదివిన। నికనింతకు యెక్కువైన। వేబోదలయా ॥ * * * * * ౧౩

కం॥ కేరుచు మిము వినుమనినే। సారెకు మీచుట్టుదిరిగి। సన్నుతిజేసే। తోరపు బోధకు మూలం। బైరెవ్వరొ వార్నిదలచి। వరుసనుతింతుః ॥ * * * * * ౧౪

—(గురు పరంపరధ్యాన్నం)—

కం॥ ఈక్షితి శివరామాహ్వాయ। దీక్షితులకు బోధజేసి। దిద్దినసాహ్యా। దక్షుని శ్రీధరమూర్తిని। నిక్షేపముగాదలంచి। నే వినుతింతుః ॥ * * * * * ౧౫

కం॥ దక్షిణామూర్తి యనదగు। నీక్షితి శివరామనామ దీక్షి

తులనుచున్ । వీక్షింతురార్యులతని క । పేక్షును దండములుబెట్టి ప్రేమనుతింతుర్ ॥ * * * ౧౬

కం॥ ఆదీక్షితుల కృపవుదా । పాద్రైయ్యప్పయ్యమంత్రి పరి యించెనుయీ । మేదిని తద్బోధనతని ॥ పాదములకు నతులొనర్చి ప్రార్థింతుమదిన్ ॥ * * * * * ౧౭

కం॥ నతిజేసెద నప్పయ్యన్ । గతికై కొల్చితడుబోధ గనెనో నేనా । ప్రతిలేని పరశురామా । క్షితినుం వంశమణియైన సీతా పతికిన్ ॥ * * * * * * ౧౮

కం॥ బుచ్చివెంకమ్మ తల్లిని । చెచ్చెర పెంప్లాడికాశి శేతువ దాకన్ । పచ్చలపిడి యుగజల్లెను । సచ్చరితుల కచలబోధ సాకల్య ముగాన్ ॥ * * * * * ౧౯

కం॥ ఆసీతాపతి నతివి । శ్వాసమునంగొల్చికొంటి సర్వేశ్వ రుడం । చీసద్బోధను తేటగ। జేసితినివినకలజనులుచెవియొగ్గివినన్ ॥

—(గ్రంథకర్తవంశావళి)—

కం॥ భాగవతవంశభవుడను । భాగవతోత్తములపాద పద్మం బులకున్ । సాగిలి మ్రొక్కెడువాడను । బాగుగనను జనులుకృష్ణ భట్లందురిలన్ ॥ * * * ౨౧

కం॥ ధారుణత్రినసూయలు వీ రేయనిజనులుబొగడ। వెలసిన వారల్ । నారాయణ జానకియను వారిరువురు గన్నయట్టి వాడను సుమ్మా ॥ * * * * ౨౨

—(గ్రంథవిషయము)—

కం॥ ఆనేనొనర్చినాడను । యీనిజకందముల గ్రంథ మెప్పుడు దీనన్ ॥ వీనులవినికన్నులగని। రేనట్టిజనంబుబల్కునే నేననుచున్॥

కం॥ చిల్లెర బోధల నన్నిటి । నొల్లరునిజబోధ దెలసి యొ ప్పెటిపెద్దల్ । ప్రొల్లని యందుకె నేననవి వల్లక యీబోధయందు । వర్తిస్తిజుమీ ॥ * * * ౨౩

కం॥ గురుశిష్యుల మాటలవలె । పరిపూర్ణపుబోధకంద పద్య

ఫణితిచే । విరచిస్తి వినుడిముందర । జరిగేముచ్చట్లుమీకు సహ్యాం
బైనన్ ॥ * * * * ౨౫

కం॥ సకల నిగమాగమాది । ప్రకరమహా నారికేళ ఫల
సారము । దీసాకగ్రంథము జేసితి । లౌకికజనులొకవేళ్ళగొన్న ।
కీడునొలంగున్ ॥ * * * ౨౬

—(గురుశిష్య అన్యోన్య దర్శనం)—

కం॥ తనకుదావచ్చి సద్బోధను దెల్పుమటంచు మ్రొక్కు తన
శిష్యునకున్ । వినజెప్పదొణగె నొకగురు । డనుమానించకనువాని ।
కతిదయతోడన్ ॥ * * * * * ౨౭

కం॥ పరమ పురుషుడును । లేనిది యెరుకయుగల దరసి లేని
యెరుకనువిడుమం । చెరిగించిన శిష్యుడు గురువరునడిగెను మ్రొక్కి
రెంటి వర్తనలపుడున్ ॥ * * * * ౨౮

—(శిష్య ప్రశ్నావళి)—

కం॥ పరమపురుషుడననెవ్వడొ । యెరుకెట్టిదొ తెల్పియునల
యెరుకను విడిచే । తెరువెట్టిదొ యిన్నియునా కెరిగించుమటంచు
బల్కె నిట్లనె గురుడున్ ॥ * , * * ౨౯

—(గురు ప్రబోధము)—

కం॥ నేపెద్దలచే విన్నది । నీపై దయబుట్టిచెప్ప నేబూనితినీ
కాపద్ధతినంతయువిని । యేపద్ధతికాశపడకు మిదివిడువకుమీ ॥ ౩౦

కం॥ కదలడట పరమ పురుషుడు । కదలిక మాయయట ।
యిట్టి కదిలికకేదో । మొదలన పెద్దలు బల్కిరి । కదలని దే కలదు-
లేదు కదిలికయనుచున్ ॥ * * * * ౩౧

కం॥ పురుగుక్కు స్తంభంబును । గొరికినదన వీతిహొత్రు
గొనిమ్రింగెచదల్ । ధరననినమాయాసతి హరినిచి కాకుగయొనర్చె
ననవినదగునే ॥ * * * * ౩౨

కం॥ హరియందు దోచువిశ్వము । నరస్వప్నము వంటిదనిరి
నానాజనముల్ । సురస్వప్నమువంటిదియనె । స్థిరమతి శివరామ
నామ దీక్షితులుధరన్ ॥ * * * ౩౩

కం॥ సురలందు దోచుస్వప్నము । హరియందునదోచువిశ్వ మాసురలహరిక్ । యెరిగిన కలవిశ్వము । తామరుగవె తమలేమి నెరిగి యతిబిడీయమునన్ ॥ * * * * ౩౪

కం॥ కదలనిది కదలదెన్నడు । కదలికగల దనినదాని కగుపడ దమొదల్ । కదలిక లేదది గావున । యిదిపరమరహస్య । మెవ్వ రెరుగరుకీసర్ ॥ * * * ౩౫

కం॥ కదలనిది కదిలెనన్నను । ముదమునవిన దగదువారి । ముచ్చటనెప్పుడున్ । కదలిన కదలనిదెట్లగు । నదిగావునకదలదనుచు నమ్మదగుజుమీ ॥ * * * * * ౩౬

కం॥ నినుమేనును ప్రకృతిద్వయమని । నినునీమేను మృషని మానిరి నీజోలిసి పెద్దలు నీవెరుగక । నినునీవొక కొండనంటె । నిజ మామాటా ॥ * * * ౩౭

కం॥ పేరచలమనుచు బయలని । పేరెప్పుడు లేనిమనము బెట్టుట చాతన్ । పేరాయె బయలుకిప్పుడు । పోరానివు నేను మృషని పోతేజాలున్ ॥ * * * * ౩౮

కం॥ పరమపురుషుడేబయలని । గురుడెరిగించినను జూచి । గొప్ప కురుచలై । యెరిగెటినినునే మృషనని । యెరిగరుగుమునీవె మాయ లికబుట్టవిలన్ ॥ * * * * ౩౯

కం॥ అణుమాత్మ యనిసరీతిగ నయముగ యీబట్టబయలు నడుగోయనుటల్ । అయమియ మనియనుటుల్లక్కి అయిన నన వలసె నీదుకీడుడుగుటకై ॥ * * * * ౪౦

కం॥ లేనినే నీవులేని । స్థానంబును కారణంబు సర్వమునకధి ష్ఠానంబు సాక్షిసత్య జ్ఞానానందంబులనిన సత్యములగునే ॥ ౪౧

కం॥ అట్టిది యిట్టిదియనరా నట్టిది బయలనుచు దెలిసి యా మీదట నీవట్టిది యిట్టిది యనరా నట్టిది బయలనినదాని నరయకు మెప్పుడున్ ॥ * * * * ౪౨

కం॥ అదియిదియంచని యనరానిది బయలని తెలసి నీవు ।

యిదియది యనరానిది బయలని తెలసిన నిను వదిలుండుము లేన
టంచు వరగుణవంతా ॥ * * * * ౪౩

కం॥ కలసీకు జగముకంతట । గలబయలుకుగలిగియున్న ఘన
మగుతిప్పల్ । కలయుగని మేలుకొనియా కలవలె మేలుకనుజూచి
కదలుముళ్ళక్కీ ॥ * * * ౪౪

కం॥ కలనేన్గు సింహమును కన్నులగన మృతిజెందినట్లు ।
యుళ్ళక్కగునీ వలగురు కృపచే బయలుం । దెలసూరికె యుంటి
వేని తీరునుమాటా ॥ * * * * ౪౫

కం॥ ఎప్పటికి యొక్కరీతిగ । తప్పక నిలచున్నదాన్ని దయ
తోగురుడుం జెప్పినగని యగణితమగు । తిప్పలుగల నిన్నునీవు ।
దీశితే సరిరా ॥ * * * ౪౬

కం॥ నీవున్నచోట నుండును । నీవివిధ విచిత్రజగము నీతో
గూడక । నీవులేనట్టిచోటను। నీవివిధవిచిత్రజగము నిలువదుకుర్రా॥

కం॥ నానావికారములుగల నానావిధ నామరూప నటనలు
గలయీ। నీనాదశవిశలనుగల। దీనందేలేకమనము తిరుగుటమప్పా॥

కం॥ అబ్బీ యీబయలున్నది దబ్బునగురుడెరుకజేయ దబ్బర
ననుచుక్ । దెబ్బకు మాయముగాకను కబ్బముజెప్పటకునిల్వ గలవే
నీవుక్ ॥ * * * * * ౪౯

కం॥ మూలములేకనె వచ్చిన । నీలీలలు జూచుకోని నీవె
మురుతువీ । బయలున్నదనుచు దోచితే నీలేమిని నీవెరింగి నిలు
వకు కుర్రా॥ * * * ౫౦

కం॥ జ్ఞానకర్మ స్వరూపముగానిబయల్ నదుగొచూచి ।
కలకాలముయీ । జ్ఞానకర్మస్వరూపంబా । నినునీవెరిగి మృషని
పనివినవోయీ ॥ * * * * * ౫౧

కం॥ ఈనిర్మలమౌ బయలున । నానాగమ నిగమకల్ప
నాయనటంటె । యేవరులు నమ్మరిందుకు । నానీయందుననటంటె
నమ్మినమాడ్కిక్ ॥ * * * * ౫౨

కం॥ నేనీవనని మహాత్ముని । కనగ మాగమవిచారమిష్టతి యానా । నేనీవని యీపల్కే నానీకే యిష్టతౌర నానాయన్నా ॥

కం॥ కలవేళ్ళను యీమేల్కను । గలయీబయలుండజూచి కలమేల్కలలో । గలలేని నిన్ను నీమేనుల లేవని నీవుదెలిసి యుండుముచాలున్ ॥ * * * * * ౫౪

కం॥ మేనుజన మజడమనినను । నేనును మీరెంచు గలసి నేననబడు । స్వప్నానందమె మదనస్సగు నానేనను మృషని తెలియు । నేమృషనేదున్ ॥ * * * * ౫౫

కం॥ నేనతానై తానావల । యీనేలేనట్టి బ్రహ్మ నేనన తన్నే నేనందు నేనులేనిదె। మేనుజగత్తులెదోచి మృషనేకోంచున్ ॥

కం॥ కానరావారుమతములు । నానాగమ నిగమసమితి । నామమురూపం । బేనులేనపుడు నాకై నేనరుదెంచినను వెంట నే యవివచ్చున్ ॥ * * * * * ౫౭

కం॥ నామీది ప్రేమచేతను । యీమనుజులు నిలుపదలచి యెన్నోయుక్తుల్ । తామొనరించిన నిల్తునె । నేమృషమృష నిల్వ గలదె । నిశ్చయమువలెన్ ॥ * * ౫౮

కం॥ నీతండ్రి తాతలవలెనే । నీతనయులు నీవుజనుట నిశ్చయముకదా । మీతోటిరాదుగదబయ లీతెరగెరిగిపుడుశూన్య । మేదోగనరా ॥ * * * * * ౫౯

—(బయలు లక్షణము)—

కం॥ బయలెపుడు పుట్టిగిట్టదు । బయలెప్పుడు ముట్టుకోదు । బ్రహ్మాండంబుల్ । బయలెపుడు వన్నెయుండదు । బయలెప్పుడు జేయబోదు । పనులెవ్వైనన్ ॥ * * ౬౦

కం॥ బయలనిన నిత్యవస్తువు । బయలన నాకారితినుండు బ్రహ్మాండములో । బయలనిన కండ్లబడనిది । బయలన బ్రహ్మాండ మవల జరిగెడిదనుమీ ॥ * * * ౬౧

కం॥ బయలనిన నేను లేనిది । బయలనిననుపాధిగాన బడనిది యెపుడున్ । బయలనిన పలుకు లేనిది బయలిట్టిది యనుచు దెలియ బడదెవ్వరికిన్ ॥ * * * * * ౬౨

కం॥ చెప్పి చూపించరానిది। యప్పాయుల్లమగొ చూడు మని నేనీకున్ । చెప్పిచూపిస్తి నురువను । యెప్పటికిది నిమ్మ్రలేని యెరుకను వినరా ॥ * * * ౬౩

కం॥ ఉన్నదిగద నేజెప్పిన । దన్నా దాన్నుండజూచి తలగుము మృషయా । నిన్నంటియున్న సంపద । లన్నియుగాని నీవు వచ్చి । నట్లుమృషగుచున్ ॥ * * * ౬౪

కం॥ పంచకోశముల సంచును । మించినదీయెరుకయనుట । మేలాబయలం । చెంచినదగు నాముచ్చట నంచిత సద్భక్తియుక్త । అమితాసక్తా ॥ * * * * ౬౫

కం॥ లేని నేననుశరీరము । లోనబయట గలిగినట్టి లోకసమితికిన్। లోనబయటగలబయలిదిదీనం దేలేకమనము తిరుగుటమనఘా॥

కం॥ ముడిబడి కర్మము జ్ఞానము । విడువక నా రెండువెలసె । విశ్వమనన దే । కడువేడ్క బయలుగనెనా । ఘుడియైనను నిల్వలేక కల్లైపోవున్ ॥ * * * * * ౬౭

కం॥ సకలంబులేని బయలున । సకలములేని దిటకొచ్చి చనె నాలేనం । చుకనితా లేచిపోయిన । నికనిలిచే బయలునెరుగ । నేదుండునురా ॥ * * * * ౬౮

కం॥ ఉన్నలేనేమొయనకన్ । వున్నది బయలనుచుయేమొ వుంటిని లేనం । చెన్నులేనట్టి నిన్నును । పన్నుగగని లేనినీవు । పరుగిడవోయీ ॥ * * * * * ౬౯

కం॥ రెండువస్తువుల నడుమ । నఖండంబిదె కానుపించు గద దీనిని నీవుండి కనుగొని చనందగు మండిత సత్కీర్తిసాంద్ర। మానవ చంద్రా ॥ * * * * * ౭౦

కం॥ ఉన్నదానందు నిజముగ। నెన్నడులేనట్టి మనము। యేతెంచిటయీా। తిన్నని ముచ్చటలాడితి। మిన్నియిర్కఁ మనము బోతే। యేదిరమాటా॥ * * * * ౨౧

కం॥ ఓపాప రూపబయలే, పరమాత్మనుచునమ్మి। లేనట్టినినున్। ఆపోజ్యోతి ననుచు దెలిసీ పట్లనె లేనటంచు చేరు ముళక్కీ॥ * * * * * ౨౨

కం॥ ఇచ్ఛారాహిత్యంబునె స్వచ్ఛంబగు బోధయనుచు। సజ్జనులని యీా। యిచ్ఛనెకూఁడనిదనిరా। స్వచ్ఛందుల మాటలన్ని। సత్యము వినరా॥ * * * * ౨౩

కం॥ ఏయాపేక్షు జనించిన। నాయాపేక్షెల్లమాయ। యని తెలియదగుఁ। ఆయాసమానుదానను। ఘీయని యవి విడువదగును। క్షేమము కొరకై॥ * * * ౨౪

కం॥ మనమిా బయలున లేనిదె। మనకు మనమెవచ్చి। నిల్చి మననేగిన। నేమనకమనజోలి గొనకఁ। తనకైతానుండి యున్న దదుగోకనరా॥ * * * * ౨౫

—(ఎరుకలక్షణము)—

కం॥ లేనినీకలిమి సంధ్యా। సూనునివలె పుష్కర ప్రసూనమువలె। స్వప్నానందమువలె। గందర్వానీకస్థానము వలె। నని తెలియదగుఁ॥ * * * * * ౨౬

కం॥ నీతండ్రి జనిసమిాదట। నీతనయుడు రాకమునుపు। నీవున్నపుడుఁ॥ యేతత్వమంతటనుగల। దాతత్వము నరసిమ్ము నని తలపుము మిమ్ముఁ॥ * * * * ౨౭

కం॥ నీవెనుమిా జీవశివుల్। నీవెనుమిా మేనుజగము నీవేసుమిా। జీవ శివైక్యము బయలున నీవుగలుగలేదులేదు। నీమొదలెచటఁ॥ * * * * * ౨౮

కం॥ కదిలీనా మెదిలీనా। కదులని యీాబయలునిన్ను। గన

లేదుగదా । మొదలెక్కడ గనరాదిక । కదలుము నీకలిముళ్ళక్క-
గాదలచినుతా ॥ * * * * * ౭౯

కం॥ నేనని నను దెలసినగతి । నేననునిది బయలుగాను ।
నీ వెరుగోయీ । నేననునిది నేననదని । నేనను నేనరయమ్మృషని ।
నేమ్మృషనౌదుర్ ॥ * * * * ౮౦

కం॥ నేనొక్కటి నేనొక్కటి । నేనీమాటలను విడిచి నిను
నీతనువుర్ ॥ నేనేనని యచలముగని । నేనను నీవేగవోయి ।
నేమ్మృషననుచుర్ ॥ * * * * ౮౧

కం॥ దేహమున కొంతనిజమని । మోహంబున నిల్పుకొను
టె మోసంబుగుదు । ద్రోహముగుగానవిడువుము మోహంబును
మేల్కనికల ముణిగినరీతిర్ ॥ * * * ౮౨

కం॥ చలనమున నీవునుమిత్మ । చలనరహిత మనినబయలు
చలనమెకలయీ । చలనము చలన రహితము । గలదని కనితొలగ
మేలు కగునోయప్పా ॥ * * * * ౮౩

కం॥ యీగుర్తెరిగే మేనును । బాగుగ విడిమందుమిందు ।
బట్టకు దేనిర్ । ఆగడమాదానునుని । త్యాగము నీకుం జెమంచి ।
దారావోరి ॥ * * * * * ౮౪

కం॥ వలదెక్కడ ముచ్చట్లిక । చలనములేనట్టి బయలు ।
చందముగని యీ । చలనముగు నీకునీవే ॥ తలిదంద్రులటంచు దెలిసి
తలగుము చాలుర్ । * * * * ౮౫

కం॥ బ్రహ్మందు లేక కలిగిన బ్రహ్మనునేననెడి మాయ
ప్రబలె జగంబై । బ్రహ్మను గనతానేగుటె । బ్రహ్మననే మాయ
కుపని । బ్రహ్మందుజుమీ ॥ * * * ౮౬

కం॥ నిరుపాధికమగు బయలున । మరిలేకనె కలిగినట్టి మా
రుతమునకే । పరియాయ నామములగు । కరువలియన యొరుక
యనిన । కనమాయయనర్ ॥ * * * ౮౭

కం॥ మానసము దేహజీవుం । డానందము సత్తుచిత్తు లహ
ముఱగ । దధిష్ఠానంబుసాక్షి సత్య । జ్ఞానము ద్రష్టునిననీవె సత్యము
సుజ్ఞా ॥ * * * ౮౮

కం॥ జ్ఞానాజ్ఞానంబులు యీజ్ఞానంబువెకానివేరు గావెన్న
టికీ । జ్ఞానాజ్ఞానానికిపని । జ్ఞానాతీతమునుగాంచి చనుటయుసుమిత్రా ॥

కం॥ స్థిరముగ నిశ్చైదైతె । పరుగెత్తక భ్రాంతినిల్వ బడదా
భువిలో । నరులు విమర్శించినతా । నొరుకుట మదియందుకోస ।
మోహానుకనరా ॥ * * * * ౯౦

—(యొరుక వుత్పత్తి లక్షణము)—

కం॥ జలమందు మొదలులేకనె । జలచరములు బుట్టిపెరిగి
సమసినరీతిౕ । అలపరిపూర్ణములోని । విలసజ్జననంబు స్థితియు ।
విలయముకారా ॥ * * * * ౯౧

కం॥ అచలమున మొదలు లేకనె । సచరాచర జంతువినయు
జననముగుయు । పున్నచెయమున లేనిజలచర । నిచయము జన్మించి
నట్లు । నిశ్చయముసుమీ ॥ * * * ౯౨

కం॥ నీరందు చాపలేకనె । నీరున జన్మించిమించి నీల్గినరీతిౕ
తోరమగు బట్టబైటను । వారక సుర్తెరుగుమేను । నచ్చునౕబోవునౕ॥

కం॥ జలధి జలచరములోపల । గలదా జలరాశిలోని జల
చరమునలేక । జలధి నిత్యంబనిత్యము । జలచర మట్లుచల చలము ।
సరిగాలు గనుమా ॥ ం * * ౯౪

కం॥ జలరాశికి బుట్టుపుగని । జలచరములు వాటికన్నె జన
యించుగదా । కలకాలమిట్లు జయ తెరుకల గాంచిన సంశయంబు ।
కడకేగుజుమీ ॥ * * * * * ౯౫

కం॥ పుట్టదు గిట్టదునొకరిని । పుట్టించదు చంపబోదు భూమ
యొరుకదా । పుట్టును గిట్టును నొకరిని । పుట్టించును సమయజేయు
భూమకితరమ్ము ॥ * * * * ౯౬

కం॥ కలలోపలయేనుగుపై । గలదొర మేల్కనినసిల్వ గల డాగురుడుర్ । దెలిపి బయలు నీవు లేవిక । దలపకుమన నీకునిల్వ । దరమాత్రలపర్ ॥ * * * * * ౯౭

కం॥ ఎందరు లేదన్ననుతా । నెందుకు లేకుండుబయలు నేనీ వనకర్ । యందరు కలదని యన్నను । యెందుకుగలిగుండు యెరుక నేనీవనుచుర్ ॥ * * * * * ౯౮

కం॥ నీకచ్చిరానియూరును । నీకేగృహమచ్చునట్లు నీవా మేనర్ । నీకచ్చిరాడు నివునిను । చేకొనుటయు మానవయ్య । శ్రేయస్కామా ॥ * * * * ౯౯

కం॥ నీరాంశ మసృగ్వోదన । సారము రేతస్సురెంటి సమ్మి శ్రంబే । ధారుణి తనువై నిలుచును ॥ నారీనరసంగమమున । నయ గుణరత్నా ॥ * * * ౧౦౦

కం॥ మనసన్నపు సూక్ష్మాంశము । వినుజల సూక్ష్మాంశ వలన వెలసెను ప్రాణం । బును రెండు గలసిపిండం । బనబ్రహ్మాం డంబనంగ ॥ బరగునువత్సా ॥ * * ౧౦౧

కం॥ రెండురీతుల గనంబడు । చుండేయీమేనిచేత చూచి బయలును । ద్దండత దీని నుళ్ళక్కొని యుండుము దీనందువాంఛ । నుంచకుశిష్యా ॥ * * * * * ౧౦౨

—(మతాలలక్షణము.)—

కం॥ అష్టాంగయోగములనతి । కష్టించె ప్రజలనలెన । కష్టిం చకయీ । స్పష్టమగు బోధవినుసీ । కష్టములన్నియును దొలగి । కడకేగుసుమీ ॥ * * * * ౧౦౩

కం॥ ఇదిగాదు బోధనే । దెల్పెదరమ్మని నీకువేశే । వేరిడి యపలర్ । ముదమున నే బ్రహ్మననుచు । వదరుమనినవాడెమాయ వసుమతిలోనర్ ॥ * * * * ౧౦౪

కం॥ మంత్రయంత్రనులు ముద్రలు । తంత్రంబులు నీకుదెల్పి

ధనమడిగెడియా । మంత్రజ్ఞుల మంత్రములకు యంత్రములకు నీగకు కూన ॥ * * * * ౧౦౫

కం॥ దీపముగతి కన్నులలో । పాపవలెఁ మెలగునిన్ను । పరమాత్మునవఁ । క్షీప్రజలు నలతుఁ దెరుగక । నీపాల్పెరిగుండి నేను నినునమ్మెదు నే॥ * * * ౧౦౬

కం॥ తర్జనులవలనజూపును । నర్జున వర్ణగతనీల మనిశిష్య లసఁ । దార్జన్యగురుడు నీవుని సర్జింపుమ సత్యమనుచు సజ్జన తిలకా ॥ * * * * * ౧౦౭

కం॥ పురుషోత్తముడని పూజలు । నరులొనరింపుదురు భువిని నానాచోట్లఁ । ధర మొదలగు భూతములను । చిరుత శిశువులాడు కొనెడి । చేష్టలరీతిఁ ॥ * * * ౧౦౮

కపి॥ రసమనదగనిదివస్తువ । జసనన్నకదెట్లు లెరుక ప్రభువుకు దెలుసుఁ । రసమైతే విసము సగుణము । ససిగాదా ముచ్చటంత । చెవుల వినుటకై ॥ * * * ౧౦౯

కం॥ ద్వైతా ద్వైత విశిష్టా । ద్వైతులమని కీచులాడు । దయ్యములవలెఁ । ద్వైతాద్వైతవిశిష్టా । ద్వైతులతో కీచులాడ । దగు నేనీకున్ ॥ * * * * * ౧౧౦

కం॥ అనుభవ వేదాంతులమని । తినరాని పదార్థమెల్ల । తినుదుర్జనులఁ । కనబోకుము తద్బోధను । వినబోకుము యెన్నటికి వివేకవిచారా ॥ * * * * ౧౧౧

కం॥ జిహ్వోపస్థ విషయము । లెవ్విగలవో వాటివిడువ లేని గురువులఁ । యెవ్వరుజేరి కొలుతురో । యివ్వసుధను వారు జెడుదు రిదినిజముసుమీ ॥ * * * ౧౧౨

కం॥ పాషండ మతమువారల । వేషంబులు జూచిశిష్య వితతి భ్రమించుఁ । యీమ త్రిబోధెరుగక । దూషింతురు విన్నకన్న । దుర్భాషణాలఁ ॥ * * * ౧౧౩

కం॥ నిజగురుబోధ నెరుంగక । గుజగుజ శిష్యులకు జెప్ప । గురుపులబోధల్ । భుజగవి షోపమ మగునుమి । సుజనౌఘము మెచ్చదట్టి । సుద్దిని పట్టీ॥ * * * ౧౧౪

కం॥ తనుపును విడిబ్రహ్మనునే । ననుమునుపటి నీవిచార । మటుపెట్టిపుడుః । నిను నీతనువును వేరని । యన్నకను పరిపూర్ణ మరసి యవివిడువదగుః ॥ * * ౧౧౫

కం॥ కొందరు వైరాగ్యంబున । కొందరు తీర్థాటనమున । కొందరు కర్మం । బందున వ్రతజపతపముల । కొందరు సటియింతు రిట్టి । కోర్కెల మనుజుల్ ॥ * * * ౧౧౬

కం॥ కొందరు భక్తిత్రయమున। కొందరుయోగములయందు కొందరు జ్ఞానం । బందురమింతురు వారల । కందరికీబోధ యిష్ట । తానానాయనా ॥ * * * * ౧౧౭

—(అశరీరపద్ధతి)—

కం॥ భ్రమరహిత సహిత జనులకు । సుమనుసులను నరులసమము । జూచిన విశ్వం । బమరిలేకుండు నుండును । క్రమమునకలవంటి దగుచు । కడునిజము సుమీ ॥ * * * ౧౧౮

కం॥ కలతనను లేను కలనని । తలపోశెటి వారిమాట । తమకే నిజమా । కలలేనివారు కలవారలు వీరలె యొకరి నొకరు । నరయ రిరువురుః ॥ ** * * * ౧౧౯

కం॥ కలవారికి మేలుకలో । గలవారికి జాగ్రతందు । కల హాము గలదా । కలహించి లేనివారలు । కలవారలెగాని మేల్కు । వారు గారెన్నటికిః ॥ * * * * ౧౨౦

కం॥ సురలంచు దోచుకలవలె । నరుదెంచు మనుబ్రహ్మయందు నఖిలజనంబుల్ । యరుదెంచి యజుని గన్గొని । బిరబిర నానేను నిల్వ । బిడియుంబుసుచుః ॥ * * * ౧౨౧

కం॥ రోగపు చేష్టలు బోయిన । రోగముగలదనినమాడ్కి। నోచక నిన్నున్ । నీకు దైగుకట నుణగిన । నేగలవన నీదుమాట నిశ్చయమటరా ॥ * * * * ౧౨౨

—(జ్ఞానపద్ధతి.)—

కం॥ ఎరుగుట జ్ఞానముదానను । జరిగేపని కర్మమనుచు ।
జనులెన్నిరియా । యెరుకయు కర్మములేనిదె । పరిపూర్ణము వీటి
నీవు । బట్టకుమెపుడున్ ॥ * * * ౧౨౩

కం॥ జ్ఞానంబు సత్వగుణమను । దానికి జన్మించె ననుచు ।
దమోదరుడా । మేనత్త కొడుకుతోనని । జ్ఞానమునకు జన్మమొ
కటి । గలిగెగదోయీ ॥ * * * ౧౨౪

కం॥ పుట్టింది గిట్టుజ్ఞానము । పుట్టిననుచు కృష్ణమూర్తి ।
పురుహూతజుడా । నట్టితన ముద్దుమరిదికి । గట్టిగ వినజెప్పెనిందు ।
కలతేమోయీ ॥ * * * * ౧౨౫

తం॥ జ్ఞానమగు నీవు జ్ఞేయం బైన బయలుగాంచి । జ్ఞాన
మగునినునీవే । లేనంచు దెలియుమని తానా నరునకు వాసుదేవు
డానతి యిచ్చెన్ ॥ * * * * ౧౨౬

కం॥ మనమచలమనదగదు । తగదనుటయు మనమచల
మునకు । తగవేరని రెండని । లేవుమనమచలమని విను మనముళ్ళ
క్కి తెలియు విడుమనము మనన్ ॥ * * * ౧౨౭

కం॥ జ్ఞానము నేననఁనొక్కటె । జ్ఞానము నే వేరటంచు ।
గనబోకుసుమీ । జ్ఞానము వచ్చును బోవును । జ్ఞానాతీతమును
తాను । గాంచినదాకన్ ॥ * * ౧౨౮

కం॥ నీకలను వచ్చిపోయిన । లోకుల లోకములవలెనె ।
లోనిను గనుమీ । నీకలను నీవు మేల్కని । యాకలె నటువలెనె
చూస్తె । యెటు నిల్వవురా ॥ * * * ౧౨౯

కం॥ అందరికల నీకలెకద । అందరు నీకలనువచ్చి । యగు
పడిపోవన్ । కందువుగద నిన్నట్లనె । మందమతీ కనగదోయీ ।
మరిలేననుచున్ ॥ * * * * ౧౩౦

—(ఆకాశ లక్షణము)—

కం॥ చలియించనిదాకాశము । చలనంబే వాయువనుచు । సాటింపదగున్ । చలనమె విశ్వము నేనన । చలనమె తనువెరుక లనిన జగమనినసుతా ॥ * * * * ౧౩౧

కం॥ ఆకాశ మనినశూన్యం । బాకాశంబనిన సగుణ మాకాశమనన్ । కాకివలె నల్లరూపుది । యాకాశము మితములోన నన గుణమ్ముజుమీ ॥ * * * * * ౧౩౨

కం॥ ఆకాశ మనినకాలం । బాకాశంబనవిలంబ మాకాశమనన్ । లోకమున చంచలంబగు । నాకాశము శుద్ధరూప మగువిన వోయీ ॥ * * * * * ౧౩౩

—(అహముయొక్క నిర్ణయము)—

కం॥ అహమేతనువీ విశ్వం । బహమే జీవేశ్వరులన । నహమేతద్వైక్యం । బహమే యహముకు మూలం । బహమణగిననణగు నిన్ని యనఘ చరిత్రా ॥ * * * ౧౩౪

—(భ్రమనిర్ణయము)—

కం॥ భ్రమయనిన పుట్టుకనినను । భ్రమకేనామంబులిట్టి । భ్రమవేనీవుం । భ్రమయీ మేనుజగత్తులు । భ్రమయెరుకయు మరుపురెండు । భ్రమెభ్రమ వినరా ॥ * * * ౧౩౫

—(యెరుక నిర్ణయము)—

కం॥ యెరుకసుమీ బ్రహ్మనినను । యెరుకసుమీ మాయ యనిన యెరుకేజీవుం । డెరుకసుమీ యీశ్వరుడన । యెరుకసుమీ నేనువిశ్వ । మదిసత్యమురా ॥ * * * ౧౩౬

—(మాటనిర్ణయము)—

కం॥ మాటసుమీ నేననినను । మాటసుమీమాయయనిన మరిజీవశివుల్ । మాటసుమీ బ్రహ్మనినను । మాటసుమీ నేను జగము । మాటేసుమీమ్మా ॥ * * * ౧౩౭

—(ప్రతిబింబ నిర్ణయము)—

కం॥ ప్రకటమగు బింబమందున । ముకురము ముకురస్థబింబ । ములు లేవెపుడున్ । ముకురంబువలన బుట్టును । ముకురస్థము దాని వలన । ముకురముదోచున్ ॥ * * * ౧౩౮

—(కల మేలుకల నిర్ణయము)—

కం॥ లేనిసీరాకడే స్వప్నానందము నీకుగురుడు పరిపూర్ణం బున్ । పూని తెల్పి మేల్కొల్పిన । నేననకను నీవుబోన నీమేల్కొ దిరా ॥ * * * * * ౧౩౯

కం॥ కలలో వానికి మేలుక । గలదని గుర్తెరుగవశమే కల మేల్కొసినన్ । కలవాడు గలడె తెలియును । తలపోయుము నిన్ను నీవు తగనీరీతిన్ ॥ * * * * ౧౪౦

కం॥ కలవాడు వానిచదువులు । గలవాతా మేలుకనిన । గను గొను మటులన్ । కలనిన్ను నీవుచదువును । ఫలమేమిక చాలు పెక్కు । పలుకులతండ్రీ ॥ * * * ౧౪౧

కం॥ కలరాజు సకల సంపత్కలితుండై తానుమేలు కొనతే డెచటన్ । కలనిన్ను వానివిధమున । తలపుము దలచితెవేచాలు । ధన్యచరిత్రా ॥ * * * * * ౧౪౨

—(అచల పరిపూర్ణప్రబోధ —

కం॥ తనకుదా నొరులుజణకిన । ధ్వనిబుట్టని చోటబ్రహ్మ । తనుదానొరులున్ । చనకిన ధ్వనిగలచోటని । వినుమాయము లేని మాయ । విడులేననినన్ ॥ * * * ౧౪౩

కం॥ మనసుకు వాక్కుకు దెలియని । ఘనవస్తువు బయల టంచు గనియారెంటిన్ । వినునను విశ్వముగాగని । వినుమూలము లేనివీటి । విడరాశిప్యా ॥ * * ౧౪౪

కం॥ ఏనిర్ణయమును జేయుడు । నేనని మహాత్ముడెపుడు ।

నేననువాడై । నానావిధాల వదురును । నేననుతనవంటివారి । నెప్పు
డుగనినఁ ॥ * * * * * ౧౮౫

కం॥ మలుకలు తేపితో ౖవను । చులకనగా దెలియువచ్చు ।
సుజనులకెల్లన్ । తలపదగు దీని నెప్పుడు । మలకల త్రోవలకుబోక
మాన్యచరిత్రా ॥ * * * * ౧౮౬

కం॥ నామాట నమ్మవేమో । నీమానసమెరుగకంటి నేనీ
మాటన్ । నామాట షద్యమైనను । యేమారకు దీన్నినీవి కెప్పటి
కప్పా ॥ * * * * * ౧౮౭

కం॥ సిద్ధాంతోక్తులు ఇవి । నీబుద్ధికి దెలిసుండి చదువ బోకు
మువీటిన్ । ఒద్దుల వినుమనవారలు । యుద్ధమునకు కాలుద్రవ్వు ।
చుందురు పెలుచన్ ॥ * * * * ౧౮౮

కం॥ ముద్దుగ యీగ్రంథంబును । పెద్దలముందరవచింప పిరు
దివిడుకుమీ । దిద్దెవరు తప్పులున్నను । వద్దనకను దిద్దనిమ్ము ।
వరకీర్తినిధీ ॥ * * * * * ౧౮౯

కం॥ నేనుగల షైను లేదని । మేనునవనీవుండియిట్లు । మిదు
కటనేలా । మేనును విడిచను వినియెద । మానుగ నీవనక
యున్న । మాయువెనుమీన్నా ॥ * * * ౧౯౦

కం॥ కట్టెలు పిడుకలు లేకను । యెట్టుంబలె నిప్పునిల్వ ।
కేగునో పుడమిన్ । అట్టుంబలెనే నీవును । యిట్టిశరీరంబు లేక ।
నెందుదువురా ॥ * * * ౧౯౧

కం॥ తనువునే గాననంటె । ఘనసుఖదుఃఖములు రెండు ।
గనుపడెనీవై గనుకతనువునీవొక్కటె । వినరానామాటనిట్టి ।
వెరినబడకన్ ॥ * * * * * ౧౯౨

కం॥ ఎరుకలేనట్టి బయులున । బిరబిర నరుదెంచి యెవరు ।
బిలువని దేతా । నరసి పరిపూర్ణమున్నది ॥ యెరుకేగితె షాలులేని ।
దెరుకని లేకన్ ॥ * * * ౧౯౩

కం॥ తనువునే గానవంటివి । వినుసుఖదుఃఖములు నెవరి విర నాత్రోడక్ । వినజెప్పేము నేవినియెద । తనయాత్మప్రీతివనిన్ను । దండింతుజుమీ ॥ * * * * ౧౫౪

కం॥ అందరిమాటలకురికే । వెందుకు నామాటనమ్ము మిదె చాలును । యీ యందను లేని జయలుగని । యందున నీలేమి యెరిగి । యరిగితె సరిరా ॥ * * * ౧౫౫

కం॥ నాబోతు రుచికీరుచినిడు । నీబోధ నపేక్షచేత నేర్చిన వారిక్ । యేబాధలు బాధింపవు । బాబూయిది నీవునేర్చి । పతి యింపగదే ॥ * * * ౧౫౬

కం॥ తాము తమ తప్పునెరుగక । నామాటలు తప్పులనుచు నవ్వేజనముల్ । సామాన్యులనుచు దెలియుము । నిమానసమందు లెస్స । నిరుపమ సుగుణా ॥ * * * ౧౫౭

కం॥ దప్పుప్పున జనినట్లుగ । నిప్పున చలిబాసినట్లు । నిజ మోగిరముల్ । వొప్పుగ దిన్నప్పుడెత్తుద । ధప్పినగతి బోధవిన్న । దప్పునుబాధా ॥ * * * * ౧౫౮

కం॥ సాధనలు జెప్పిశిష్యుల । బాధలబెట్టెటి గురుని । బాట వదిలియే । బాధలులేని బోధను । సాదుల సేవించి వినుము । సద్గుణ శాలీ ॥ * * * * * ౧౫౯

కం॥ బోధలకెల్లను గురువగు । బోధసుమీ దీన్ని నీకు । బోధి స్తినియీ । బోధను వదలకుమెప్పుడు । సాధుజనస్తుతవివేక సతతా శోకా ॥ * * * * * ౧౬౦

కం॥ నీమదికీ నిజబోధను । ప్రేమతో నాటించదలచి । పెక్కు విధముల్ । నేమొదలుబెట్టి చెప్పితి । దేమాత్రము రాత్రిపగలు । యేమారకుమీ ॥ * టీ * * ౧౬౧

కం॥ నేనీకు జెప్పబూనిన । యీనిజసద్బోధ మనసు । కిమి డీన వెనుకక్ । నీనా పనిదీరునురా । వోనాముద్దులకు మార । వోనగధీరా ॥ * * * * * ౧౬౨

కం॥ ఎన్నో గ్రంధజలధులను । తిన్నగ మథియించిచూస్తె । తేలెనుసారం । బున్నబయలుగని మృషయగు । నిన్నుఁ నీమేను మృషని । నిలువకు మనుచుఁ ॥ * * * ౧౬౩

కం॥ కప్పురము నిప్పుగలసె । చొప్పున వెలి గవలకండ్ల । జూస్తుండగనే । తప్పున గనరాదట్లనె । యిప్పుడు నినునన్నుబోధ ॥ నెరుగుము బుద్ధిఁ ॥ * * * * ౧౬౪

కం॥ దీవించియిస్తినేసీ । సేవించిన సేవమెచ్చి । చిత్తము లోనఁ । కావించు మెపుడుగానము । భావించిది ముఖ్యమనుచు । పావనశీలా ॥ * * * * * ౧౬౫

—(హీనగురుశిష్యోభయ లక్షణము.)—

కం॥ ~~ఈ~~వికాశించుగురుడును । నావద్దొక కాసులేదు నన్నడు గకుపో । పోవయ్య యనెడి శిష్యుడు । కేవల హీనాత్ములనుచు । కీర్తింపదగుఁ ॥ * * * ౧౬౬

కం॥ దేవుడు తేతెమ్మనునా । జీవుడు లేదనుచుమదిని । శిడీ ముడి పడునా । భావమున దెలిసి యిద్దరు । నావిధమున నడువవల యు । నందరు మెచ్చఁ ॥ * * ౧౬౭

కం॥ గురుశిష్యుల లక్షణములు । గురుశిష్యుల బోధరీతి గురు గీతార్థం । బెరిగిన నరులకు మెప్పగు । నెరుగనియా మూఢనరుల కిష్టతియౌనే ॥ * * * ౧౬౮

—(గురుశిష్యోభయ లక్షణము)—

కం॥ తనసంతతి పైగలదయ । తనశిష్యుని మీదనుంచ దగు గురుడెపుడుఁ । తనధనము మనసు తనువును । తనగురునివటించు దల్చ । దగుశిష్యునకుఁ ॥ * * * ౧౬౯

—(నీతి ప్రబోధము.)—

కం॥ కోటివిధంబుల జెప్పిన । చేటొదవేటి తనదు పూర్వ । చేష్టలు విడకఁ । చాటున నేటున ద్వివిదము । గాటన మొనరించు నతని । కతుకునెబోధా ॥ * * * ౧౭౦

కం॥ బంగారువంటియీ । బోదాంగీ కరణులనుజేరి యుదివిని వారిన్ । భంగపరచ దలచెడియా । వెంగళులకు జెప్పకుమని వేడెద నిన్నున్ ॥ * * * * * ౧౭౧

కం॥ ప్రాకటముగ నిద్దురయిక । యేకధలను వినినరాదు । యీబోధందున్ । రాకుండ దేమిచిత్రెము । ప్రాకృత నరమూక కెల్ల పావనచరితా ॥ * * * * * ౧౭౨

కం॥ క్రొత్తదంపతుల కూటమి । నెత్తెరగున లేమలంత । నిదురలుబోకన్ । మొత్తముత్తై కనునటునలె । బత్తలదిరిగేటిచిన్ని బాలలకగునే ॥ * * * * ౧౭౩

కం॥ మనసరయక ప్రజలను విను మనిచదువకుబోధ బాధ । యనియిండ్లల్లో । పనులన్ని యాదిజేసుక । చనియెదరా సమయ మంద । సహ్యామునసుతా ॥ * * * ౧౭౪

కం॥ వీనుల వినడీబోధను । నేనేబ్రహ్మానని నిక్కి । నీల్గెడి వాడున్ । మానికముగానవచ్చిన । దానినిరాయనుచు దలచు । తార్కికునిగతిన్ ॥ * * * ౧౭౫

ఒకరువిని మెచ్చవలెనని । సకల పురాణములువేద శాస్త్ర శ్రౌత । ప్రకరమును నేర్చువిద్య । న్నికరంబీబోధమెచ్చ నేర్చునె సుమతీ ॥ * * * * * ౧౭౬

కం॥ సాధారణముగదెల్పకు ॥ మీధర మానవులబిల్చి యీ బోధను । బల్ మేధానిధి యాచించిన । బోధించుము వద్దులోభ బుద్ధి సుబుద్ధీ ॥ * * * ౧౭౭

కం॥ ఏబోధ శిష్యులకుగల । యాబాధల నణచివేయు నదె సద్బోధా । ఆబోధ యేదియనినను । యాబోదే సుమ్మిదిన్ని యిక విడువకుమీ ॥ * * * ౧౭౮

కం॥హెచ్చైన బోధదెల్పె । సచ్చరితుల కియ్యలేరు జనులు ధనంబుల్ । గచ్చులుగొట్టెదిచ్చుల । కిచ్చినక్రియ నిట్టి నృతతి । నేమననోయీ ॥ * * * ౧౭౯

కం॥ కాకులవలె కూకలిడే । లోకులకీ కలకుబెదరి లోగుంద

కటర్ । మూకత్వమూనుచాలు । వివేకుడవైయ్యుంటివేని, వినినా మాటా ॥ * * * * * ౧౮౦

కం॥ పెద్దల నెవరిని జూచిన । ముద్దుగమాట్లాడీవారు। ముదమునజెప్పె । సుద్దుల కడ్డము జెప్పక । వొద్దికతో మ్రొక్కివినుమ । వోపుణ్యాతమా ॥ * * * * ౧౮౧

కం॥ తనహితవెరుగని మనుజుడు । వినదాప్తజనోక్తి దుష్ట ॥ వృత్తిగల సుయోధనుడు । దశాననుడు - విహితజనవాక్యము వినక కాదే । సమసిరిరువురుర్ ॥ * * ౧౮౨

కం॥ హద్దుసుమీ గురువాజ్ఞన । ముద్దుసుమీ గురునిసేవ । ముదమున జేయర్ । పద్దుసుమీ యిట్లుండుట । వద్దుసుమీ గురుని తోటి । వాదించుటముల్ ॥ * * * ౧౮౩

కం॥ జంబాల పోతుగోరున । సంభవ నాశములబాపు । చక్కని బోధర్ । కుంభిని పంచ నకుండునె । రంభాసంభోగవాంఛ రంబునుగనినర్ ॥ * * * ౧౮౪

కం॥ ఎందరుదూషించితె యేమందురు మనవారెకాని । యన్యులెనీవా । యందరితో వాదించక । నందంబా నిట్టిబోధ । నరయరతంద్రీ ॥ * * * * * ౧౮౫

కం॥ కోపమె పాపంబనబడు । కోపమె. హంకారమనుచు । కొనియాడబడుర్ । కోపమె తాపంబనబడు । కోపమె మృత్యువనబడును । కుటిలవిరహితా ॥ * * * ౧౮౬

కం॥ చెప్పదోణంగెను మునుతా । జెప్పని ముచ్చట్లుకొన్ని । సేమము కొరకై । యొప్పులకుప్పావోమా । యప్పాయని దువ్వుకొనుచు । నతిదయతోడర్ ॥ * * * ౧౮౭

కం॥ ఒప్పకుమీ పరబోధల ॥ తప్పకుమీబోధనెపుడు । దలచుట మదిలో । దొప్పకుమీసచ్ఛిష్యుల । చెప్పకుమీ దీన్నిదుష్ట । చెనటులకెపుడుర్ ॥ * * * ౧౮౮

కం॥ కూడకుమీ దుర్జనులను । వీడకుమీ సాదుమనుజ వితతి

స్నేహం । బోడకుమీ గురుసేవకు । పాడకుమీ పరులనిందల పాటల రీతిన్ ॥ * * * * * ౧౮౯

కం॥ మీరకుమీ గురువాజ్ఞను । చేరకుమీ దుష్టులంత । చేరినచోటన్ । దూరకుమీ బోధనువిని । ఏరకుమీ సాదుజనుల యందునతప్పుల్ ॥ * * * * ౧౯౦

కం॥ జనులనలె జరుపుపనులను । ననునిను జనవితతిదిట్ట ననువకుమెపుడున్ । నినునీవు బాగడుకోకుము । నినుబోలరటంచుజనుల । నిందించకుమీ ॥ * * * ౧౯౧

కం॥ శ్రద్ధబోధందునిలిపి ॥ అశ్రద్ధను నీసేప్పచేత ఝాడించితివా । బద్ధత్వమంతబాయును । బుద్ధికి సరిపడితేదన్న । బూనగదోయీ ॥ * * * * * ౧౯౨

కం॥ సంశయమె జన్మహేతువు । సంశయమే గురునిమాట చవిగొననియదీ । సంశయమె కీడునొదవును । సంశయమెడబాస్తివేని । చాలుననత్రా ॥ * * * ౧౯౩

కం॥ నరులంతమెచ్చనడునను । హరిహరశతముఖాము రాదులకైనన్ । తరముగాదనగ మనకిక । తరమానన నశమెచూడు । ధాత్రినిపుత్రా ॥ * * * * * ౧౯౪

కం॥ అందరిని చణుకుచుందురు । కొందరు దుర్మార్గవృత్తి । కుటిలజనంబుల్ । యందరి నొగిచ్చి కరునుచు । మందలవలె కోతులుందు । మాడ్కినికుర్రా ॥ * * ౧౯౫

—(గురునిర్ణయము)—

కం॥ సదమలగురువెవరనినను। యదుగోబయ లిదుగోలేని । యాగురుతెరిగే । టిదగు శరీరముదీనిని । వదులుమనుచు నీకుజెప్ప । నచ్చినవారే ॥ * * * * ౧౯౬

కం॥ దిచ్చుతనపు శిష్యునిమది । నొచ్చినధనమియ్యడనుచు। నూహించిమదిన్ । యిచ్చకములాడబోకను । చెచ్చెరఝాడించువాన్ని । సద్గురుడైతే ॥ * * * ౧౯౭

—(నిజశిష్య నిర్ణయపద్ధతి)—

కం॥ గురుడుతన నెంతమెచ్చిన । వరశిష్యుడు లొంగితిరుగ వలయునుమదిలో । మురిసి భయభక్తిలేకను । తిరిగిన చేటొదవు నిజము । తెలియగదోయీ ॥ * * * ౧౯౮

కం॥ శూరత్వమాత్మపనికై । వైరాగ్యము గురునిగొల్చు । వర్తనకెపుడున్ । యారీతి వృత్తిగలిగిన । నారీనరులేగిచనరె । నరకములోనన్ ॥ * * * * ౧౯౯

కం॥ మైత్రైన బోధవినుటకు । చాలావిఘ్నములు వచ్చి సమకూడినయే । లీలన్ విడుసచ్ఛిష్యుడు । వాలాయము బోధయుండె । వర్తించుజుమీ ॥ * * * ౨౦౦

కం॥ గురుకనుసొజ్ఞనుగనుగొని । పరిచర్య యొనర్చుచుండు భక్తుడు భక్తిన్ ॥ పరిపూర్ణబోధజెందును । పరమార్థాదారప్రచండ । బంగరుకొండా ॥ * * * ౨౦౧

కం॥ కమలంబులున్న కొలనుకు భ్రమరములే తెంచినట్లు । బాగుగబోధన్ । తమమదిగోరి గురునిపద । కమలములను గొల్వ సుజన । గణమే తెంచున్ ॥ * * * ౨౦౨

కం॥ త్ర్యక్షుని నిందించినయా । దక్షునిగని ప్రాణమిడిన । త్ర్యక్షు సతివలెన్ । యీక్షితి తనదేశికుని । నుపేక్షించిన జనుల తాను । పేక్షించదగున్ ॥ * * * ౨౦౩

కం॥ గురుని కపరాధియగునా । నరనాదుని ద్రుపదునొంచు । నరుని విధమునన్ । ధరసచ్ఛిష్యవరుడు తన గురుశత్రునిచేతనైతె । క్రొవ్వణచదగున్ ॥ * * * * ౨౦౪

కం॥ పతిభక్తిగల యువతివలె । సతతము గురుభక్తి గలిగి । సచ్ఛిష్యుడిలన్ । స్థితిగుదుర సేవజేయును । ప్రతిరహితాద్భుతచరిత్ర పరమపవిత్రా ॥ * * * * ౨౦౫

—(బోధకు అనధికారులు)—

కం॥ మనసున నొక్కటి దలచు । వాక్కుననొక్కటి బలుకు

చుండు । కుటిలుడు మరితా । తనువునవొక్కటి జేయును । విను వానికి బోధదెల్ప । విహితమటోయీ ॥ * * ౨౦౬

కం॥ గురుడుతనయాజ్ఞలోపల । చరియింపగగోరునట్టి శిష్యున కెపుడున్ । దురితంబు వృద్ధియైతా । నరకమునన్ గూలకున్నె । నరనుత చరితా ॥ * * * ౨౦౭

కం॥ సురవరుడహల్యకోసము । మరులొందిన రీతినెపుడు । మగుదురురజ్జుల్ । పొరుగూరు సాధులకుతమ । పురమునగల సాదు లందు ॥ బుద్ధినిలుపకన్ ॥ * * * * ౨౦౮

కం॥ కనకసుమగంధవాసన । తనకొనగాదలచిషట్పదము గొన ఢటులన్ । వినదులేనహామె బ్రహ్మం । చనిపక్కె నృతతినిల్వ । ననీయీబోధన్ ॥ * * * ౨౦౯

కం॥ జఠరజ నితులై ననుబహు । కఠినమనస్కులకుఘోర । కలుషాత్ములకున్ । శఠులకు జడమతులకివకు । పఠనాసక్తులకు బోధ పట్టుమటంచున్ ॥ * * * • * ౨౧౦

—(అధికారి నిర్ణయము)—

కం॥ మనుసున వాక్కున తనువున । పనియొక్కటె జరుపునట్టి । భక్తునికిదయున్ । వినుపించుము వినుమని । యీఘనబోధను వానికతుక । గలదుడుగకుమీ ॥ * * * ౨౧౧

—(శిష్యవిజ్ఞాపన)—

కం॥ అనిగురుడు బోధజేసిన । విని శిష్యుడు హర్షమంది । వేడుకతోడన్ । తనగురునితోటి విజ్ఞాపన మీరీతిగ నొనర్చె । పటువాక్ప్రౌఢిన్ ॥ * * * ౨౧౨

కం॥ నాకొరకు కష్టపడితిరి । మీకై మీరిటకువచ్చి । మిము బాగడుటకా । కాకోదరేశుడోపం । డాకార్యము నాతరంబె యచల మనస్కా ॥ * * * * * ౨౧౩

కం॥ తల్లివి దండ్రివి దాతవు । వల్లభుడవు బాంధవుడవు । వసుధీశుడవున్ । తెల్లమిగ దేవుడవు - నీ వల్లగదా యిట్టిబోధ । వర్తన వినుటల్ ॥ * * * ౨౧౪

—(గురుని కోరిక)—

కం॥ అనిశిష్యుడన్నమాటకు । మనమున హర్షించి గురుడు మరియిట్లనియెన్ । వినవోయి శిష్యరాయా । వినినాకోరికనుదీర్చ వేడుకయైనన్ ॥ * * * ౨౧౬

కం॥ నేజెప్పినట్ల జెప్పర । నేజెప్పిన బోధలెస్స నీకతికుంటె । నేజూతు నీచమత్కృతి । రాజితసుగుణైకసార । రమ్యవిచారా ॥

—(శిష్యప్రబోధము.)—

కం॥ అనిగురుడు తనను బల్కిన । వినిశిష్యుడు లేచిమ్రొక్కి వినుతించి ముదం । బునజెప్ప దొణగెమునుతా । వినినట్లుగ గురుని మ్రుదికి । వేడుక వొప్పన్ ॥ * * * ౨౧౭

కం॥ నేమొదలులేని మేనును । నాముచ్చట స్వప్నమనుచు నమ్మదగునుమీ । నేనేలుకొన్నలేనని । నాముచ్చట నేనునిల్వ నరఘుడినైనన్ ॥ * * * ౨౧౮

కం॥ లేనినే లేకవచ్చిన । నేనేగిన నుండుబయలు । నేనెరుగనుయీ । నేనుండి దాన్నిగనుగొని । నేనేగితె మరలబుట్ట । నికనెన్నటికిన్ ॥ * * * * * ౨౧౯

కం॥ లేని నారాకపోకలు । దేసందున దోచబడె । నదేయలుసుమీ । దానిని గురుకృపచేగని । నేనేగిన రానుపోను । నిజమెన్నటికిన్ ॥ * * * * ౨౨౦

కం॥ తనువుకు నాకును వేరని యనగూడదదెట్టులనిన । నన వర్తింబున్ । పనులన్ని తనువునేలేకను । జేయగ వశముకాదు । కావుననామీ ॥ * * * ౨౨౧

కం॥ ననురమ్మని పొమ్మనితా । ననదుసుమీ బట్టబయలు । నాకర్త నేనే । తనువును జగమునుగైకొని । చనుదెంచుట చనుట నాకు । సహజముతండ్రీ ॥ * * * ౨౨౨

కం॥ ప్రకటమగు బట్టబయలున । సకలముతో లేకవచ్చి । చనుధర ఘుడియున్ । నొకకోటిమాట్లనేరా । నొకనేళ్ళను లేనటంచు । నూహాపాడమినన్ ॥ * * ౨౨౩

కం॥ లేనినే నెరుగకుండిన । మేనుండదు నేనునిల్వ । మేనుం
డేకయీ । మేనగు నాజోలొల్లని । దానిని గుర్తెరిగి నేను । తలగితె
చాలుక్ ॥ * * * * * ౨౨౪

కం॥ మనము మనపెద్దలందరు । చనుదేరక మునుపువారు ।
చనినక్ గలయీ । ఘనమునుగని - మనమేగిన । చనదుగదా
మనలబోలి । సారవిచారా ॥ * * ౨౨౫

కం॥ నేను మజ్జననినేనే । నేనికి జనకుడను నేను । నేను
లోకటిన్నై । దేనందు సంచరింతుమొ । దానినిపరిపూర్ణమనుచు
దలచెదనయ్యా ॥ * * * * ౨౨౬

కం॥ నేనున్నదె నేలేకను । నేనెరుగను నేనులేక । నేనిల్వ
నుయీ । నేనుకు నేనేమూలము । గాననుమము నేమెసృజన ।
గావింతుమయా ॥ * * * * ౨౨౭

కం॥ నేనిల్వ జగములేకను । నేనేగిన జగములేదు । నిజమీ
జగముక్ । నేనును లేనప్పుడుగల । దానిని పరిపూర్ణమనుచు । దల
పోయదగుక్ ॥ * * * * ౨౨౮

కం॥ లేనినే మాయమైనను । మానవులది మరుపుమూర్ఛ ।
మరణంబునుగా । దానిద్రయు సిద్ధిద్రిన । నేనవివిని మృషనినమ్మ ।
నేర్తునెవాటిక్ ॥ * * * * ౨౨౯

కం॥ పనుభాష్యములను శాస్త్రను । జనములునను గట్టి
యుంచి జనక నిలుతునా । చనునొత్తు నాకునేనై । కనుక నెనను
నమ్మరెపుడు । ఘనులగువారల్ ॥ * * ౨౩౦

కం॥ నానాభాషలచేతను । నానావిధశాస్త్రతతుల । నను
నమ్ముట్టకై । నేనేరచించిపెట్టితి । నానాదేశములయందు । నరరూ
పముననక్ ॥ * * * * ౨౩౧

కం॥ ఒకచోట నవ్వుదును । వేరొకచోటను మిడుకుచుందు
నొకచోటనునే । ప్రకటముసుదు లేకుందును । నొకచోటనుయిట్టిచేష్ట
లుండునునాకుక్ ॥ * * * * ౨౩౨

కం॥ కావేటి కాలువలవలె । నావల్లనె కల్పనాను । నానా విద్యల్ । యీ విశ్వమందువిశ్వము । నావెంటనె వచ్చుపోవు ॥ నావలెనెసుమీ ॥ * * * * * ౨౩౩

కం॥ నేనాడదాన నాదును । నేనేమగవాడనాదు । నేనే నన్నుగ । నేనీవటంచుగూడుదు । నేనేనను జరుపమనుప నీగుదు సుమీన్నా ॥ * * * * * ౨౩౪

కం॥ నేనుల మేనులకుప్పను । నేనుబయల్ నన్నెరుగదు । నేచనుదొతుగ । మేనై నిమిషములోనిది । మానుగనావృత్తినేనె మాయెనుసుమీన్నా ॥ * * * ౨౩౫

కం॥ నేనుగాకొకటిశుద్ధ । జ్ఞానము గలదనుచు బల్కు । జ్ఞానులమాటల్ । పూనివినదగదు – శుద్ధ జ్ఞానంబన నేనె నేను । లేనిది యానే ॥ * * * * ౨౩౬

కం॥ నేమాత్ర ముందున నియెను । నామాయల కూతలన్ని యరసిన సుప్తిగ । యేమాయె మరణ మప్పుడు । యేమాయెను గురునిమాట నేమాయె నయా ॥ * * ౨౩౭

క ॥ నేనన్న నహ మహంబన । నేనుసుమీ యహమటంచు నేనెప్పుడంతే । నేనపుడు బుట్టుటది । జన నేను గతించుట మటంచు నీవెరుగయ్యా ॥ * * * * * ౨౩౮

కం॥ నేనన నాలవ దేహము । మేనన నాలోని మూడు మేనులు సుమీన్నా । నేను మేనన నవొక్కటై కానిది తనమూల మరయు । గనరాదు సుమీ ॥ * * * ౨౩౯

కం॥ అంగము లింగము గలసుటె । లింగ శరీరం బటంచు లెక్కకు వచ్చెగ । లింగం బంగము నెడసిన । లింగము శక్త్యాను నేనె లింగంబనినగ ॥ * * * ౨౪౦

కం॥ లింగము విక్షేపంబన । నంగం బావరణమునిన నగునీ రెండే । లింగ శరీరము దీనికి । భంగము తనమూల మరయు బడి నప్పుడెసుగ ॥ * * * * * ౨౪౧

కం॥ ఎరుకన మరుపన రాసిది । పరిపూర్ణం బీశ్వరుడన బడు నెరుకెరుకన్ । మరచిన జీవుండనబడు । నెరుకచలము । నెరుగ నరుగు । నెరుక మరుపులున్ ॥ * * * ౨౮౨

కం॥ ఎరుకన సత్వగుణంబని । మరుపన తామస మటంచు మరి యీ రెండున్ । సరియైన రాజసంబని నరులెన్నిరి మూటివిడువ నర్హము సుమ్మా ॥ * * * * ౨౮౩

కం॥ నన్నెరుగ నట్టి బయిటన్ । యెన్నడు లేనట్టి నేను యీ విశ్వమునై । వున్నట్టు లుండి నేలేందున్నది గని । నేనుబోతే దుందణగుసుమీ ॥ * * * ౨౮౪

కం॥ ఈ యచల మొకటి బ్రహ్మని । మాయా మయమైన విశ్వ మంతయు । నేనంచాయ మెరుంగక ననునరు । లీయడ బ్రహ్మంబటంచు లెక్కిడ నగుదుర్ ॥ * * * ౨౮౫

కం॥ భూమనుభద్రాచలమని । రాములనుచు లేని । నన్నర క్షణమున నే । మీమాట నెరిగుళ్ళక్కిని । నామాటను మరచియు నికి నయమని తోచెన్ ॥ * * * ౨౮౬

కం॥ నాగురుడు నాకు దెల్పిన । యీగురు బోదంత మీకు యిప్పుడు నేనున్ । బాగుగ విన జెప్పితిసుమి । యోగురువర్య యని శిష్యు డూరక యున్నన్ ॥ * * * ౨౮౭

—(గురుని హర్షము)—

కం॥ విని శిష్యుని వచనోక్తులు । మనమున హర్షించి గురుడు । మస్తకమున జెయ్యునిచి తొడమీద జేర్చుక తనశిష్యుని మేనునివిరి తాసిట్లనియెన్ ॥ * * * * ౨౮౮

కం॥ నీవంటి ఘట్టి వాడిక । భూవలయము నందు ముందు బుట్టడు వెనుకన్ । నేవిన లేదున్నాడం । చీవేళ్ళకు నిన్నెచూస్తి నిట భళి శిష్యా ॥ * * * * ౨౮౯

కం॥ చందురుని చీమ ముద్దాడిందని నట్లిపుడు । నీవు యీ

సద్బోధర్ । జెందితివి నీకుసరి జగ మందెవ్వరు లేరు నిన్ను మది మెచ్చితిరా ॥ * * * * * ౨౯౦

—(గురు దక్షిణ)—

కం॥ అని మెచ్చి యేమి యిచ్చెద । నని గురుదక్షిణ నటంచు నతడడిగిన నన్నని పల్కె శిష్యరత్నము । వినియిది యిక ముట్టబోక విహరించు మనర్ ॥ * * * ౨౯౧

—(బోధ స్థితి నిర్ణయము)—

కం॥ విని శిష్యుడు గురుమూర్తిని గనుగొని చిత్తమున ప్రీతి మగా నిలిచున్నర్ । తనశిష్యుని హస్తములర్ గొని దగ్గరదీసి కొని కొడుకా యనుచుర్ ॥ * * ౨౯౨

కం॥ పరమ హంసాశ్రమ ధరుని । పరిపూర్ణపు బోధవాని పనులు సమమె । వార్నెరు గెరుకక నుతి నిందలు । గనపిన తత్వలము ప్రజలకగు నిజము సుమీ ॥ * * ౨౯౩

కం॥ అర్థము దెలియక గ్రంథము । వ్యర్థంబని నిందజేయు వ్యర్థుల మాటల్ । వ్యర్థములని యీ గ్రంధం । బర్థము సద్గురుని వలన బాగుగ వినుడీ ॥ * * * * ౨౯౪

కం॥ ఈ చెప్పిన గురుబోధను । తాచెవి నిడి బయలుగాంచి తన లేమినిజంబై చనియె శిష్యుడప్పుడు । లేచెను గురు డనలమాట లేదామీదర్ ॥ * * * * ౨౯౫

—(గ్రంథ సమాప్తి)—

కం॥ శరధి కరితురగ శీతకర (౧౭౮౪) పరిమిత మైనట్టి శాలి వాహన । శకమందు రచిస్తి మాఘ పౌర్ణిమ । నరకివి దుందుభి యనేటి వత్సర మప్పుడర్ ॥ * * ౨౯౬

కం॥ పది యిరువై యైదులు యీ । పదముల కందములు వీట్ని (౨౯౦) పదయూ మతమ్మై । ముదమున మీరు వినెదరని మదిలోపల దలచి చేస్తి మానవులారా ॥ * * ౨౯౭

కం॥ ఇతర మెరుంగని సతమందతి మృషయై కానుపించు। నట్టి మనము। యీ కృతి గురు శిష్యులు । వారల యితరేతర వాగ్విలాసలివి మృషిలు సుమీ ॥ * * ౨౫౮

—(గ్రంధ ఫలశ్రుతి)

కం॥ ఎవరీ పద్యము లన్నియు। వివరింతురో వారికెల్ల విద్యా విద్యల్ । దవిలి బాదింప వెన్నడు। భవనాశ స్థితులు లేక ప్రబలు దురెపుడున్ ॥ * * * * ౨౫౯

కం॥ పాటసుమీ భక్తులకిది। బాటసుమీ బోధజెంద భ్రమ రాకుండన్ । కోటసుమీ కందములను। తోటసుమీ దీన్ని తొలగ ద్రోయక వినుడీ ॥ * * * * ౨౬౦

కం॥ ప్రతి దినము జదివి యవరీ ప్రతి నర్చన జేతురట్టి ప్రజ లకు బోధ స్థితి కుదుర గలదు। గురుకృప కతి పాత్రులు వారు వారి కద్దము. గలదే ॥ * * * * ౨౬౧

ఇతి శ్రీమద్భాగవత కృష్ణ విరచిత తురాతురోపాధి
ద్వయ దోషరహిత పరమ తత్వ కంద పద్య
ములు ప్రబోధ చూడామణి
సంపూర్ణము.

శ్రీ సద్గురు మహారాజుకు జై.

ఓం

శ్రీసద్గురు పరబ్రహ్మణేనమః

శ్రీమద్భాగవత కృష్ణస్వాములవారి స్తోత్రం

భక్తిపూర్వకముగా చేయబడిన

సీస పద్యములు.

—(౦)—

సీ॥ గురుపుత్రులార మద్గురుమూర్తి స్తోత్రంబు । రచియింప బూను నావచనములను । వినవేడ్క గలిగిన వినరయ్య వినిపింతు । తప్పులుండిన వాటి దాచబోక । దిద్దవలసినది మీ దేశికేంద్రుని. మీద । మీకుభక్త్యున్నట్టె నాకుగలదు । గాని మీవలెనేను కవిత జేయగజాల । చాలనంచని విడజాలతోచి ॥ నట్లుజేయుదు మీరంద రభయమిడిన । ననుచు విజ్ఞాపన మొనర్చి యాజ్ఞగొంటి । భాగవత వంశభవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్ర ॥ ౧

సీ॥ శ్రీకాంతతో బుట్టు చేకదాయనజాలు । మోమున చిరునవ్వు మొలకలెత్త । అరవిందములకిందు పరుపజాలినగొప్ప । కనులందు కరుణదా గడలుకొనగ । కోటి మన్మథులైన దీటుగానటువంటి । సుందరత్వము మేను సందడింప । అజ్ఞాన వృతతి మోహాతిరేకమడంచు పలుకుల నమృతంబు జిలుకుచుండ । నభయవరదానములు చేతినాశ్రయింప । వచ్చి కనుపించుక నెదనావాంఛదీర । భాగవతవంశ భవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ ౨

* * * *

సీ॥ సారిమాపసిడి జల్తారంచు ధోవతి । కటిభాగమునజేరి కాంతులీన । పగడాల డాలును నగజాలు కుళ్ళాయి । తలమీద గూర్చుండి ధాటుజేయ । అతిచిత్రపటవి నిర్మితమైన కవచంబు ।

అద్దినట్లుగ మేనునావరింప । పాటలద్యుతిగల్గు పంచతో జతగూడి । ముతుకదుప్పటిమీద మురుపుజూప । కామధేనువుభుజమెక్కి గంతు లిడగ । వచ్చికనిపించుక నెదనా వాంఛదీర । భాగవతవంశ భవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ * ౩

సీ॥ మంచిగంధము కుంకుమనుగూడి నొసలందు । మూడు రేఖలు గల్గి ముద్దుగుల్క । రజతసూత్రాన్వితరమ్యప్రవాళ । హార ము కంధరప్రదేశమున వ్రేల । మిళితమై యొకవ్రేల మేలిమిబంగారు వుంగరంబులురెండు చెంగలింప । స్మరసతికుచముతో సరిదూగు మా రేడు । బుర్ర హస్తమునందు విర్రవీగ । గురుని పేరు వచింపుచు పురముదిరిగి । వచ్చికనిపించు కనెదనా వాంఛదీర । భాగవతవంశ భవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ * ౪

సీ॥ కుంభినీధవుడైన గోవిందుడిలమీద । జంభభేదికి యను । జన్ముడగుచు । అదితిగర్భమున కశ్యపునకు వామన । మూర్తియై జన్మించి ముదిమితోడ । యాచకాగ్రణివేష మమరదాల్చి తమ । కులధర్మమనెకదా బలినిజేరి । యాచించె నొకటి రెండడుగుల మేదినీ । తలమును ద్విజులది దలచికాదె । భిక్షమెత్తగబూనిరి బిడి యమేల । భిక్షమే బ్రాహ్మణకులాని కక్షయమగు । భాగవతవంశ భవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ * ౫

సీ॥ ఈజోలెతోగదా యిన్నాళ్ళు మీతండ్రి తాతముత్తా తలు ఖ్యాతిగొనుడ । యీజోలెతోగదా యిన్నాళ్ళు మీరంత । శుభశోభనములను చూరగొనుట । యీజోలెతోగదా యిన్నాళ్ళు మీరైన । భూసురోత్తములచే పొగడబడుట । యీజోలెతోగదా యికనైనమీరలు । బ్రతికినన్నిదినాలు మెతుకుదినుట । గాన యీ జోలె మంచిదే మానకయ్య । భిక్షమే బ్రాహ్మణకులాని కక్షయ మగు భాగవతవంశ భవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ * * * ౬

సీ॥ గ్రంథమొక్కటినీవు కందార్థములతోటి । చేసినావని వింటి చెప్పవయ్య । అధ్యాత్మలల్లినీ వఖిల దేవతలను । స్తుతిజేస్తివట

వాటిజూపవయ్య । నిఖిలవేదాంతార్థ నివహంబు కొద్దిలో । యిమిడిస్తివట వాటి నివ్వవయ్య । యీయన్నిటికి అర్థమేమొనాకెరిగించి పుట్టుచావులను బోగొట్టవయ్య । జన్మమరణములనుజెంద చేతగాక॥ చాటుజొచ్చితి మన్నించు సదయహృదయ । భాగవతవంశ భవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ * ౭

సీ॥ నన్నేలనేకదా నారాయణునివల్ల జానకమ్మకునీవు జననమగుట । నాకుజెప్పనేకదా నయమైన గ్రంథముల్ । చేసి నీవవి యెల్ల వ్రాసికొనుట । నాకుజూపనేకదా నానావిధములైన । యోగముల్ సాధించి బాగుపడుట । నాకోసమేకదా శ్రీకారమాదిగా । స్వరయుక వర్ణముల్ చదువుచుంట । ముక్తినాకిచ్చుటకేకదా యుక్తజేసి యనుదినము కోపగించినా మనసుగనుట । భాగవతవంశ భవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ * ౮

సీ॥ నీవుజూపితెగదా నేజూడకన్నది । మైదుముద్రలనులక్ష్యములమూటి । నీవునేర్పితెగదా నేనేర్చుకున్నది యష్టాంగయోగముల్ స్పష్టముగను । నీవుదెల్పితెగదా నేదెల్సుకున్నది । యష్టతనువులవాటి కవలిదాని । నీవు జేయగగదా నిరుపమానాఖండ । పరిపూర్ణమునుగని భ్రాంతివిడుట । నీవునాపాలి వేల్పవై నెగడినగద నేను యిటువంటివన్నియు నేర్చుకొనుట । భాగవతవంశ భవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ * ౯

సీ॥ తనయునిగానిన్ను గనిపెంచినట్టి నీతలిదండ్రి భాగ్యంబు తరమె పొగడ । వల్లభుగానిన్ను వరియించినట్టినీ యిల్లాండ్రభోగంబునెన్నదగునె । సఖునిగాగొనినిన్ను సరసోక్తులాడు నీస్నేహితుల శిరి జెప్పనౌనె । గురునిగానిన్ను గైకొని సేవగావించు । శిష్యుల ఫలము చర్చింపవశమె । శేషభాషాపతులకైన దోషదూర । భూరి వేదాంతశాస్త్ర విచారసార । భాగవతవంశభవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ * * ౧౦

సీ॥ నఖశిఖపర్యంత మఖిలావయవపూర్తి । మూర్తివౌనిన్నతి మోదమునను । ధ్యానించి పిల్చి రత్నస్థగితాసన ముననుంచిపాద్యా

ఘృతములనొసంగి । యాచమనాభ్యంజనాదులుగావించి । వస్త్రమాల్యాదిసద్వస్తువులిడి । పత్రిపూల్ ధూపదీపాన్నముల్ । తాంబూలములు దక్షిణార్తిక్యములును । మంత్రపుష్ప నతినుతులొనరింతు పుచ్చుకొనుము । తక్కువెక్కువ లేమియు దలచబోక । భాగవత వంశభవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ ౧౧

సీ॥ నీపాదతీర్థంబు నేగ్రోలుచుండేటి వారిదేకద మోక్షవైభవంబు । నీతిప్రసాదంబు నేరుచిగొనుచుండు వారిదేకద మోక్షవైభవంబు । నీపూజనమునిత్య నేమంబుగాజేయు । వారిదేకద మోక్షవైభవంబు । నీనిజతత్వంబు నీచేనెరింగిన వారిదేకద మోక్షవైభవంబు । నిన్నుగని నన్నుమరిచేటి నిష్టబూను । వారిదేకద యా మోక్షవైభవంబు । భాగవతవంశ భవకృష్ణయోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ * * * ౧౨

సీ॥ ఈగురుస్తోత్రంబు నెవ్వారాలించిన వారికిభాగ్యంబువచ్చుటురుదె । యీగురుస్తోత్రంబు నెవ్వరువ్రాసిన వారికి స్వర్గంబు వచ్చుటురుదె । యీగురుస్తోత్రంబు నెవ్వరునేర్చిన వారికి మోక్షంబువచ్చుటురుదె । యీగురు స్తోత్రార్థ మెవ్వరుజేశిన వారికిభ్రాంతులు వదలుటురుదె । గాన యీగురునుతి నతికాంక్షతోడ। చదివెదను జన్మమరణాముల్ సమసిపోన । భాగవతవంశ భవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ * * ౧౩

సీ॥ ఈగురుస్తోత్రంబు యింపుతో జదివిన వారాపదలబట్టి వంచగలరు । యీగురుస్తోత్రంబు యింపుతో వ్రాసిన । వారంతకుని బట్టి వంచగలరు । యీగురుస్తోత్రంబు యింపుతో నేర్చిన వారు మిత్తినిబట్టి వంచగలరు । యీగురుస్తోత్రార్థ మింపుతో జేసిన। వారు మనసునుబట్టి వంచగలరు । గాన యీగురునుతి నతికాంక్షతోడ । చదివెదను జన్మమరణముల్ సమసిపోవ । భాగవతవంశ భవకృష్ణ యోగిరాజ । ధీవిశారద మామక దేశికేంద్రా ॥ * ౧౪

ఇతి శ్రీమద్రాజాధిరాజ మహారాజ రాజయోగీంద్ర చంద్రులగు శ్రీమద్భాగవత కృష్ణదేశిక స్వామిస్తోత్రసీసపద్యములు సంపూర్ణము.

జాలమాంబ తత్వములు

—(౦)—

దోహేరా హిందుస్తాని.

సఖీక హేసంసార్ మే బాలరూపబన్ జాయె ।
జిసూ క్రకహులంబ్రిహ్మజ్ఞానినామరూపమిట్ జాయె ॥౧॥

కీ ర్త న.

పథమూ జెందాకానుము క్తి పదవీగలుగాదూ । మంచి బుధుల శేవాలేకా తత్వా బోధదెలియాదూ ॥ ప ॥

నిధనోద్భవములు అధికసూక్ష్మములు । క్షుధతృష్ణలనే వ్యధలులేనిగురు ॥ * * * * ౧

కులగోత్రనామ ధేయాదిగురుతూలేకా । యపుడు విలయా వృద్ధిత్వాములాను వెలయాబోందాకా । పలుకూలకందాక యేతలపు లేకా । మిగుల । కలిమీ బలిమీలేకాను చిత్కళలూ గాకా । చలనములేక యచల భావమ్మున । గలశి మెలశి సంకల్పశూన్య గురు ॥ * * * * * ౨

తరుణీపురుషూడనేటి భ్రాంతితనకూలేకా నిరతా । మెరుకా మరుపులాకుపరమై మరుగూలేకా । గురుతూగ వర్ణావర్ణములా నరయారాకా । సర్వపరిపూర్ణమై యించుకంతాబాధలేకా । తరతర భావము దగలకకాలాం । తరములేక పరతత్వమైనగురుపథమూ ॥ ౩

యందూజూచినాను యేడసందూలేకా । నిత్యానందమై బుద్ధీహీనూలకందరాకా । నిందానిందాలకెల్లాను । అందబోకా । నాద । బిందూకళలతోటియేపొందూలేకా । మందామందములందు నుదగులమి । నొందకమది నిస్పందియుడగు గురు ॥ * ౪

పట్టాముట్టూరా సీవృత్తి బట్టాబయలై । వునికి । పట్టూలేకా స్థాఘాల కాస్పదముతానెయై । గుట్టూమట్టూలేకాను శ్రీగురుగోప్య

మయ్యా । యింతా । మట్టానేటికొలదీ కీసమానరహితమై । యిట్టిదియని వచియింపరాక । గన్పట్టనశక్యంబై వెలిగెడుగురు ॥

నీమాకర్మామూలానేటినిష్టలేకా। వితత । భూమ్యాది పంచాభూతములా పొలుపూలేకా । కామాది శత్రువర్గవికారి గాకా । ధర్మా । కామామోతుఫలమూల సత్కాంతులేకా । భ్రామికలను పెంపారనియాత్మా । రాముడైన శివరామదీక్షితుని ॥ * ౬

పథముజెందాకానుము క్తీపదవీగలుగాదూ । మంచి । బుధులాశేవాలేకా తత్వాబోధా దెలియాదూ ॥ * *

దోహ్రా హిందుస్తాని.

హీరాపడాబజార్మె రహేఖాక్ లప్టాయే
మూరక్ థేసోచెలేగయేచాతూర్లియె వుతాయె

కీర్తన.

నరులారా త్వరగారారయ్యా గురునీగొల్తాము । అంతః । కరణాయందా గురుమూర్తి నేమరకా తల్తాము ॥ప॥ *

గురువూలనగా మేనెరుకాల నెరుగానీవారూ । యెట్లు । గురువూలయ్యేరిబోధా గుర్తెరుగానీవారూ ॥ * ౧

భక్తీసల్పాగురునీచేస । ద్యుక్తీ విననానూ । యిట్టీ। యుక్తీ వినినామీదబంధాముక్తూలెడలూను ॥ * * ౨

రాజబాటగావించె శివ । రామాదీక్షితులూ । అదిమన । మీాజన్మానవింటె యాడీ వికమును పటిగతులూ ॥ * ౩

భాగావతకృష్ణాభిధాన బ్రాహ్మణునిజేరి । వినెనూ । జాగాలేకా జాలమాయీాసద్బోధకోరీ ॥ * * ౪

కీర్తన.

ఈదారితో సాటిదేదారి గాదయ్యా। యేదారిద్రొక్కినాను కాధార మానుమనసు ॥ప॥ సారామా దీక్షితియ్య సారాముదీని

కియే । ఘోరాము లేదువట్టి నేరాములెన్నవచ్చు ॥రీ॥౨॥ దేహి దేహాములుగాని దేశాము జూపియువల । దేహీ దేహాముల దీసె దేశికోత్తములు మెచ్చ ॥రీ॥౩॥ మోదాముజెంది జనులు సాదాము బెట్టుటాకు । వేదాముజదివి వట్టి వాదాము జేసెరిందు ॥కీ॥౪॥ జ్ఞానాజ్ఞానముల నెరిగే జ్ఞానానికన్నపైది । యీనేను జెప్పేమాట దీనాగడ తేరవచ్చు ॥యీ॥౫॥ చలనాము లేనిదొకటి చలియించే దొకటిమీరీ । చలనామొులేక నిశ్చలనామొు తెలసికోరు ॥రీ॥౬॥ యెరుకామరుపూల నెరిగేయెరుకాకు । నోరుకనట్టీ । పరిపూర్ణబోధ దీనినెరిగితె తిరిగిపుట్టా ॥రీ॥౭॥ యెంతో చదివీని వారలంతామీకెరుకె నాచే । రంతూజేయించీ వినసంతోషమైన దేమొు ॥యీ॥౮॥ వాలాయముగను భాగవత కృష్ణదాసుచే యీ । జాలామాంబీకవిని జన్మామరణములాబాసే ॥యీ॥౯॥ * * *

మంగళహారతి.

౧ మామగురునకు మంగళం । బ్రహ్మాండ నగరునకు మంగళం ॥
ప॥ మానరహితునకు మంగళం । అసమాన చరితునకుమంగళం॥
౨ ద్వంద్వశూలునకు మంగళం । నిర్ద్వంద్వశీలునకు మంగళం ॥
౩ శూన్యశూన్యునకుమంగళం। బహు। మాన్యమాన్యునకుమంగళం॥
౪ శబ్దలోపునకు మంగళం । నిశ్శబ్దరూపునకు మంగళం ॥
౫ ఖేదముక్తునకు మంగళం । నిర్భేద రక్తునకు మంగళం॥
౬ త్రిపుటిదూరునకు మంగళం । నిస్త్రిపుటిసారునకు మంగళం ॥
౭ బుధ్యతీతునకు మంగళం । నిర్బుధ్యుపేతునకు మంగళం ॥
౮ గళితతాపునకు మంగళం । నిర్దళిత పాపునకు మంగళం ॥
౯ గోప్యగోప్యునకు మంగళం । అప్రాప్యప్రాప్యునకు మంగళం ॥
౧౦ దేవదేవ్యునకు మంగళం । నిర్భావ భావ్యునకు మంగళం ॥
౧౧ దీనభరణునకు మంగళం । అభి । మాన హరణునకు మంగళం॥
౧౨ కృష్ణనామునకు మంగళం । దుస్తృష్ణ భీమునకు మంగళం ॥
౧౩ జాలమేశునకు మంగళం । స్మృతి । జాలనాశునకు మంగళం
౧౪ మామక గురునకు మంగళం । బ్రి। హ్మాండనగరునకుమంగళం॥

శ్రీమద్భాగవత కృష్ణ సద్గురు పరబ్రహ్మణేనమః

శ్రీమత్ ఫీల్ ఖానా శంకరాయకృత

దండకం

—)o(—

శ్రీసద్గుణోపేతులై । శ్రీచిదోల్లాసులై । నిత్య నిర్లేప్య । నిస్సంశయాత్యంత । మాహాత్మ్యముఁ జెందె । శ్రీభాగవతవంశ దుగ్ధాబ్ధి । చంద్రస్థితిఁ మించు । శ్రీమద్గురుస్వామి । కృష్ణాఖ్య ధీరోత్తమానా । మనోవిత్తమా । చిత్తమానందముంబొందగా । ప్రాణులంబోచు దేవా । యనంతప్రభావా । సుమంత్రాసుభావా । పరశ్వాఖ్య రామాంఘ్రిసేవా । నివాసైక భావా । భువిన్నేను మీవారిలో వాఁడనై । మిమ్ముసేవింతు । భావింతు । ధ్యానింతు । పూజింతు । పూర్వంబునం । మీరనేక ప్రజానంఘముఁ । జ్ఞాన దీపంబుగల్పించి । గుర్వంఘ్రి గొల్పించి । లక్ష్యంబుదాల్పించి । యుద్యత్తమంబెల్ల । నిర్మాలముం వేడ్క గావించి । యుండంగ । తద్వార్తలాలించి । మీపాదసాన్నిధ్యముంగాంచి । హర్షించి । యర్చించి । యుండంగ । నానాజన శ్రేణిజూడంగ । నన్నుండ జేరంగ । నేమించి యోరోరి ఫీల్ ఖానయుఁ పేరెలర్పంగ । నాంపల్లిలోనుండువా । శంకరాభిఖ్యరాయా । భవన్మాన సాయాస మేమయ్య । నీయాత్మలోనున్న । భావంబికఁ । దాచగా నేటికిఁ దెల్పరా । నిల్పరా । చిత్తముఁ గూల్పరా । యూర్వరం స్వల్పరాగంబులం బూనగా । నేటికంచాడగఁ । భక్తిసాష్టాంగముంజేసి । యోస్వామి నిష్కామి చామీ । కరాభాసమీచీన గాత్రా । పవిత్రాభవత్రాసజైత్రా । విచిత్రాతిచారిత్ర। మీసత్కృపాదృష్టి । సంలబ్ధినై వచ్చియున్నాను । నన్నెట్లు రక్షించెదో । యీ దృగాగోచరానేక । రూపంబులెల్లన్ సుఖాద్యంత దుఃఖంబులన్ । దేహసంబంధమున్ । జీవసంబంధమున్ నిత్యమందున్ । నిజంబంచు । నేనమ్మి యున్నాను । నేనెవ్వడో ।

యీదృగాగోచర । వ్యక్తవస్తుప్రజం । జెప్పఁడున్ । నిత్యమో కాదో । భావింపగా । దీనలాభంబు చేకూరుటల్ । చూడగా నెన్నడో । ప్రేమబోధింపవే । యాత్మశోధింపవే । ప్రీతి నందింపవే । దింపవేశంక । పొందింపవే । తాల్మి నొందింపవే । తెల్వినందింపవే। చేతికిన్ నీప్రసాదార్థము । న్నాదు నిక్షేపిమా। బ్రహ్మదేవోపమా। జ్ఞాన దృగ్దీపమా । యింక తత్త్వోప దేశంబు గావింపుమా । ద్రుంపుమా । క్లేశమున్ దెంపుమా । జన్మపాశంబులన్ । మంత్రిమూర్తీ । దయాసారవర్తి । దిగంతస్థకీర్తీ । సదాభంజితార్తీ । జ్ఞానేత్రుణ ప్రాప్తితో ॥ మూడునేత్రంబులన్ । మించువా శంకరా । పాపనాశంకరాశంఖ చక్రాంకహస్తంబులన్ మించు । దామోదరా । సల్లలామోదరా । నిత్య సత్యాధికారత్వమున్ బూను । భాషావిలాసాతి తీక్షానివాసా జనాశ్చర్యచర్యా । హిమాహార్యధైర్యా।మహాదార్యధుర్యా । అనిందాముకుందా । సనందా మరిందావక ధ్యానమున్ । మీసమస్తాగ మామోఘవాక్యంబులన్ । స్తోత్రమున్ జేయగన్ । రెండు వేల్నాల్కలున్నట్టి । దర్వీకరస్వామికైనం వశంబె । మహీదేవతాముఖ్య । నేనెంతవాడన్ । నరుండన్ । జడుండన్ । ఖలుండన్ । విటుండన్ । శఠుండన్ । కుబుద్ధిన్ । దురాచారుడన్ । నీచుడన్ । తామసుండన్ । నృశంసుండ నత్యంత చోరుండనయ్యా । మృషాభాషణుండన్ । విషాదంబులన్ । జెందు దుర్మార్గ శీలుండనా । పాపకృత్యుండ నేమందునో దేవ । నా చిత్త సందేహమున్ బాపవే । శీర్షమందున్ । భవత్పాదముల్ మోపవే నీదయాదృష్టియుం జూపవే । యోనవే నాదుతప్పుల్ । ప్రపంచోపకారా । స్మరాకారధీరా । అహంకారదూరా । సుధీరాజరాజా । మహారాజయోగానుకారా । వికారా ద్రిఘోరాంధకారాళిసూరా। ఘోరావిన్ పరాకీ । మొరాలింప రాదాయటం । చామహాభాగునిం చిత్తసింహాసనంబందు । పొందించి । యావాహనంబున్ । వేసం జేసి । గంగాంబు రేఖాఘట శ్రేణితో । పాద్యమర్ఘ్యంబు । శుద్ధాచమానంబు । స్నానంబు । వస్త్రోప వీతంబులున్ । గంధమాల్యంబు

లున్ । భూషణవ్రాతమున్ । దీపమున్ । ధూపమున్ । మంచి
నైవేద్యమున్ । దక్షిణా న్వితతాంబూలమెల్లన్ । సమర్పింపుచున్
జట్టుగావచ్చి వేడ్కన్ । నమస్కారముల్ । చాలపన్నొండుగావించి।
భక్తిన్ చతుర్ముఖ్య శిష్యాళిషలన్ జేసి । బద్ధాంజలివ్యక్త హస్తుం
డనై నిల్చియున్నట్టినా । విన్నపంబెల్లనాలించి ، ప్రేమన్ విలోకించి
తామిట్లుభాషించిరో । వత్స నీప్రశ్న మేత్రైనదా । నీప్రకారం
బుగా । నీకలక్షోణిలో దెల్పుమంచాడగా । నెవ్వరున్ లేరు । సద్వ్యో
ఘ్నుతంబింపు శ్వావాళికిన్ । గాని చందాన । సాధోక్తులుం సొంపు
గావంచు । తామందు రేమందు । నీవిందు విచ్చేయుటల్ । పొందుగా
ముచ్చటౌనాకు । యీపెంపుబోధింపుదున్ । రక్తిబోధింపుదున్ ।
యుక్తి రెట్టింపుదున్ । వింటివావత్స । లోకాచలంబున్ । చలంబీ
యుగంబున్ । విమర్శించి । యీరెంటియాద్యంతమెల్లన్ । గురుశ్రీ
కటాక్షుంబునన్ । దానెరుంగన్ । మదోన్మత్తమాతంగమున్ ।
సింహమున్ స్వప్నమందున్విలోకించి । తానాశమున్ బొందుచం
దాన । మాయావికారంబు । నిర్మూలమైపోవు । నీరీతియున్ గాన
కన్ । తామువేరొండురీతిన్ । పరీక్షించితే । తద్వివేకంబె హీనం
బగున్ । తాల్మినాలింపుమంచన్న । తత్పాదధూళిన్ తలందాల్చి।
విజ్ఞాపనంబల్లనన్ జేసితిన్ । దేశికాయీచలంబెట్టిదో । యాచలం
బేమియుంలేని వస్తువ్రజంబెట్టిదో । వీనిపుట్టించువాడెవ్వడో స్వామి
యీరెండు నెందుండునో । యేడకుంబోవునో । ప్రశ్నలుంచేయు నే
నెవ్వడో । నేడునిత్యాదిసందేహముందెల్పి । డెందంబునంటంగ ।
వేర్వేరునేర్పాటుగా । నానతియ్యంగ దేయంచు ప్రార్థింప । నిట్లా
నతీసాగిరోయన్న । యష్టాంగయోగంబులున్ । లెస్సగానష్టసిద్ధుల్
మతప్రక్రియాజాలముల్ । జూడగానన్నియున్ । నిత్యమంచున్న
దారందరున్ । శాస్త్రజాలంబనేతాలముల్ । పెక్కులుంగల్గి । జీవే
శ్వరవ్యక్తమైనట్టి ప్రాకారమౌ । దుర్గమంబౌ । మహాద్వారభాగం
బుకుం మొక్కుటేగాని । తద్వారముందగ్గమున్ జేయుచుంవచ్చి ।
యానిత్యవస్తుక్రమం బంతయుంగాంచినట్లౌనె । యాతాళముల్ ।

గూర్పఁగా । తీర్పఁగా । జాలుధీమంతుఁడే సద్గురుండౌను । పాటింపఁగా నాతఁడే నామరుద్ధేను చంచత్తమో । భానుబల్ తాలిమిఁబూను । విశ్వప్రియుండౌను । వేరెవ్వరైనఁ । వెసందియ్యఁబోతే । అసాధ్యంబు । తానొక్కటిందియ్యఁబోతే । బడుఁ తాళముల్ । కోటిలతుల్ సహస్రింబు । తియ్యంగ కేలాడ దెవ్వారికిఁ । నొచ్చి వేసారియుఁ నిల్వఁకఁ । బారియుఁ । బుద్ధినిఁ । దూరియుఁ । తెల్వినేమారియుఁ । తామునేదారియుఁ । బట్టకఁ । గుందుచుఁ । చచ్చుచుఁ । బుట్టుచుఁ । భ్రాంతులైయ్యుందురా । మేలువీక్షింపరా । భూమిలో నింకవింటే । అహం బ్రహ్మాస్మ్యాది । భాష్యోక్తమా నీమహావాక్యముల్ । బట్టువారందరుఁ । మాయయేకాని । వేరొండుగాదయ్య । వీక్షించు మీ వియ్యడఁ తండ్రి । యింకఁ మరిఁ దెల్పుదుఁ । కుర్ర । యష్టాంగయోగంబులఁ । ముద్రలుఁ గాంచి । యజ్యోతిముఖ్యప్రలక్ష్యంబులఁ జూచి । యానాని దే బ్రహ్మమంచుఁ । లయాతీతమంచుఁ । స్థిరాపూర్ణమంచుఁ । భవక్షేమనాశప్రదూరం । బటంచుఁ । పునర్జన్మ నిర్హేతువంచుఁ । నిరంతంబమా యాస్ఫుటంబంచు । నేతత్ప్రభావచ్ఛటా పూర్ణమంచుబ్బి । యదృష్ట త న్నష్టవాక్యంబుపై జ్ఞప్తిలేకఁ । ప్రవర్తించు వారందరుఁ । మాయలో జేరువారేతలంపంగ । నాజ్యోతి యేయాదిగాగల్గు వస్తువ్రజింబెల్ల బైలంచనంతంబటంచుఁ । మదినమ్మి విభ్రాంతియుఁ । వీడియుఁ । మాయయైనట్టి నేనంచు । నుల్లంబులో నమ్మి నాకేంతయుఁ । మీదుగానిలడియుండే । నిరాకార । నిర్లక్ష్య । నిర్వంచ । నాద్యంత । శూన్యంబునౌ । బట్టబైలై । స్వతస్సిద్ధమై । నిత్యమై । సత్యమై । సర్వకర్తృత్వ । భోక్తృత్వ । మంతృత్వ । యంతృత్వ । రతుత్వ । శీతుత్వముల్ లేనిదైయున్న దానిన్ । గురూక్త ప్రకారంబునన్ । దానెరుంగఁ । మరిందాను నేనంచు । భాషించు వాక్యాళితో । తానలేకుంటె । పైమాటబల్కంగ । రాదెన్నడెట్లంటె । గాఢాంధకారంబు । విశ్వాస సంసిద్ధికిం మ్రొక్కి తానాశ్రయించఁ । సహస్రాంశు ముందుఁ । నిలంబోయి । యే

మేమిలేనట్లు । తానేమియున్ లేకపోతే । గణింపంగ । తారాకముం
దున్న । చందాననే । యెప్పుడున్నట్లుగానుండు । యీ తెల్వి రీతిం
బ్రవర్తించకన్ । తమ్ము తామెప్పుడున్ । జూచుచున్ । నిక్కుచున్
నిల్గుచున్ । విరవీగంగ నున్నట్టివారిన్ । గనంజోలిసీకేల । నామా
టలన్ నమ్ము । నీవున్నదున్నట్లు । మున్నున్నదే నిశ్చయించుచు ।
సందేహమున్ మానుమా । లేక । నేతత్ప్రకారంబునన్ । నీవు
వర్తింపవై తేని । నానాపురాణేతిహాసార్థ । శాస్త్రీక శబ్దాంబు
వీచీ మహాబుద్బుదగ్రాహ బిందుచ్ఛటాయుక్తిచే । గానవై నట్టిబల్
సుళ్ళలో జిక్కిబోయ్యేవు । మున్నెన్నబదేనాల్గు । లక్షప్రజన్మంబులన్
బద్ధఖేదంబులన్ । వెరిమోదంబులన్ । దెల్విలేదా । మహాచింత
గాదా । మనభ్రాంతిబోదా । యమర్యాదగాదా । పరీక్షించరాదా ।
సదాయాస మింకేల నోయన్న । నీకింతగా సత్కృపాదృష్టితో జెప్పి
నన్ । జుల్కగా నందరున్ దెల్పువాక్యంబు । లట్లింతయున్నేడు ।
సామాన్యరీతిన్ విచారింతువో । యాసరక్షేత్రమందున్ । సుబీజం
బులన్ గూర్చు । చందంబులన్ । నాదుసల్లాపముల్ । నిష్ఫలప్రా
యముల్ । చేయకోయయ్య । యీనెయ్యమయ్యో । వృధారీతిగా
తోచెనా । సేయుమాలోచనన్ జక్కగా । నెట్లుగా నేర్చుదున్ నీకు ।
నేనర్థకామంబునన్ । ఖ్యాతి లాభాభిరామంబునన్ । దీప్రతిష్ఠాల
లామంబునన్ । లంచముల్ గాంచు । సామంబునన్ దెల్పుటల్ గాదు
నాసద్గురుశ్రేష్ఠుండు । నీచమార్గంబుతో మానతీలేదురా । రాజ
మార్గం బనుష్ఠింపగా జేసినారయ్య । వారంత వారెవ్వరున్ లేరు ।
భూమండలిన్ వారికిన్ సాటివారేకదా । మింటికిన్ సాటిమిన్నే
సముద్రంబుబోలన్ సముద్రంబె । యిబ్భూమికిన్ । సాటియిబ్భూ
మియేకాని । యింకొక్కటింలేని చందాన । తాముండి కారుణ్యాసం
శీలురై । యానతీజాలు వాక్యంబులన్ । కొందరాలింప రారీతి ।
యెట్లంటె । లోకంబునన్ । వ్యాఘ్రముల్ జేరి । నన్నీవు భక్షించు
మంటే । రవంతైన భక్షింపదా । తానె తావచ్చి భక్షించునే
గాని । బల్మిం ప్రబోధింపగా । బుట్టునే తెల్వి । చాలామనశ్శుద్ధి

యున్ గల్గి । యత్యాతురుండైన ధీశాలికే లబ్ధమాగాక। సందేహి
యావానికిన్ । పెక్కురీతుల్ విజృంభించు । శాస్త్రంబులున్ ।
సత్యమంచుండు నెవ్వండో । యా దేవతాభ్రాంతిలోనుండు నెవ్వం
డో । పల్మారు వాదించు నెవ్వండో । గుర్వంఘ్రి సంపూజనల్
సేయ డెవ్వండో । తా నెట్టులన్ బల్కునో । తద్విధానంబుగా బల్కు
నెవ్వండో । వారిజనభ్రాంతుడెవ్వండో । విజ్ఞాన విభ్రాంతుడెవ్వం
డో । సద్భక్తి విభ్రాంతుడెవ్వండో । వైరాగ్యమే శ్రేష్టమం
చాదు నెవ్వండో ॥ బల్ మోక్ష విభ్రాంతుడెవ్వండో । బద్ధుండనం
చుండు నెవ్వండో । యెంతో భయంబొందు నెవ్వండో । ద్వైత
ప్రవర్తింతునంచుండు నెవ్వండో । నిత్యంబదే నైతినంచుండు ।
నెవ్వండో । నిత్యానుభావం బింకంగావలె న్నెడటంచుండు
నెవ్వండో । నేనేనేనె వేరొండు లేదంచు భాషించు నెవ్వండో ।
లోకంబునన్ నామతం బెక్కువంచుండు నెవ్వండో । అద్వైత
విభ్రాంతుడెవ్వండో । యాద్వైత విభ్రాంతుడెవ్వండో । ఆకర్ణవ
భ్రాంతుడెవ్వండో । బల్ మన్న నభ్రాంతుడెవ్వండో । దుర్బుద్ధి
యెవ్వండో । యిత్యాదులౌ వారికిన్ । జెప్పరాదంచు నిర్దేశముం
జేసిరో । విన్మ నేడొక్కటైనన్ । సదాభ్రాంతియుంబుట్టకుండన్।
నిజంబెవ్వరుం సూచనన్ జేతురో యంచు । నత్యంత మాసక్తియున్
గల్గి । సందేహముల్ లేక । బన్ సూక్ష్మబుద్ధిన్ । విజృంభించి
యున్ । సూచనన్ జేయుచుండంగనే । యింగితంబంతయున్ ।
గాంతలైనన్ । భువిన్ పూరుషప్రాణులైనం । తదీయాశయం
బంతయున్ గాంచు । సన్మానసశ్రేణికిన్ । ద్వారశబ్దంబులన్ ।
తన్మనోనిష్ఠలెల్లన్ పరీక్షించి । యీరాజమార్గంబు బోధింతు
రంచున్ । వసిష్ఠుండు । సాందీపుడున్ । భూమిపుత్రీ । పిత్రు
త్మాతలేశుండు । ప్రహ్లాదుడున్ । నారదుండున్ । మరిందేవకీ
పుత్రుడో । యాదిగాగల్గు వారందరున్ బల్కిరౌ చాల । విద్వైక
శూన్యం । బవిద్వైక శూన్యంబునైనట్టి మార్గంబొగిన్। దులన్
భంబంచు । చోరస్థితిన్ వచ్చినన్ । జెప్పరాదంచు బోధించి । కారు

న్యాదృష్టిన్ విలోకించితిన్ । చెంతకున్ జేరరావించి । వేడ్కన్ చతు
స్సాధనసూత్ర్తియున్ గల్గు వాడంచు నుల్లంబులోమెచ్చి । యిట్లా
డనోవత్స । నీచిత్తమున్ నిశ్చలంబందగా । నిన్ని చందంబులన్ జెప్పి
తిన్ । దీనికన్నన్ పరంబెద్దియున్ । లేదు లేదయ్య ॥ నాపద్గురుస్వా
మి పాదంబులానయ్యయంచున్ । త్రిదీక్షావిధిన్ గల్గగా జేసియున్ ।
హస్తమస్తప్రసంయోగమున్ జేసియున్ । సుప్రసాదంబులున్ ॥
మూడు గల్పించి వేడ్కన్ । చతుర్వేద యుక్తంబులౌ । నాల్గు
వాక్యంబులెల్లన్ కటాక్షించి । తర్వాత సంపూర్ణ బోధాస్థితిన్ ।
ద్వాదశీషోడశీదారలన్ । వేడ్కమేల్కొల్పి । పన్నెండులో నున్న
యర్థంబదే చూడుమయ్యా । స్వతసిద్ధమై । నిత్యమై । సత్యమై ।
వెల్తియున్ లేనిదై । పూర్ణమయ్యున్నదంచున్ । కనన్ జేసి ।
తర్వాత తామిట్లు భాషించిరో యప్ప । నీవిప్పుడున్ చూచునెల్లన్ ।
దయున్నేను చూపించునెల్లన్ । వేసం షోడశీమంత్రరీతిన్ । భువిన్
దాననన్నం విచారింగొకింతైనయున్ । లేక తానున్నదంచెంతయున్
దెల్పినీరీతి నాదెల్పుచున్ బల్కు । నీమాయనేలాఘనం । బందు
లన్ బుట్టలేనబ్ధికిన్ । మీనముల్ బుట్టకన్ మించి తామేమిలేనిట్లు ।
నీవెప్పుడున్ మూలమున్ లేని వాడయ్యు । నుత్పత్తి ముఖ్యాదు
లున్ లేకయున్ । గల్గినట్లంతయున్ । నీకెతోచున్ గదా కుర్రయం
చున్ ప్రబోధించి । నీనప్పుడున్ జేయు ప్రశ్నాళికిన్ । మారువాక్యం
బులన్ । దెల్పెదన్ బాలకావిన్ । చలంబంటెయూ । మాయనిత్యాలు
చలంబంటె । నిర్మాయపుట్టించు । వాడెవ్వడుం లేడు । విన్ తెల్పెదా
నేయనేక ప్రకారంబులున్ జేయుపాటింపగానాది వాక్యార్థమే శాశ్వ
తంబౌను । విన్ మాయతద్వ్యాప్తి । తానేయనేకప్రకారంబులున్ ।
జేయు వాక్యార్థమాపోదు । విన్మాయ తామాయమైపోవు । విన్
ప్రశ్నలంజేయు నీవెప్పుడున్ । మాయవేదృష్టికిన్ । గోచరంబైన
వెల్లన్ । వెసంమాయమైనప్పుడున్ । లాభమేలేదు లేదంచు బోధిం
చి యున్నట్టి । తద్వాక్యమేమంచు । వర్ణింతువర్ణింపగానెద్దియున్ లేదు
నేనేమియున్ లేదు । నీవేమియున్ లేదు । లేదుగాకొందరల్పుల్ భువి

స్దీనినాలించి । గర్వింతురేవారు। గర్వించగానేమియా। సంపంగన్ భృంగముంవీడితే । దానికిందకు- వేమాను। నీబోధయుత్తుంగమా దీనినిప్పుడున్ । బోధయున్ జేయుమం చాడగనిల్లైరించితిన్ ।దిన్నగా దీనిమేల్పెద్దలన్ జేరి । తత్పూజగావించి । యీతీరెరుంగన్ । దగున్ వింటివా మిత్రమా। మద్దేశికుంధ్యానమున్ జేతు । కృష్ణాఖ్యగురువగ్ర గణ్యా । యగణ్యప్రపుణ్యా । సువాణ్యాఢ్యకారుణ్యా । తారుణ్య మూర్తీన్ । ప్రముఖ్యాసు విఖ్యాత । సౌఖ్యానిరాకార నిర్లేప్య । నిష్కార్యనిష్కామ్య నిదోషనిస్సామ్య । నిర్వాచ్య నిశ్చింత । యోగిన్ ॥ నమస్తే । నమస్తే ॥ నమస్తే నమః ॥ * *

శ్రీమత్ పీల్ఖాన శంకరార్యకృత దండకం సంపూర్ణం.

ఇతి శ్రీమద్రాజాధిరాజ రాజమహారాజ యోగీంద్ర చంద్రులగు
శ్రీమద్భాగవత కృష్ణదేశికాచల పాండిత్య స్వగురు పరమ
గురు పరమేష్టిగురు సద్గురు జగద్గురు నిజగురు పరి
పూర్ణగురు చరణార వింద్రార్పణమస్తూ.

సర్వం సంపూర్ణం.

పెరల్ ప్రెస్, మహాకాళివీధి, సికింద్రాబాద్ – (ద.)